RNI TELTEL/2024/89620

నేటి
# శుభోదయం
ప్రతి క్షణం – ప్రజల కోసం
తెలుగు దినపత్రిక






ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 281, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, గురువారం - 15 - జనవరి - 2026 , వెల రూ.5/-

## 16, 17, 18 తేదీల్లో తొలి విడత..
# ఫిబ్రవరి 3 నుంచి మలి విడత

### ముఖ్యమంత్రి జిల్లాల పర్యటన షెడ్యూల్ ఖరారు

**జిల్లాల పర్యటన ఇలా..**

| తేదీ | ప్రాంతం |
|---|---|
| జనవరి 16 | నిర్మల్ |
| జనవరి 17 | జడ్చర్ల, మహబూబ్‌నగర్ |
| జనవరి 18 | పాలేరు, ఖమ్మం |
| ఫిబ్రవరి 3 | మిర్యాలగూడ |
| ఫిబ్రవరి 4 | జగిత్యాల |
| ఫిబ్రవరి 5 | చేవెళ్ల |
| ఫిబ్రవరి 6 | భూపాలపల్లి |
| ఫిబ్రవరి 7 | మెదక్ |
| ఫిబ్రవరి 8 | నిజామాబాద్ |

మున్సిపల్ ప్రచారం, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, 'ఉపాధి హామీ'నిరసనలు

బహిరంగ సభలతో పాటు వీలున్న చోట్ల కార్నర్ మీటింగ్‌లు



హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి జిల్లాల పర్యటన ఈ దఫా త్రిముఖ వ్యూహంతో ముందుకు సాగనుంది. త్వరలోనే మున్సిపల్ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో ప్రచారం, పలుచోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు ఉపాధి పథకం నుంచి మహాత్మాగాంధీ పేరును తొలగించడానికి నిరసనగా సభలు నిర్వహిస్తారు. ఈ మేరకు ఉమ్మడి జిల్లాల వారీగా రెండు దఫా ల పర్యటనకు షెడ్యూల్ ఖరారైంది. మిగతా.. 2లో

## కుంభమేళా స్థాయిలో మేడారం జాతర
# నిర్వహణకు ఏర్పాట్లు

- మేడారం జాతరకు 3 కోట్ల మంది.. చరిత్రలో తొలిసారి భారీ ఏర్పాట్లు
- రికార్డు స్థాయిలో రూ. 251 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం
- సుమారు 3 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా
- సమాచారం కోసం 'మై మేడారం' వాట్సాప్ చాట్‌బాట్ ప్రారంభం
- ట్రాఫిక్ పర్యవేక్షణకు డ్రోన్ల వినియోగం



హైదరాబాద్: ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన పండుగ అయిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరను కుంభమేళా తరహాలో మిగతా.. 2లో

## తొలిసారిగా ఏఐ సాంకేతికతతో
# 'కేర్ అండ్ గ్రో' యాప్
## అమ్మ చేతిలోనే పిల్లల భవిత



నారావారిపల్లె వేదికగా ప్రారంభించిన సీఎం చంద్రబాబు

రాష్ట్రవ్యాప్తంగా అమలుకు శ్రీకారం

తిరుపతి: పిల్లల ఎదుగుదల అంటే పౌష్టికాహారం, ఎత్తు, బరువు మాత్రమే కాదు.. అంతకుమించిన 'మేధోసంపత్తి' అని చాటిచెప్పేలా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో ఓ విప్లవాత్మక కార్యక్రమానికి అంకురార్పణ చేశారు. ఆరేళ్లు నిండేలోపే 90% మెదడు ఎదుగుదల పూర్తవుతుందన్న శాస్త్రీయ వాస్తవాన్ని ఆధారంగా చేసుకుని.. చిన్నారుల సమగ్ర వికాసమే లక్ష్యంగా ఏఐ సాంకేతికతతో రూపొందించిన 'కేర్ అండ్ గ్రో' మొబైల్ యాప్‌ను ముఖ్యమంత్రి నారావారిపల్లెలో ప్రారంభించారు. మిగతా.. 2లో



## భారత్ లో పర్యటించనున్న ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ

- జెలెన్‌స్కీ త్వరలో భారత్ పర్యటనకు రానున్నారన్న ఉక్రెయిన్ రాయబారి ఒలెక్సాండర్ పోలిష్‌చుక్
- ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై విస్తృత స్థాయి చర్చలు జరగనున్నాయని వెల్లడి
- సంయుక్త కమిషన్ సమావేశాన్ని నిర్వహించేందుకు రెండు దేశాలు సిద్ధమవుతున్నాయన్న ఒలెక్సాండర్

## కేంద్ర మంత్రి నివాసంలో పొంగల్ వండిన
# ప్రధాని నరేంద్ర మోదీ

- కేంద్ర మంత్రి మురుగన్ నివాసంలో పొంగల్ వేడుకలు
- ప్రపంచవ్యాప్తంగా తమిళులకు శుభాకాంక్షలు తెలిపిన మోదీ
- తమిళనాడు సాంస్కృతిక వారసత్వాన్ని ప్రశంసించిన మోదీ



ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పొంగల్ వంటకం తయారు చేశారు. ఢిల్లీలోని కేంద్ర మంత్రి మురుగన్ నివాసంలో జరిగిన పొంగల్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ తొలుత పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పొంగల్ వండి, గోవులకు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు తదితరులు మిగతా.. 2లో



## బీజేపీతో పొత్తుపై విజయ్ పార్టీ స్పందన

- తమిళనాడులో పెరుగుతున్న ఎన్నికల వేడి
- డీఎంకేను ఓడించే లక్ష్యంతో ముందుకు సాగుతున్న విజయ్
- బీజేపీతో కలిసే ప్రసక్తే లేదన్న టీవీకే డిప్యూటీ జనరల్ సెక్రటరీ

## భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు..
## 14 రోజుల్లో రూ.52 వేలు పెరిగిన వెండి



ఫ్యూచర్ మార్కెట్లో ఒక్కరోజే రూ.12 వేలకు పైగా పెరిగిన వెండి ధర

రూ.1.43 లక్షల వద్ద ట్రేడ్ అవుతున్న 10 గ్రాముల బంగారం ధర

## నోటీసులు ఇస్తే సరిపోతుంది కదా...
## ఇంత దౌర్జన్యం అవసరమా?: కేటీఆర్



- తెలంగాణలో ముగ్గురు జర్నలిస్టులను పోలీసులు కిడ్నాప్ చేశారన్న కేటీఆర్
- రాజ్యాంగ హక్కులను రేవంత్ సర్కార్ కాలరాస్తోందని తీవ్ర ఆరోపణ
- ఇదేనా మీ 'మొహబ్బత్ కీ దుకాన్' అంటూ రాహుల్ గాంధీకి ప్రశ్న
- మీడియాపై దాడులు రేవంత్ పాలనకు నిదర్శనమని విమర్శ
- బెయిల్ వచ్చే సెక్షన్లకే ఇంత దౌర్జన్యమా అని నిలదీత

# రూ.126 కోట్ల ప్రాజెక్టుకు సీఎం చంద్రబాబు శంకుస్థాపన

కృష్ణమ్మ జలాలు వెంకన్న చెంతకు చేరేలా..!

నారావారిపల్లెలో ముగ్గుల పోటీని తిలకిస్తున్న చంద్రబాబు



తిరుపతి: శ్రీశైలం నుంచి వస్తున్న కృష్ణా జలాలతో తిరుమల, తిరుపతి తాగునీటి ఎద్దడి తీర్చేందుకు రూ.126 కోట్లతో చేపట్టిన పనులకు చంద్రగిరి మండలం మూలపల్లె వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం శంకుస్థాపన చేశారు. నీవా బ్రాంచి కాలువ నుంచి కల్యాణి జలాశయం, మూలపల్లె, కంటిమడుగు, వెంకట్రాయుని, నాగపట్ల చెరువులకు నీరు మళ్లించి 1,150 ఎకరాల ఆయకట్టు



స్థిరీకరించడంతో పాటు 5లక్షల మంది ప్రజల తాగునీటి ఇక్కట్లు తీర్చే ఈ ప్రాజెక్టు శిలాఫలకాన్ని సీఎం ఆవిష్కరించారు. ఎ.రంగంపేట-భీమవరం రోడ్డు నుంచి శేషాచల లింగేశ్వరస్వామి ఆలయం వరకు నిర్మించిన రహదారిని ప్రారంభించారు. రూ.4.27 కోట్లతో నిర్మించిన విద్యుత్తు ఉపకేంద్రం, నారావారిపల్లె సీహెచ్‌సీలో సంజీవని ప్రాజెక్టు, మిగతా.. 2లో



## ములుగు జిల్లాను తొలగిస్తున్నారని ప్రచారం... స్పందించిన మంత్రి సీతక్క

- ములుగు జిల్లాను తొలగిస్తారనే ప్రచారాన్ని విశ్వసించవద్దన్న మంత్రి
- పలు యూట్యూబ్ ఛానళ్ల ద్వారా జిల్లాపై తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని విమర్శ
- జిల్లా ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టీకరణ

## రాహుల్ గాంధీ పర్యటన అనంతరం..
## డి.కె. శివకుమార్ ఆసక్తికర పోస్టు



మంగళవారం నాడు మైసూరులో పర్యటించిన రాహుల్ గాంధీ

రాహుల్ గాంధీ పర్యటన వేళ మరోసారి చర్చనీయాంశంగా మారిన సీఎం మార్పు అంశం

## 40 ఏళ్లుగా ఉగ్రవాదంపై కెనడాకు చెబుతున్నాం.. కానీ!
## భారత రాయబారి విమర్శలు




ఉగ్రవాదాన్ని అరికట్టడంలో 40 ఏళ్లుగా విఫలమవుతున్నారని ఆగ్రహం

భారత్ వ్యతిరేక కుట్రలకు అట్టావా కేంద్రంగా మారుతోందని ఆరోపణ

## భారత్ లో పర్యటించనున్న ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ

ఢిల్లీ: ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీ త్వరలో భారత పర్యటనకు రానున్నారని ఉక్రెయిన్ రాయబారి ఒలెక్సాండర్ పోలిష్‌చుక్ వెల్లడించారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో జెలెన్‌స్కీ సమావేశమవుతారని, ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై విస్తృత స్థాయి చర్చలు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. భారత్, ఉక్రెయిన్ సంయుక్త కమిషన్ సమావేశాన్ని నిర్వహించేందుకు రెండు దేశాలు సన్నద్ధమవుతున్నాయని ఆయన తెలిపారు. గుజరాత్‌లో జరిగిన ఓ అధికారిక కార్యక్రమంలో పోలిష్‌చుక్ మాట్లాడుతూ.. అధ్యక్షుడు జెలెన్‌స్కీ భారత దేశాన్ని సందర్శించేందుకు అంగీకరించారని చెప్పారు. ఈ సంయుక్త కమిషన్ సమావేశం ప్రభుత్వ స్థాయి వేదికగా ఉండి, సహకారానికి సంబంధించిన నిర్దిష్ట రంగాలపై చర్చలకు అవకాశం కల్పిస్తుందని వివరించారు. ముఖ్యంగా ఔషధాలు, పరిశ్రమలు, ఓడరేవుల అభివృద్ధి, పర్యాటకం వంటి రంగాల్లో ఉన్న వ్యాపార అవకాశాలపై దృష్టి సారించనున్నట్లు తెలిపారు. గుజరాత్‌లో అందుబాటులో ఉన్న సామర్థ్యాలపై ఉక్రెయిన్ ప్రత్యేక ఆసక్తి చూపుతోందని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా, గత నాలుగేళ్లుగా కొనసాగుతున్న రష్యా – ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికేందుకు శాంతి చర్చలు జరుగుతున్నప్పటికీ, ఇప్పటివరకు స్పష్టమైన ఫలితం కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ శాంతి చర్చలకు మధ్యవర్తిత్వం వహించేందుకు భారత్ సిద్ధంగా ఉందని ఇదివరకే ప్రకటించారు. ఇటీవల రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్ పర్యటన సందర్భంగా కూడా యుద్ధాన్ని విరమించాలని ప్రధాని మోదీ ఆయనను కోరిన విషయం విదితమే.

## ములుగు జిల్లాను తొలగిస్తున్నారని ప్రచారం...
### స్పందించిన మంత్రి సీతక్క

హైదరాబాద్: ములుగు జిల్లాను తొలగిస్తున్నారంటూ జరుగుతోన్న ప్రచారంపై మంత్రి సీతక్క స్పందించారు. తెలంగాణలో ఇటీవల జిల్లాల పునర్వ్యవస్థీకరణ అంశం చర్చకు దారి తీసింది. వివిధ జిల్లాలు రద్దవుతున్నాయంటూ ఆయా జిల్లాల పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. అయితే, ఈ ప్రచారాన్ని ఆయా జిల్లాలకు సంబంధించిన అధికార పార్టీ నాయకులు ఎప్పటికప్పుడు ఖండిస్తున్నారు. జనగామ జిల్లా రద్దవుతోందంటూ రెండు రోజుల క్రితం ప్రచారం జరగగా, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఖండించారు. తాజాగా ములుగు జిల్లాపై అలాంటి ప్రచారం సాగుతోంది. ములుగు జిల్లాను తొలగిస్తున్నారని జరుగుతోన్న ప్రచారాన్ని విశ్వసించవద్దని మంత్రి సీతక్క అన్నారు. పలు యూట్యూబ్ ఛానళ్ల ద్వారా జిల్లాపై తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంపై, కాంగ్రెస్ పార్టీపై బురద జల్లేందుకే ఈ విధంగా ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జిల్లాల పునర్విభజన శాస్త్రీయంగా జరగలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారని గుర్తు చేశారు. అందుకే మరోసారి జిల్లాల పునర్విభజన గురించి ముఖ్యమంత్రి మాట్లాడారని తెలిపారు. ములుగు జిల్లా అభివృద్ధిపై ఎలాంటి అనుమానాలు అవసరం లేదని ఆమె తెలిపారు. ఎందరో పోరాటాలు, త్యాగాల వల్ల ములుగు జిల్లా ఏర్పడిందని అన్నారు.

## భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు..
### 14 రోజుల్లో రూ.52 వేలు పెరిగిన వెండి

ఢిల్లీ: ఫ్యూచర్ మార్కెట్లో బంగారం, వెండి ధరలు భారీగా పెరగాయి. భౌగోళిక ఉద్రిక్తతలతో పాటు అమెరికా ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గిస్తుందన్న అంచనాలు ఖరీదైన లోహాల ధరల పెరుగుదలకు దోహదపడ్డాయి. ఇరాన్‌లో పౌరుల ఆందోళనలు, ఉక్రెయిన్-రష్యా మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు బంగారం, వెండి ధరల పరుగుకు అనుకూలంగా మారాయి. ఫ్యూచర్ మార్కెట్‌లో కిలో వెండి ధర ఒక్కరోజే రూ.12 వేలకు పైగా పెరగగా, కొత్త సంవత్సరంలో రూ.52 వేలు పెరగడం విశేషం. ఫ్యూచర్ మార్కెట్‌లో కిలో వెండి ధర మార్చి డెలివరీ కాంట్రాక్ట్ ఈరోజు రూ.12,803 పెరిగి రూ.2.87 లక్షలకు చేరుకుంది. బంగారం 10 గ్రాములు రూ.1.43 లక్షల వద్ద ట్రేడ్ అవుతోంది. వెండి ధర నాలుగు రోజుల్లోనే రూ.35 వేలు పెరిగింది. గత ఏడాది డిసెంబర్ 31 నాటికి రూ.2.35 లక్షలుగా ఉన్న వెండి ధర 2026లో రూ.52 వేలు పెరిగింది. ఫ్యూచర్ మార్కెట్‌లో బంగారం ఫిబ్రవరి కాంట్రాక్ట్ ఒక్కరోజులో రూ.932 పెరిగి రూ.1.43 లక్షలకు చేరుకుని సరి కొత్త రికార్డును నమోదు చేసింది.

స్పాట్ బంగారం ధర

హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల స్పాట్ గోల్డ్ ధర రూ.1,47,600, 22 క్యారెట్ల పసిడి రూ.1,31,650గా నమోదయింది. స్పాట్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.2,88,300గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ బంగారం ధర రూ.4,638.75 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతుండగా, వెండి డాలర్ల 90 డాలర్ల ఎగువన కొనసాగుతోంది.

## నోటీసులు ఇస్తే సరిపోతుంది కదా...
## ఇంత దౌర్జన్యం అవసరమా?: కేటీఆర్

హైదరాబాద్: తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ముగ్గురు జర్నలిస్టులను పోలీసులు అపహరించారని ఆరోపిస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో మీడియాపై దమనకాండ కొనసాగుతోందని ధ్వజమెత్తారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి ఆయన ఘాటుగా స్పందించారు. "రాహుల్ గాంధీ గారూ.. మీరు నడుపుతున్న 'మొహబ్బత్ కీ దుకాన్' తెలంగాణ శాఖ, పౌరుల రాజ్యాంగ హక్కులను ఎలా కాలరాస్తోందో గమనిస్తున్నారని ఆశిస్తున్నా" అని కేటీఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. మంగళవారం రాత్రి రాష్ట్ర పోలీసులు ముగ్గురు జర్నలిస్టులను అపహరించారని, ఒకరి ఇంటి తలుపులు బద్దలుకొట్టి మరీ లోపలికి ప్రవేశించారని ఆరోపించారు. కేవలం బెయిల్ ఇవ్వదగిన సెక్షన్లు ఉన్న కేసులో, బీఎన్ఎస్ సెక్షన్ 35 ప్రకారం నోటీసులు ఇస్తే సరిపోయేదానికి ఇంత దౌర్జన్యం అవసరమా అని ఆయన ప్రశ్నించారు. మీడియా, డిజిటల్ మీడియాపై ఈ తరహా అణచివేత ధోరణి ఇప్పుడు రేవంత్ రెడ్డి పాలనకు ఒక నమూనాగా మారిందని కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటన ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

## రాహుల్ గాంధీ పర్యటన అనంతరం..
### డి.కె. శివకుమార్ ఆసక్తికర పోస్టు

కర్ణాటక: కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశం గత కొన్నేళ్లుగా చర్చనీయాంశంగా ఉంది. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ నిన్న కర్ణాటకలో పర్యటించిన సందర్భంగా ఈ అంశం మరోసారి తెరపైకి వచ్చింది. ఈ నేపథ్యంలో, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ సోషల్ మీడియాలో చేసిన ఒక పోస్ట్ ఆసక్తికర చర్చకు దారి తీసింది. "ప్రయత్నాలు విఫలమైనప్పటికీ ప్రార్థనలు ఎన్నటికీ విఫలం కావు" అంటూ ఆయన చేసిన పోస్ట్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. రాహుల్ గాంధీ మంగళవారం మైసూరులో పర్యటించిన విషయం విదితమే. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ తదితర ముఖ్య నేతలతో ఆయన కొంతసేపు సమావేశమయ్యారు. రాష్ట్రంలో అధికార పంపిణీ వ్యవహారంపై వారి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. అధికార మార్పిడి అంశంపై స్పష్టతనివ్వాలని సిద్ధరామయ్య కోరినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో శివకుమార్ చేసిన ట్వీట్ ప్రాధాన్యత సంతరించుకుంది.

## 40 ఏళ్లుగా ఉగ్రవాదంపై కెనడాకు చెబుతున్నాం.. కానీ!
## భారత రాయబారి విమర్శలు

ఢిల్లీ: కెనడా గడ్డ నుంచి జరుగుతోన్న ఉగ్రవాద కుట్రల గురించి తాము పదేపదే చెబుతున్నప్పటికీ, దానిని అరికట్టడంలో కెనడా 40 సంవత్సరాలుగా విఫలమవుతోందని కెనడాలోని భారత హైకమిషనర్ దినేశ్ పట్నాయక్ విమర్శించారు. భారత్ వ్యతిరేక కుట్రలకు ఒట్టావా కేంద్రంగా మారుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కెనడా మీడియా సంస్థ సీబీసీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య కేసులో భారత్‌పై ఆరోపణలు చేయడాన్ని ఆయన ఖండించారు. నాలుగు దశాబ్దాలుగా కెనడా దేశాధినేతలు ఎవరైనా ఉగ్రవాద కట్టడికి చర్యలు చేపట్టారా అని ప్రశ్నించారు. భారత్ ఆధారాలు సమర్పించిన వివిధ కేసుల్లో ఒక్కరికైనా శిక్ష పడిందా అని నిలదీశారు. ఉగ్రవాదం విషయంలో కెనడా ద్వంద్వ ప్రమాణాలను పాటిస్తోందని ఆయన ఆరోపించారు. ఉగ్రవాదుల గురించి భారత్ మాట్లాడినప్పుడు ఆధారాలు కావాలని డిమాండ్ చేస్తోన్న కెనడా ప్రభుత్వం, మన దేశంపై ఆరోపణలు చేసినప్పుడు మాత్రం ఆధారాలు చూపించడం లేదని అన్నారు. నిజ్జర్ హత్యలో భారత ఏజెంట్ల పాత్రపై కచ్చితమైన సమాచారం ఉందని కెనడా చెబుతున్నప్పుడు, అందుకు తగిన ఆధారాలు చూపించాలని ఆయన డిమాండ్ చేశారు. నిజ్జర్ హత్యకు సంబంధించి కెనడాలో నలుగురు వ్యక్తులపై కేసు నమోదయిందని, కానీ భారత ప్రభుత్వంపై ఎలాంటి అభియోగాలు లేవని ఆయన స్పష్టం చేశారు.

## బీజేపీతో పొత్తుపై విజయ్ పార్టీ స్పందన

తమిళనాడు: తమిళనాడులో ఎన్నికల వేడి పెరుగుతోంది. ప్రముఖ సినీ నటుడు విజయ్ సొంత పార్టీ టీవీకేను స్థాపించి ప్రత్యక్ష రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో అధికార డీఎంకేను ఓడించాలనే లక్ష్యంతో ఆయన ముందుకు సాగుతున్నారు. మరోవైపు, పొత్తులకు సంబంధించి పలు వార్తలు కూడా హల్ చల్ చేస్తున్నాయి. బీజేపీతో విజయ్ పార్టీ పొత్తు పెట్టుకుంటుందనే ప్రచారం కూడా సాగుతోంది. ఈ అంశంపై టీవీకే డిప్యూటీ జనరల్ సెక్రటరీ నిర్మల్ కుమార్ పూర్తి క్లారిటీ ఇచ్చారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ... తమ పార్టీ సైద్ధాంతికంగా బలమైన పునాదిపై నిలబడిందని, ప్రత్యర్థులు ఎన్ని కుట్రలు చేసినా వెనక్కి తగ్గేది లేదని గట్టిగా చెప్పారు. బీజేపీతో మాకు ఎలాంటి సైద్ధాంతిక పొంతన లేదు, అందుకే ఆ పార్టీతో కలిసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. టీవీకే సొంత బలంతోనే, స్వతంత్రంగా ప్రజల ముందుకు వెళుతుందని ఆయన పేర్కొన్నారు. ఇక విజయ్ తాజా సినిమా 'జన నాయగన్' సెన్సార్ వివాదంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన మద్దతు వ్యాఖ్యలను టీవీకే హార్దికంగా స్వాగతించింది. భావప్రకటన స్వేచ్ఛను అడ్డుకుంటున్న తరుణంలో రాహుల్ మద్దతు తమకు భారీ బలాన్నిచ్చిందని పార్టీ వర్గాలు తెలిపాయి. రాహుల్ గాంధీ "జన నాయగన్‌ను బ్లాక్ చేయడం తమిళ సంస్కృతిపై దాడి" అంటూ మోదీని టార్గెట్ చేశారు. "మోదీజీ, తమిళ ప్రజల స్వరాన్ని అణచివేయలేరు" అని ట్వీట్ చేశారు.

## కేంద్ర మంత్రి నివాసంలో పొంగల్ వండిన
## ప్రధాని నరేంద్ర మోదీ

మొదటి పేజి తరువాయి

కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. పొంగల్ పండుగ సందర్భంగా తమిళనాడు ప్రజలకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమిళులకు మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రాష్ట్ర రైతులను, తమిళనాడు సాంస్కృతిక వారసత్వాన్ని ప్రశంసించారు. పొంగల్ పండుగ తమిళుల గొప్ప సంప్రదాయానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. "ప్రియమైన భారతీయులారా, వణక్కం. పొంగల్ సందర్భంగా మీకు, మీ కుటుంబ సభ్యులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను" అని మోదీ తన సందేశంలో పేర్కొన్నారు.

## రూ.126 కోట్ల ప్రాజెక్టుకు సీఎం చంద్రబాబు శంకుస్థాపన

మొదటి పేజి తరువాయి

నారావారిపల్లె సీహెచ్‌సీలో సంజీవని ప్రాజెక్టు, నైపుణ్య శిక్షణ భవనాన్ని ప్రారంభించారు. తిరుపతిలోని రుయా ఆసుపత్రి ఆవరణలో రోగుల సహాయకుల వసతిభవనం, ఎస్వీయూలో బాలుర, బాలికల వసతిగృహాలను వర్చువల్‌గా ప్రారంభించారు. ఎస్వీయూలో ప్రయోగశాల, అకడమిక్ భవనం రెండో అంతస్తు, ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 'సంజీవని' ప్రాజెక్టును చిత్తూరు జిల్లాకు విస్తరిస్తున్నట్టు సీఎం ప్రకటించారు. సోమవారం రాత్రి కుమారుడు, మంత్రి నారా లోకేశ్‌తో కలిసి స్వగ్రామం నారావారిపల్లెకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం గ్రామంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో కుటుంబసభ్యులతో కలిసి పాల్గొన్నారు.

దేవాంశ్, ఆర్యవీర్ ఆటలు చూసి మురిసి

నారావారిపల్లెలోని మైదానంలో 'శాప్' ఆధ్వర్యంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు 14 రకాల క్రీడాపోటీలు నిర్వహించారు. సమీప గ్రామాల నుంచి 74మంది విద్యార్థులు పాల్గొన్నారు. మంత్రి లోకేశ్, బ్రాహ్మణిల కుమారుడు దేవాంశ్, విశాఖ ఎంపీ శ్రీభరత్, తేజస్వినిల కుమారుడు ఆర్యవీర్ వారితో కలిసిపోయారు. కుర్చీలాట, లెమన్ అండ్ స్పూన్, గోనెసంచితో నడక తదితర పోటీల్లో దేవాంశ్, ఆర్యవీర్ పాల్గొన్నారు. పోటీలు జరిగినంత సేపు చంద్రబాబు, భువనేశ్వరి, లోకేశ్, బ్రాహ్మణి, నందమూరి వసుంధర ఉల్లాసంగా కనిపించారు. విజేతలకు చంద్రబాబు, భువనేశ్వరి బహుమతులు పంపిణీ చేశారు. శ్రీభరత్, తేజస్విని పోటీలు, బహుమతుల ప్రదానోత్సవాన్ని వీడియో తీశారు. అంతకుముందు తితిదే కల్యాణ మండపం ప్రాంగణంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించగా ముఖ్యమంత్రి దంపతులు, బ్రాహ్మణి పరిశీలించారు. సీఎం చంద్రబాబు తొలుత ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నారావారిపల్లె, కందులవారిపల్లె గ్రామస్థులను ఆప్యాయంగా పలకరించారు. భువనేశ్వరి మహిళలతో ముచ్చటించారు. 'కేర్ అండ్ గ్రో'కు ప్రశంసలు: నారావారిపల్లెలో ప్రకృతి వ్యవసాయ, చిరుధాన్యాల స్టాళ్లను సీఎం చంద్రబాబు పరిశీలించారు. అంగన్వాడీ చిన్నారుల్లో శారీరక, మానసిక లోపాలను గుర్తించి సరిదిద్దే 'కేర్ అండ్ గ్రో' కార్యక్రమాన్ని ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా పిల్లలను ఆప్యాయంగా పలకరించారు. గతంలో పశువులు 30 శాతమే చూలు కడుతుండగా 'ఎద క్రమబద్ధీకరణ' ప్రాజెక్టుతో అది 63 శాతానికి పెరిగిందని ముఖ్యమంత్రికి కలెక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు.

## తొలిసారిగా ఏఐ సాంకేతికతతో
## 'కేర్ అండ్ గ్రో' యాప్

మొదటి పేజి తరువాయి

'ఆంధ్రా మదర్స్ చైల్డ్ సక్సెస్' పేరుతో ఈ యాప్ అందుబాటులోకి వచ్చింది.

పౌష్టికాహారం ఒక్కటే సరిపోదు

అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల శారీరక ఆరోగ్యంపైనే దృష్టిపెడతారు. కానీ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఈ యాప్‌తో పిల్లల మెదడు పనితీరు, భాషా నైపుణ్యాలు, సామాజిక ప్రవర్తన, గ్రహణశక్తి లాంటి కీలకాంశాలను పరీక్షిస్తారు. 0-6 ఎర్లీ చైల్డ్‌హుడ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో భాగంగా స్వర్ణనారావారిపల్లెలో పైలట్ ప్రాజెక్టుగా 8 అంగన్‌వాడీ కేంద్రాల్లోని 271 మంది పిల్లలపై జరిపిన పరీక్షల్లో సానుకూల ఫలితాలు వచ్చాయి. స్క్రీనింగ్ తర్వాత 4% పిల్లల్లో తీవ్రమైన ఎదుగుదల లోపాలు ఉన్నట్లు గుర్తించారు. వాటిని సరైన సమయంలో గుర్తించకపోతే వారు భవిష్యత్తులో వెనుకబడిపోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఏఐ సాయంతో ఇంటివద్దే శిక్షణ

స్క్రీనింగ్: అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు ఏఐ ఆధారిత స్క్రీనింగ్ ద్వారా 20 నిమిషాలపాటు తెలుగులోనే సులభమైన ప్రశ్నలు వేసి, వారి మెదడు వికాసాన్ని అంచనావేస్తారు. పరీక్ష తర్వాత పచ్చరంగు వస్తే పిల్లల ఎదుగుదల బాగున్నట్లు, ఎరుపు వస్తే వెనకబడి ఉన్నట్లు గుర్తిస్తారు. వ్యక్తిగత ప్రణాళిక: అందరికీ ఒకే రకమైన పాఠాలు కాకుండా, వెనకబడిన పిల్లలకు ప్రత్యేకమైన 'కస్టమైజ్డ్ బ్రెయిన్ డెవలప్‌మెంట్ ప్లాన్' ఇస్తారు. బుక్‌లెట్లు, ఆడియో, వీడియో కృత్యాలను యాప్ ద్వారా అందిస్తారు.

తల్లులే టీచర్లు

యాప్‌లో సూచించిన కృత్యాలను (ప్రాబ్లమ్ సాల్వింగ్, మోటార్ స్కిల్స్) తల్లులు ఇంట్లోనే చేయించాలి. పిల్లలు ఆ పనులు చేస్తున్నప్పుడు వీడియో తీసి యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. నిపుణులు వాటిని పరిశీలించి పిల్లల ప్రగతిని ట్రాక్ చేస్తారు. ఆరునెలలకోసారి పరీక్షించి పిల్లల్లో వచ్చిన మార్పును గమనిస్తారు. ఉదాహరణకు ఒక పిల్లాడు సరిగ్గా మాట్లాడలేకపోతే, అతనికి 'స్పీచ్‌థెరపీ' లాంటి చిన్నచిన్న వ్యాయామాలు చేయించి, ఆ వీడియోలను యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. అందుకే ఈ విధానంలో తల్లుల పాత్ర కీలకం.

ఫలితాలు అద్భుతం.. గణాంకాలే సాక్ష్యం

పైలట్ ప్రాజెక్టులో భాగంగా తల్లులు 813 రకాల కృత్యాలను ఇంట్లోనే పూర్తిచేయగా.. రెండోసారి నిర్వహించిన స్క్రీనింగ్‌లో 60% పిల్లల్లో గణనీయమైన అభివృద్ధి కనిపించింది.

## 16, 17, 18 తేదీల్లో తొలి విడత..
## ఫిబ్రవరి 3 నుంచి మలి విడత

మొదటి పేజి తరువాయి

16 నుంచి షురూ

తొలి విడతలో ఈనెల 16, 17, 18 తేదీల్లో ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాలకు వెళ్తారు. అక్కడ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయడంతోపాటు పార్టీ ముఖ్య కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తారు. నిర్మల్, మహబూబ్‌నగర్‌లలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలకు హాజరవుతారు. 19వ తేదీన మేడారం వెళ్తారు. అదే రోజు సింగపూర్, అమెరికా దేశాల పర్యటనకు వెళ్తారు. ఫిబ్రవరి 1న హైదరాబాద్ తిరిగి వస్తారు. మరుసటి రోజు వీలును బట్టి అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

రెండో విడతలో ఆరు రోజులు

ఫిబ్రవరి 3 నుంచి మలి విడత జిల్లాల పర్యటనకు శ్రీకారం చుడతారని సీఎంవో వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు ఖరారైన షెడ్యూల్ ప్రకారం ఆయన ఫిబ్రవరి 3వ తేదీ నుంచి ఆరు రోజుల పాటు ఆరు ఉమ్మడి జిల్లాల్లో పర్యటిస్తారు. వరుసగా నల్లగొండ, కరీంనగర్, రంగారెడ్డి, వరంగల్, మెదక్, నిజామాబాద్ జిల్లాలకు వెళతారు. తొలి దఫా తరహాలోనే వీలును బట్టి అధికారిక కార్యక్రమాల్లో పాల్గొని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేస్తారు. కార్యకర్తలతో సమావేశాలు, కార్నర్ మీటింగ్‌ల ద్వారా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. ఆయా ప్రాంతాల్లో బహిరంగ సభలకు హాజరవుతారు. ఇక ఉపాధి హామీ పథకం విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా పార్టీ ఆధ్వర్యంలో బహిరంగ సభలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సభలను విజయవంతం చేసే బాధ్యతను స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఆయా జిల్లాల మంత్రులు, ఇన్‌చార్జి మంత్రులకు టీపీసీసీ అప్పగించనుంది. కాగా చివరి రోజు, రెండు రోజుల్లో సీఎం వెళ్లే మెదక్, నిజామాబాద్ జిల్లాలకు చెందిన షెడ్యూల్ ఇంకా పూర్తి స్థాయిలో ఖరారు కావాల్సి ఉంది.

## కుంభమేళా స్థాయిలో
## మేడారం జాతర నిర్వహణకు ఏర్పాట్లు

మహా జాతరను కుంభమేళా తరహాలో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 28 నుంచి 31 వరకు జరిగే ఈ జాతరకు సుమారు 3 కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం సచివాలయంలో మంత్రులు సీతక్క, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావుతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి ఈ జాతర కోసం రూ. 251 కోట్లు మంజూరు చేశారని మంత్రులు తెలిపారు. భక్తుల రద్దీ, ట్రాఫిక్‌ను పర్యవేక్షించేందుకు డ్రోన్లను ఉపయోగించాలని సీఎస్ అధికారులను ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం జాతర సమాచారం, పార్కింగ్, రూట్ మ్యాప్ వివరాలతో ప్రత్యేక మొబైల్ యాప్, క్యూఆర్ కోడ్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రులు జాతర ప్రత్యేక లోగోను ఆవిష్కరించారు. భక్తుల కోసం 'మై మేడారం' పేరుతో ఒక వాట్సాప్ చాట్‌బాట్‌ను కూడా ప్రారంభించారు. 76589 12300 నంబర్‌కు మెసేజ్ చేయడం ద్వారా తెలుగు, హిందీ, ఇంగ్లిషు భాషల్లో జాతరకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని పొందవచ్చు. రద్దీ, పార్కింగ్, ఆర్టీసీ బస్సు సౌకర్యం వంటి వివరాలు దీని ద్వారా తెలుసుకోవచ్చు. సీఎం రేవంత్ రెడ్డికి భక్తుల కష్టాలు తెలుసని, అందుకే రాబోయే వందేళ్ల అవసరాలకు సరిపడా శాశ్వత అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని మంత్రి సీతక్క గుర్తుచేశారు. తెలంగాణతో పాటు ఏపీ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక నుంచి వచ్చే భక్తుల కోసం సరిహద్దుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

## మానవాళికి పెద్ద ముప్పు ఏఎంఆర్



అహ్మదాబాద్: యాంటీ మైక్రోబయల్ రెసిస్టెన్స్(ఏఎంఆర్) మానవాళికి అతిపెద్ద ముప్పు అని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వ్యాఖ్యానించారు. రోజురోజుకు అధికమవుతున్న ఈ సవాలును ఎదుర్కొనేందుకు అనుగుణంగా నిర్దిష్ట ప్రణాళికను తయారుచేయాలని నిపుణులను ఆయన కోరారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఉన్న బయోటెక్నాలజీ పరిశోధనా కేంద్రానికి చెందిన బయోకంటైన్మెంట్ ఫెసిలిటీ-బీఎస్ఎల్ 4కు మంగళవారం శంకుస్థాపన చేసిన ఆయన ఈ మేరకు మాట్లాడారు. ఔషధాలపై ప్రజల్లో అవగాహన అవసరమని అమిత్‌షా నొక్కిచెప్పారు. "ఏఎంఆర్ అనేది యాంటీబయోటిక్స్‌కు వ్యతిరేకంగా అభివృద్ధి చెందిన నిరోధకత. ఈ విజ్ఞానశాస్త్రాన్ని మరింత కచ్చితం, దృఢంగా చేసేందుకు పరిశోధనలు అవసరం. గర్భిణుల్లో ఏఎంఆర్ తల్లి నుంచి బిడ్డకు వ్యాపిస్తుంది. దీనిని అరికట్టేందుకు నిర్దిష్ట ప్రణాళిక అవసరం. అంటువ్యాధులను నివారించడం, భవిష్యత్తు తరాలను ఏఎంఆర్ నుంచి రక్షించడం మన లక్ష్యం. యాంటీ బయోటిక్స్‌పై కోర్సును పూర్తి చేయకపోవడం, వీటిపై అవగాహన లేకుండా వైద్యులు మందులు సిఫార్సు చేయడం. డాక్టర్ సూచనలు లేకుండా విపరీతంగా యాంటీ బయోటిక్స్‌ను వాడటం వంటివి ఈ పెనుముప్పుకు ప్రధాన కారణాలు. వీటిపై ఏఎంఆర్ అనేది వ్యక్తులకే కాదు, మొత్తం సమాజానికి తీవ్ర ముప్పు. ఇది పుణెలోని వైరాలజీ ల్యాబ్ తర్వాత రెండో అతిపెద్ద, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్న మొట్టమొదటి ల్యాబొరేటరీ" అని అమిత్ షా వ్యాఖ్యానించారు.

## కుక్కకాట్లకు భారీ పరిహారం



దిల్లీ: కుక్కకాటు బాధితులకు భారీ పరిహారం చెల్లించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశిస్తామని సుప్రీంకోర్టు తెలిపింది. కుక్కకాటు ఘటనల్లో వాటి ప్రేమికుల్ని, వాటికి ఆహారం పెట్టేవారిని కూడా జవాబుదారీగా చేస్తామని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్.వి.అంజారియాల ధర్మాసనం హెచ్చరించింది. సంస్థల ప్రాంగణాలు, రహదారులపై వీధికుక్కల్ని తొలగించాలంటూ 2025 నవంబరు 7న ఇచ్చిన ఉత్తర్వులపై అనుకూల, ప్రతికూల వాదనల్ని వింటున్న ధర్మాసనం మంగళవారం తీర్పు వెలువరించింది. "కుక్క కరవడం వల్ల ఏ ఒక్కరు గాయపడినా, ప్రాణాలు కోల్పోయినా.. వారు పిల్లలైనా, పెద్దలైనా మేం మాత్రం ఆయా రాష్ట్ర ప్రభుత్వాల నుంచి భారీ పరిహారం అడుగుతాం. ఎందుకంటే- వీధి కుక్కలను నియంత్రించడానికి నిబంధనలు పాటించాల్సిందిగా గత ఐదేళ్లుగా మేం చెబుతున్నా దానిని అమలు చేయడంలో రాష్ట్రాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయి. వీధికుక్కలకు ఆహారం పెట్టేవారూ ఈ ఘటనలకు బాధ్యత వహించాల్సి ఉంటుంది. మీకు ఈ జంతువులపై అంత ప్రేమ పొంగిపోతుంటే వాటిని మీ ఇళ్లకే ఎందుకు తీసుకువెళ్లకూడదు? వీధి కుక్కల సమస్య భావోద్వేగపూరిత అంశమని అంటున్నారు. మీ భావోద్వేగం కుక్కలపై మాత్రమేనా? మేం మనుషుల గురించి కూడా ఆందోళన చెందుతున్నాం. కుక్కలు మనచుట్టూ తిరుగుతూ, కరుస్తూ, భయపెట్టడమేమిటి?" అని జస్టిస్ నాథ్ ప్రశ్నించారు. దానితో జస్టిస్ మెహతా ఏకీభవించారు. 'ఒక తొమ్మిదేళ్ల పిల్లాడిపై కుక్కలు దాడిచేస్తే ఎవరిని జవాబుదారీని చేయాలి? దానికి తిండిపెట్టిన సంస్థనా? ఈ సమస్యపై మేం కళ్లు మూసుకుని కూర్చోవాలని మీరు కోరుకుంటున్నారా?' అని ఆయన ప్రశ్నించారు.

## 'బీజేపీ రూపొందించిన ఏఐ టూల్స్‌ను వాడటం వల్లే..'



కోల్‌కతా: బీజేపీ-ఈసీ టార్గెట్‌గా పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ మరోసారి ఆరోపణలు చేశారు. పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో జరుగుతునన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) లో ఇప్పటివరకూ 54 లక్షల ఓటర్లను తొలగించారని మండిపడ్డారు. ప్రస్తుతం 'సర్' ఇంకా ఓటర్ల జాబితా సవరణ చేస్తున్న క్రమంలో కోటి వరకూ ఓటర్లను తొలగించడమే లక్ష్యంగా పెట్టుకున్నారని విషయం అర్థమవుతుందన్నారు. బీజేపీ తయారు చేసిన ఏఐ టూల్స్‌ను ఈసీ వాడటం వల్లే ఇంత పెద్ద ఎత్తున ఓట్ల తొలగింపు జరుగుతుందని మండిపడ్డారు. తొలగించబడిన ఓటర్లలో మహిళలు, మైనార్టీలు, పేదలు ఎక్కువగా ప్రభావితం అవుతున్నారన్నారు. 2002 నాటి పాత ఓటరు జాబితాలను డిజిటైజ్ చేయడానికి బీజేపీ రూపొందించిన కృత్రిమ మేధస్సు (ఏఐ) టూల్స్ వాడటం వల్ల తప్పులు జరుగుతున్నాయని మమతా స్పష్టం చేశారు. గత 20 ఏళ్లలో చేసిన సవరణలను పట్టించుకోకుండా, ప్రజలు తమ గుర్తింపును మళ్లీ నిరూపించుకోవాల్సి వస్తోందని అన్నారు. ఈ తొలగింపులు బీజేపీ వ్యూహంలో భాగమని, టీఎంసీ ఓటర్లను బలహీనపరచడమే లక్ష్యంగా ఉందన్నారు.

## మహిళా ఐఏఎస్‌పై మీడియాలో కథనం..
## తీవ్రంగా స్పందించిన సజ్జనార్




హైదరాబాద్: మహిళల, రాజకీయ నాయకుల ప్రతిష్ఠను దెబ్బతీసేలా వ్యవహరించడం సరికాదని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ అన్నారు. ఇటీవల ఓ మహిళా ఐఏఎస్ అధికారి, ఒక మంత్రిపై మీడియాలో వచ్చిన కథనాలు వివాదాస్పదమైన విషయం తెలిసిందే. ఈ అంశంపై ఆయన స్పందిస్తూ, మీడియా ద్వారా మహిళల ప్రతిష్ఠను దిగజార్చే ప్రయత్నాలను ఖండించాలని కోరారు. మహిళా అధికారులపై ఉద్దేశపూర్వకంగా దాడులు చేయడం ఆందోళన కలిగిస్తోందని ఆయన అన్నారు. ప్రజా జీవితంలో మహిళలను అవమానించడం క్రూరత్వమని, మహిళా ఉద్యోగులపై వ్యక్తిగత దూషణలు ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు. ఒక వ్యక్తి వ్యక్తిత్వంపై దాడి చేయడం అంటే వారి పురోగతిని అడ్డుకోవడమేనని పేర్కొన్నారు. మహిళలను గౌరవించని సమాజం భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందని హెచ్చరించారు. భవిష్యత్తు అంతా మహిళలదేనని గుర్తెరగాలని ఆయన సూచించారు.

## వ్యాపార వాణిజ్య నిర్వాహకులు తప్పనిసరిగా తడి పొడి చెత్తను వేరు చేసి ఆటో రిక్షాకు అందించండి

### నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి.

### చెత్తను రోడ్లపై పడేసిన వ్యాపారులపై ఈ నెల 16 నుండి జరిమానా తప్పదు.



రాజేంద్రనగర్,జనవరి14(నేటి శుభోదయ):వాణిజ్య వ్యాపార సముదాయ నిర్వాహకులు తప్పనిసరిగా తడి పొడి చెత్త డబ్బాలను ఏర్పాటు చేసి ఇంటి ముందుకు వచ్చే ఆటో రిక్షాలకు చెత్తను అందించాలని నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి సూచించారు.ఎవరైనా వ్యాపారస్తులు విచ్చలవిడిగా చెత్తను రోడ్డుపైన గాని,తమ చుట్టూ పక్కల గాని చెత్తను పడవేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్,జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరు చెత్తన చెత్త రిక్షాల వేసి సహకరించాలని ఆయన కోరారు.ఎవరైనా మున్సిపల్ చట్టాలకు వ్యతిరేకంగా చెత్తను తమ ఇష్టానుసారంగా వ్యాపారస్తులు రోడ్లపై పడవేస్తే ఈనెల 16వ తేదీ నుండి భారీ ఎత్తున జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు.అంతేకాకుండా మమ్మల్ని ఎవరిని అడిగే వారు ఎవరు లేరని ధీమాతో చెత్తను చెత్తబుట్టలో కాకుండా రోడ్డుపై పడవేస్తే జరమాలతోపాటు కఠిన శిక్షలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.

## ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపికైన కేతావత్ గణేష్ నాయక్

### టెక్నీషియన్లకు నియామక పత్రాలు అందజేత కార్యక్రమంలో

### ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ నరసింహ

### ల్యాబ్ టెక్నీషియన్ ప్రభుత్వ ఉద్యోగిగా గణేష్ నాయక్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 14:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామం ఏనుగు చెరువు తండా నివాసి ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపికయ్యారు.. గణేష్ నాయక్ మాట్లాడుతూ.. 1257 పోస్టులు ప్రభుత్వం వేయగా అందులో..2332 వేలమంది ఎగ్జామ్ రాయడం జరిగింది 1257 మంది నియామక పత్రాలు అందుకోవడం జరిగిందని ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ..రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ చరిత్రలో మరో భారీ నియామక ప్రక్రియ పూర్తయింది. ఒకేసారి 1,257 మంది ల్యాబ్ టెక్నీషియన్లకు (గ్రేడ్-2) నియామక పత్రాలను అందజేసే బృహత్తర కార్యక్రమం మంగళవారం కోటిలోని ఉస్మానియా మెడికల్ కాలేజీ గ్రౌండ్స్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ.. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్‌లతో కలిసి అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని విధంగా వేగంగా ఈ నియామక ప్రక్రియను పూర్తి చేశామన్నారు. 2024 సెప్టెంబర్ 11న నోటిఫికేషన్ విడుదల చేయగా, 2025 నవంబర్ నాటికి నియామక ప్రక్రియను పూర్తి చేశామన్నారు. మొత్తం 23,323 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకాగా, 1257 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని మంత్రి తెలిపారు. డీఎంఈ పరిధిలో 764, డీపీహెచ్‌లో 300, టీవీవీపీలో 180, ఎంఎన్‌జేలో 13 మందికి పోస్టింగ్స్ ఇచ్చామన్నారు. “ఒకప్పుడు రోగి లక్షణాలను బట్టి వైద్యం చేసేవారు. కానీ నేడు రోగ నిర్ధారణ జరిగిన తర్వాతే చికిత్స ప్రారంభిస్తున్నారు. ల్యాబ్ టెక్నీషియన్లు ఇచ్చే రిపోర్టులే డాక్టర్లకు ప్రామాణికం. వైద్య వ్యవస్థకు మీరు కళ్లు, చెవుల్లాంటి వారు. మీ రిపోర్టుల్లో కచ్చితత్వం ఎంతో ముఖ్యం. ఎన్ఏబీఎల్ ప్రమాణాలకు అనుగుణంగా ప్రభుత్వ ల్యాబ్స్‌ను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ల్యాబ్ టెక్నీషియన్లు తీసుకోవాలి” అని మంత్రి పేర్కొన్నారు. గణేష్ నాయక్ మాట్లాడుతూ.. నా యొక్క బాధ్యతను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకునే విధంగా ముందుకు కొనసాగుతానని తెలియజేయడం జరిగింది

## క్రీడాకారులకు అన్నప్రసాద కార్యక్రమం కడల భాస్కర్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 14:) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని అమీర్ పేట్ గ్రామంలో ఐదు రోజులుగా.. ఏపీఎల్ క్రికెట్ క్రీడాకారులు క్రికెట్ ఆడుతుండడంతో.. అమీర్పేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కడాల భాస్కర్ మాజీ వార్డ్ నెంబర్ మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు నీరటి మల్లేష్ ఈ సందర్భంగా.. భాస్కర్ మాట్లాడుతూ ప్రతి క్రీడాకారులకు అన్నదానం చేయడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు ప్రతి సంవత్సరం కూడా ఇలానే చేస్తానని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో అమీర్పేట్ గ్రామ ఏపీఎల్ క్రికెట్ మరియు గ్రామ పెద్దలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది

## కొత్తపేట 4వ వార్డులో నూతన బోర్ మోటార్ ప్రారంభం

### తీరిన నీటి ఏద్దటి, హర్షం వ్యక్తం చేసిన వార్డు ప్రజలు



కేశంపేట,నేటి శుభోదయ ప్రతినిధి: కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట గ్రామం 4వ వార్డులో తాగునీటి సమస్యల నివారణకు నూతన బోర్ మోటార్‌ను ప్రారంభించారు. గత కొంతకాలంగా కొనసాగుతున్న నీటి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమం చేపట్టారు. బోర్ మోటార్ ప్రారంభంతో నీటి సమస్య తీరడంతో వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు నవీన్ కుమార్, మల్లేష్ యాదవ్, జమాల్ ఖాన్, నర్సింహా యాదవ్, నరేష్ యాదవ్, ఉపసర్పంచ్ కర్నాటి దర్శన్, సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి, జగన్ రెడ్డి, బండారి దశరథ, వార్డు సభ్యులు కాకునూర్ కృష్ణ, అల్లే ప్రవళిక సంతోష్, చుక్క శ్రీను, నందిగామ శిరీష రాజు తదితరులు పాల్గొన్నారు.

## లింగందనలో సంక్రాంతి ముగ్గుల పోటీలు విజయవంతం



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా, కేశంపేట మండలం లింగందన గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామ సర్పంచ్ నాగిల్లా వెంకట్ గారి ఆధ్వర్యంలో గ్రామ మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గ్రామ మహిళలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ పోటీల్లో మొదటి బహుమతి -- రాజమోని రూపశ్రీ, రెండవ బహుమతి - రాయిచెడ్ జ్యోతి, మూడవ బహుమతి - నాగిల్లా శిరీష్ గెలుచుకున్నారు.గెలుపొందిన వారికి బుధవారం బహుమతులను మాజీ ఎంఎంపీపీ శ్రీ ఎలగనమోని రవీందర్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వర్కల లక్ష్మీనారాయణ గౌడ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ప్యాక్స్ డైరెక్టర్ మధుసూదన్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు సుదర్శన్ గుప్త, డిప్యూటీ సర్పంచ్ లావణ్య తిరుపతి రెడ్డి, వార్డు సభ్యులు, వీఓఏ గోపాల్ గౌడ్, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# “రఘునాధపాలెం ప్రజల చిరకాల స్వప్నం సాకారవేళ

### “నాడు పాలేరు- నేడు మంచుకొండ”

### “రేపు సీతారామ తో జిల్లా జలకళ తుమ్మల లక్ష్యం”

### “సామాజిక వేత్త లోడిగ వెంకన్నయాదమ



ఖమ్మం, నేటి శుభోదయ ::: పాలేరు నుండి పర్ణశాల వరకు తుమ్మల చేసిన అభివృద్ధి ఉమ్మడి ఖమ్మం జిల్లా కు శ్రీరామరక్ష. దీనికి నిద్రర్శనం నాడు పాలేరు భక్త రామదాసు, నేడు పండితాపురం ఎత్తిపోతల పథకం రేపు సీతారామ ప్రాజెక్ట్ ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు పదిలక్షల ఎకరాలకు సాగునీరు తర్వాత త్రాగు నీటికి శాశ్వత పరిష్కారం తుమ్మల లక్ష్యం. ఈ జిల్లాను జలకళ తో రైతాంగం మొహంలో చిరు నవ్వులతో ఆనందాన్ని చూడడం తుమ్మల ప్రదాన జీవిత కల. ఇది సాకారం కావడానికి ఎంతో దూరంలో లేదు అనే దానికి నిద్రర్శనం వారు ఈజిల్లాకోసం తపిస్తున్న తీరు చూసేవారికి ఆశ్చర్యం కలిగించక మానదు. ఏడుపదుల వయస్సులో నీటిని ఊరకలు వేయిస్తు పొలంలో కి వరదలు పరుగులు పెట్టిస్తున్న తీరు సీతారామ ప్రాజెక్ట్ పై రైతాంగంనకు నమ్మకం పెరింది. వ్యవసాయం ఆధారంగా రైతాంగం తో పాటు,వ్యవసాయ జీవనాధారంతో జీవిస్తున్న ప్రజలు మట్టివాసనను ముద్దగా మలుచుకొని బ్రతుకుతున్న ఎందరికో తుమ్మల అపరభగీరధుడుగా, అభివృద్ధి ప్రదాత గా నామకర్ణకు భరోసా కల్పించారు. ఇది ఒక్కరోజులో వచ్చింది కాదు.దానికి ఐదుశదాబ్దాల నిరంతర రాజకీయ పోరాట పటిమ పనితీరు నిదర్శనం. కరువు కాటకాలతో సాగటానికి బొక్కెనడు నీళు ళ,త్రాగటానికి గుక్కెడు నీరు లేక అలమటిస్తున్న పాలేరు రైతాంగ ప్రజలు గోస వర్ణనాతీతంగా ఉండేది. ఎగువన తిరుమనాయపాలెం మండలం దిగువన కూసుమంచి మండలం చెంతనే పాలేరు చెరువు ఉన్నా చింతతప్పని రైతాంగం కొరకు తుమ్మల ఆపత్బాందవుడిలా పాలేరు వచ్చారు. పాలేరు ప్రజలకు ఒక ఆశ చిగురురించింది. అబశ్రీశ్రీదాని పరిష్కారమే భక్తరామదాసు ఎత్తిపోతల ద్వారా రూపకల్పన చేసి ,కూసుమంచి,తిరుమనాయపాలెం మండలం రైతుల మొహంలో చిరునవ్వులు చిందించిన ఘనత తుమ్మల నాగేశ్వరరావు ది అనేది నిజం. ఇది దేశంలోనే ఒక నూత ఒరవడిని సృష్టించిది అని చెప్పవచ్చు. వ్యవసాయ నీటిపారుదల రంగంలో ఒక మార్పు ను తీసుకువచ్చింది. ఆలోచన వచ్చిందే తడువుగా ఆనాటి ముఖ్యమంత్రి కెసిఆర్ ను ఒప్పించి భక్తరామదాసు ఎత్తిపోతల పథకం శంకుస్థాపన చేసి తొమ్మిది నెలలోనే పూర్తి చేసిన ఘనత తుమ్మలది.దిగువన ఉన్ననీటిని ఎగువకు పంపించి తిరుమనాయపాలెం, కూసుమంచి మండలాలలో ఉన్న చెరువులను నింపించి పాలేరు ప్రజల చేత శభాష్ అనిపించు కొన్నారు తుమ్మల. ఇప్పుడు అదే తరహాలో నీటి ఎద్దడితో అలమటిస్తున్న ఖమ్మం నియోజకవర్గం రఘునాధపాలెం మండలం రైతాంగం చిరకాలస్వప్నం సాకారంచేయడాని సాగర్ జలాలద్వార మంచుకొండ ఎత్తిపోతల ప్రాజెక్ట్ తలపెట్టి రఘునాధపాలెం మండలం లో నీటిని పరుగులు పెట్టించిన ఘనత తుమ్మల ది. నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఒప్పించి (నూటాఒక్కకోట్లు) 101 కోట్లు మంజూరు చేపించి కేవలం పన్నిండు నెలల కాలంలో పనులు పూర్తి చేసి సాగరు జలాలను మండలంలోని 37 గ్రామంచాయతి పరిధిలోని 36 చెరువులు నింపే బృహత్తర కార్యక్రమం చేపట్టిన తుమ్మల ఖమ్మం ప్రజల చేత శభాష్ అనిపించు కొన్నారు. గత సంక్రాంతి కి శంకుస్థాపన చేసి వచ్చే సంక్రాంతికి పూర్తి చేసి మీ పొలాలకు నీటిని మళ్ళిస్తా అని 12 నెలలలోనే పూర్తి చేసి అన్న మాట నిలబెట్టుకొన్నారు తుమ్మల . దీని ద్వారా సుమారు 3000 ఎకరాల భూమి సాగులోకి రావడం కాకుండా అడుగంటి పోయిన భూగర్భజలాలు పైకి ఉబికి తద్వారా నీటి లభ్యత పరోక్షంగా ప్రత్యేక్షంగా సాగు త్రాగు నీరు పుష్కలంగా చుట్టుపక్కల గ్రామాలకు లభిస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు.ఇది తుమ్మల పనితీరుకు నిదర్శనంగా నిలుస్తుంది. అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్నా ఒక్కటే తుమ్మల జీవిత లక్ష్యం గా ఎంచుకొని అంకుటిత దీక్షతో పనిచేసిస్తున్న నాయకులు తుమ్మల నాగేశ్వరరావు. కృష్ణ జలాలు ఏకారణం చేతనైనా ఖమ్మం జిల్లాకు రాకపోయినా, ఆలస్యం అయినా, ఋతుపవనాలు రాక సకాలంలో వర్షాలు పడకపోయినా ఖమ్మం జిల్లా రైతాంగం నీటి ఎద్దడితో పంటపొలాలు దెబ్బతిని రైతులు నష్టపోకూడదు అన్నదే తుమ్మల అభిమతం. దానికి ఏకైక మార్గం గోదావరి జలాలను సీతారామ ప్రాజెక్ట్ ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతాంగం మొహంలో చిరునవ్వులు చూడాలన్నదే తుమ్మల జీవిత లక్ష్యం. దిగువనుండి ఎగువకు మోటార్ సిస్టంతో పైపులద్వార, కాలువ ద్వార రిజర్వాయర్ లు నింపి దాని ద్వారా చెరువు కుంటలు నింపి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది లక్షల ఎకరాలు సస్యశ్యామలం చేసి ఖమ్మం జిల్లా జలకళ తో కళకళలాడుతూ ఉండాలని నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సీతారామ ప్రాజెక్ట్ కు నిధులు కేటాయించి పనులు వేగవంతం చేశారు. 80 శాతం పనులు పూర్తి చేసి ఈ పదవీ కాలం లోపే తన కలసాకారం చేసి గోదావరి జలాలతో ఖమ్మం జిల్లా రైతాంగం కాళ్ళు కడిగి తన జీవిత లక్ష్యం సాకారం చేసుకోవాలన్న కృతనిశ్చయంతో తుమ్మల పనిచేస్తున్నారు.ఈ లక్ష్య సాదనలో ప్రజలతో పాటు ఆ భద్రాచలం సీతారామచంద్రమూర్తి ఆశీస్సులు తనకు కావాలి అని తరచు బహిరంగ సభలో ప్రజలు కోరుకొంటారు. వారి జీవిత ఆశయం తనకోసం కాదు,తన కుటుంబం కోసం కాదు తనన్ని నమ్మి ఐదు శతాబ్దాలుగా రాజకీయాలలో నిలబెట్టి ఆశీర్వదించిన ప్రజలకు ఏదోఒకటి చెయ్యాలి అన్నతపన. తన తపన నాడు పాలేరు భక్త రామదాసు ప్రాజెక్ట్ అయినా నేడు పండితాపురం ఎత్తిపోతల ప్రాజెక్ట్ అయినా రేపు సీతారామ ప్రాజెక్ట్ ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లా కు గోదావరి జలాలతో జలకళ సంతరించి ప్రతి చేనుకు నీరు ,ప్రతి చేతికి పని తో ప్రతీరైతు మొహంలో ఆనందం చూడాలన్న ఏకైక లక్ష్యం తుమ్మల ది. వారి అంకుటిత దీక్ష జీవిత కల,ఖమ్మం జిల్లా జలకళ తో కళకళలాడలని త్వరలోనే నెరవేరాలని ఆశిద్ధాం.



## గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా గుమ్మడవెల్లి గ్రామ సర్పంచ్ పల్స మహేష్ గౌడ్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 14:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని గుమ్మడవెల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ పల్స మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు కొనసాగుతామని తెలియజేస్తూ సొంత డబ్బులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని మొదటగా వీధి దీపాల ఏర్పాట్లలో పాలకవర్గం పనిచేయడం జరుగుతుందని గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క సమస్యను తీరుస్తాం అంటూ డ్రైనేజ్ సమస్యలు రోడ్ల సమస్యలు ఎలాంటివి మా దృష్టికి వచ్చిన వెంటనే మా పాలకవర్గం పూర్తిగా వార్డులలో తిరుగుతూ సమస్య పరిష్కారం చేయడమే గ్రామ లక్ష్యంగా ముందుకు సాగుతామని మండల కేంద్రంలోని ఆదర్శ గ్రామంగా నిలుపుతామని గ్రామ సర్పంచ్ తెలియజేశారు. అదేవిధంగా వీధి దీపాలు ఏర్పాటు పనులలో గ్రామ సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు దగ్గరుండి పనులు చూసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా పత్రిక విలేకరులకు తెలియజేశారు

## శ్రీనివాస డైరీ లో మంచి ధరతో పాల సేకరణ

### పాల రైతులకు బహుమతులు,స్వీట్లు పంచిన శ్రీనివాసరావు



విస్సన్నపేట : నేటి శుభోదయ (ప్రతినిధి కమలాకర్): విస్సన్నపేట కేంద్రంగా శ్రీనివాస పాల డైరీ విశ్వాసనీయంగా ప్రజా మన్ననలు పొందుతూ గత ఏడు సంవత్సరాలుగా రెండు పాల డైరీలు నడుపుతూ నాణ్యతా విలువలతో అన్ని రకాల పాల ఉత్పత్తులు ప్రజలకు అందిస్తూ ప్రజాధారణ పొందిన డైరీ యాజమాన్యం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సంక్రాతి పండుగ సందర్భంగా 350 మంది పైబడిన పాడిరైతులతో చక్కని స్నేహ సస్తంబంధాలు కలిగి రైతులకు సంక్రాతి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ సూరేపల్లి, గొల్లగూడెం, తుమ్మగూడెం, జనార్ధనవరం,ఆరుగొలనుపేట, నరసాపురం మొదలైన గ్రామాలలో రైతులతో మమేకమై ఆరుకు పైగా గ్రామాలలో 12 కలెక్షన్ సెంటర్లు నిర్వహిస్తూ 12 మంది ఏజెంట్లుతో రెండు మినీ డైరీ ఫామ్ లతో పాల సేకరణ చేస్తు పండుగ పర్వదినం అందరికి సంతోషాన్ని ఇచ్చేదిగా ఇండాలని ప్రతి సంక్రాంతికి స్వీట్లు పంచటం పరిపాటిగా నిర్వహిస్తు ప్రతి పాడిరైతుకు స్వీట్ బాక్సు,గిఫ్ట్ పంచిపెట్టటం జరిగింది ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఇలా మాకు స్వీట్లు బహుమతులు ఇచ్చి ప్రోత్సహిస్తున్న శ్రీనివాస డైరీ యజమాని శ్రీనివాసరావు కి కృతజ్ఞతలు సంక్రాతి శుభాకాంక్షలు తెలియచేసారు.

## మకర సంక్రమణ పుణ్యకాలం ఎంతో పవిత్రమైనది

### వరాహ వాహనం పై విచ్చేసిన సంక్రమణ పురుషుడు




ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: మకర సంక్రమణ పుణ్యకాలం ఎంతో ఎంతో పవిత్రమైనదని, అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నదని సీనియర్ జర్నలిస్ట్, జ్యోతిష్య పండితులు ఎస్ వి. సూర్యనారాయణ పేర్కొన్నారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సర పుష్య బహుళ ఏకాదశి తత్కాల ద్వాదశి బుధవారం రాత్రి గం. 9. 11 ని. లకు సింహలగ్నం, అనూరాధ నక్షత్రం, వృద్ధియోగం లో రవి మకర రాశి లో ప్రవేశించాడని, మకర సంక్రమణ పురుషుడు వరాహ ( పంది )వాహనం పై విచ్చేసాడని తెలుపుతూ సంక్రమణ పురుషుడు బుధవారం రావటం వలన వ్యాపారులకు ధనలాభం కలుగుతుందని వివరించారు. సంక్రాంతి పురుషుడు మందాకినీ నామధేయంలో రావటం వలన పెద్దపదవులలో వున్నవారికి మనశ్శాంతి లోపం, వరాహ వాహనం పై విచ్చేసినందున మూషికములకు కీడు కలుగుతుందని స్పష్టపరిచారు. అలాగే సంక్రమణ పురుషుడు పసుపు రంగు గొడుగు మరియు వస్త్రములు ధరించుట వలన శుభ కార్యములు జరుగుతాయని , వెండి ఆభరణములు ధరించుట వలన వెండి వస్తువుల ధరలు పెరుగుతాయని, మామిడిపండు తినుట వలన కళాకారులకు అరిష్టమని, నిలబడివుండటం వలన సస్యానుకూల వర్షములు కురుస్తాయని, కుంకుమోదక స్నానం వలన సుఖ సౌఖ్యములు ఒనగూరుతాయని ఆయన వివరించారు. మకర సంక్రాంతి కృష్ణ పక్షం లో రావటం వలన దేశం సుభిక్షంగా ఉంటుందని, ఏకాదశి తిథి వలన ప్రజలు నూతనోత్సాహంతో ఉంటారని చణకాక్షతల వలన శనగ పంట కు నష్టం వాటిల్లుతుందని, సింహ లగ్నం వల్ల అధిక వర్షపాతం వుంటాయని ఆయన తెలిపారు. సంక్రాంతి పర్వదినమైన గురువారం నాడు తమ శక్తి కొలది ధాన్యం, బియ్యం, వస్త్రాలు, పండ్లు, కూరగాయలు దానం చేసినచో గ్రహబాధలు తొలిగి ఆయురారోగ్య భాగ్యములు కలుగునని సీనియర్ జర్నలిస్ట్, జ్యోతిష్య పండితులు సూర్యనారాయణ తెలిపారు.

## నిరుపేద మహిళకు కుట్టుమిషన్ అందజేత




వైరా నేటి శుభోదయ: వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలోలయన్స్ క్లబ్ కోశాధికారి గద్దె నీరజ పుట్టినరోజు పురస్కరించుకొని నిరుపేద మహిళకు సాయిబాబా మందిరంలో లయన్ మెంబర్ తిరుపతి శ్రీనివాసరావు చొరవతో కుట్టు మిషన్ ను ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చేతులు మీదుగా బుధవారం జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా ఎంతో మంది నిరుపేదలను ఆదుకుంటూ లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాల్లో ముందుందని ఆయన తెలిపారు ఇందిరమ్మ కాలనీకి చెందిన ప్రమాదవశాత్తు గాయపడిన మహిళకు లగడపాటి ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో పదివేల రూపాయలు అందించామని అదే స్ఫూర్తితో ఎంతోమంది చదువుకు దూరమైన నిరుపేద విద్యార్థులను గతంలో కూడా ప్రభాకర్ రావు ఆదుకున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఇదే స్ఫూర్తితో ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న క్లబ్ కోశాధికారి గద్దెనీరజ ఎల్ సి ఎఫ్ ఐ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వరరావు పుట్టినరోజు కూడా ఈరోజు జరుపుకోవడం ఆనందదాయకమని ఆయన అన్నారు ప్రతి క్లబ్ సభ్యులు తమ తమ పెళ్లిరోజులు పుట్టినరోజులు సేవా కార్యక్రమాలకు సేవ ద్వారా అందించి అర్హులైన నిరుపేదలను అందర్నీ ఆదుకోవాలని సూచించారు. లయన్స్ క్లబ్ సభ్యులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలను మురళీకృష్ణ తెలియజేశారు పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసి లయన్స్ క్లబ్ సభ్యులందరూ ఇరువురికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు క్లబ్బు మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు రీజన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేందర్ రావు సాయిబాబా మందిరం కోశాధికారి లగడపాటి బోస్ తిరుపతి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు



## ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

### 25న బహిరంగ సభకు మహిళలు కదిలి రావాలి

### ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత



వైరా, నేటి శుభోదయ ::: హైదరాబాద్ లో జరిగే ఐద్వా 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని, ఐద్వా జాతీయ మహాసభల సందర్భంగా జనవరి 25న హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద జరిగే బహిరంగ సభకు మహిళలు భారీగ తరలి రావాలని ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత అన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని రెచర్ల బజార్ లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా పట్టణ నాయకురాలు మాడపాటి సుజాత ఐద్వా జెండాను ఎగురవేశారు. అనంతరం సభలో గుడిమెట్ల రజిత మాట్లాడుతూ మహిళపై జరుగుతున్న లైంగిక దాడులు, వివక్షతకు వ్యతిరేకంగా మహిళల హక్కుల కోసం ఐద్వా పోరాడుతుందని అన్నారు. కెంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు అన్ని రంగాల్లో 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, విద్యా, ఉద్యోగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. జనవరి 25న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే బహిరంగ సభకు మహిళలు ఐద్వా చీర ధరించి భారీగా తరలివచ్చి ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలందరికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి తోట కృష్ణవేణి, వైరా డివిజన్ కమిటీ సభ్యురాలు కంసాని మల్లికాంబ, కట్ల ఆశ, మాడపాటి రమ, పువ్వాడ సరోజిని, గూడపాటి శ్రీజ, గూడపాటి మయూక, దర్గాబి, రేచర్ల రాణి, కొమరనేని భానుమతి, పొడపాటి లక్ష్మి, ఐలూరి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

### ముగ్గుల పోటీలు సంస్కృతి ఐక్యతను బలోపేతం చేస్తాయి

### సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత




వైరా, నేటి శుభోదయ ::: ముగ్గుల పోటీలు గ్రామీణ సంస్కృతి, ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత అన్నారు. వైరా మండలం పాలడుగు సిపిఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామంలోని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో ముగ్గుల పోటీలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ప్రథమ బహుమతి కేసగాని రజని, రెండోవ బహుమతి వడ్డెబోయిన వెంకటలక్ష్మి, మూడోవ బహుమతి అరెపల్లి అనూష, నాల్గవ బహుమతి కేసగాని కవిత సాధించారు, పాల్గన్న వారందరికీ కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, గుడిమెట్ల రజిత మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా గ్రామంలోని మహిళల్లో ఐక్యత పెరగడానికి ముగ్గుల పోటీలు దోహదం చేస్తాయని అన్నారు. మహిళలను ప్రోత్సహిస్తూ మంచిని బోధించే సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలని అన్నారు. మహిళల సృజనాత్మకతను వెలికి తీయడానికి, మహిళల్లో చైతన్యం పెంచడానికి, మానసిక ఉల్లాసానికి, ఆరోగ్యానికీ ముగ్గుల పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల కమిటీ సభ్యులు బాజోజు రమణ, షేక్ మజీద్, సీనియర్ నాయకులు వనమా చిన్న సత్యనారాయణ, పాలడుగు సర్పంచ్ గద్దల నరసింహారావు, ఉప సర్పంచ్ ఓర్సు సూజాత, గ్రమ శాఖ కార్యదర్శి షేక్ మజీద్ బీ, సిపిఎం వార్డ్ మెంబర్ షేక్ రేహనా బేగం, షేక్ రఫీ, షేక్ అబ్దుల్ రహీం, షేక్ మౌలాలి, షహనాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన

### కాంగ్రెస్ నాయకుడు వినయ్ ముదిరాజ్



నేటి శుభోదయ: తెలుగువారి అతిపెద్ద పండుగ, మకర సంక్రాంతిని పురస్కరించుకుని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కుక్కల వినయ్ ముదిరాజ్ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వినయ్ ముదిరాజ్ మాట్లాడుతూ.. “సంక్రాంతి అంటేనే రైతుల పండుగ. మన పల్లెలు పాడిపంటలతో కళకళలాడాలని, అన్నదాతల ముఖాల్లో చిరునవ్వు చూడటమే మన అందరి లక్ష్యం కావాలి” అని పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే ఈ పండుగ పాడిపంటల వృద్ధికి చిహ్నమని ఆయన కొనియాడారు. పండుగ పూట ప్రజలకు ఆయన పలు సూచనలు చేశారు.. నగర జీవితంలో బిజీగా ఉండే ప్రతి ఒక్కరూ తమ సొంత ఊర్లకు వెళ్లి, కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి పండుగను ఆనందంగా జరుపుకోవాలి. పండుగ ముగించుకుని తిరిగి నగరానికి వచ్చేటప్పుడు వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని, అందరూ క్షేమంగా చేరుకోవాలని కోరుకున్నారు. మన సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఈ ముగ్గుల పండుగను చిన్నా పెద్దా తేడా లేకుండా సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సంక్రాంతి తెలుగు రాష్ట్రాల్లోని ప్రతి ఇంటికి సుఖశాంతులు, అష్టైశ్వర్యాలు చేకూర్చాలని వినయ్ ముదిరాజ్ ఆకాంక్షించారు.

## 18న సీఎం పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

### ఖమ్మం జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ శ్రీజ

### సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఇంచార్జి కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: జనవరి 18న ఖమ్మం జిల్లాలో సీఎం పర్యటన ఉన్న నేపథ్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు. జిల్లా ఇంచార్జి కలెక్టర్, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, మంత్రివర్యులు పొంగులేటి



శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి లతో కలిసి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఏదులాపురం మున్సిపాలిటీ, కూసుమంచి పరిధిలో శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు, ఇతర కార్యక్రమాల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనవరి 18న ఖమ్మం జిల్లాలో పర్యటించ నున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో నర్సింగ్ కళాశాల ప్రక్కన హెలీ ప్యాడ్ ను డిజిసిఏ స్టాండర్డ్ ప్రకారం ఏర్పాటు చేయాలని, అక్కడ ఫైర్ వాహనం సిద్ధంగా ఉంచాలని అన్నారు. సీఎం పర్యటనకు కట్టుదిట్టమైన భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. వైద్యులతో కూడిన బృందాన్ని ప్రోటోకాల్ ప్రకారం 108 వాహనంతో సహా ముఖ్యమంత్రి కాన్వాయ్ లో ఉంచే విధంగా సిద్ధం చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ కోసం మంచి వాహనాలను ఎంపిక చేయాలని ఇంచార్జ్ కలెక్టర్ సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జిల్లాలో చేస్తున్న కార్యక్రమ వివరాలను శాఖల వారీగా అందించేందుకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ వెంట ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చత్తీస్గఢ్లో 29 మంది మావోయిస్టుల లొంగు బాటు



హైదరాబాద్ , నేటి శుభోదయ ::: చత్తీస్గడ్ రాష్ట్రంలోని సుకుమా జిల్లా దర్భా, కేరళపాల్ ఏరియా కమిటీలలో చురుకుగా ఉన్న 29 మంది నక్సలైట్లు హింసను విడిచిపెట్టి, పోలీసు సూపరింటెండెంట్ కిరణ్ చవాన్,ఎ ఎస్పి రోహిత్ షా, సిఆర్పిఎఫ్ 74వ బెటాలియన్ కమాండెంట్ హిమాన్షు పాండే ముందు బుధవారం లొంగిపోయారు.గోగుండ ప్రాంతంలో భద్రతా శిబిరాన్ని ఏర్పాటు చేయడం వల్ల మావోయిస్టు కార్యకలాపాలను సమర్థవంతంగా అరికట్టగలిగారు. క్రమంగా పెరుగుతున్న భద్రతా ఉనికి, వేగవంతమైన అభివృద్ధి పనులు, ప్రభుత్వ పునరావాస విధానం నక్సలైట్లు ప్రధాన స్రవంతిలోకి తిరిగి రావడానికి ప్రోత్సహించాయి. లొంగిపోయిన మావోయిస్టులందరూ దర్భా, కేరళపాల్ ఏరియా కమిటీలలో చాలా కాలంగా చురుకుగా ఉన్నారు వివిధ మావోయిస్టు కార్యకలాపాలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా, పోలీసు సూపరింటెండెంట్ కిరణ్ చవాన్ మాట్లాడుతూ, ప్రభుత్వ లొంగుబాటు పునరావాస విధానం నక్సలైట్లు హింసను విడిచిపెట్టి గౌరవప్రదమైన జీవితాన్ని గడపడానికి అవకాశాన్ని కల్పిస్తోందని అన్నారు. ఈ ప్రాంతంలో శాంతి, అభివృద్ధిని నిర్ధారించడానికి, భద్రతా దళాల చర్యతో పాటు, దీనిపై కూడా ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎ యస్ పి రోహిత్ షా తెలిపారు.గోగుండలో శిబిరం ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంత భద్రతా వ్యవస్థ బలోపేతం అయిందని, ఇది సాధారణ పౌరుల విశ్వాసాన్ని పెంచిందని, నక్సలైట్ల ప్రభావాన్ని బలహీనపరిచిందని సి ఆర్ పి యఫ్ 74వ బెటాలియన్ కమాండెంట్ హిమాన్షు పాండే అన్నారు.లొంగిపోయిన వారందరికీ ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని సౌకర్యాలు అందుతాయని పోలీస్ ఉన్నతాధికారులు తెలిపారు.

## పల్లెల్లో సంక్రాంతి శోభ

### సంక్రాంతి వచ్చింది తుమ్మెద సరదాలు తెచ్చిందే తుమ్మెద

### భోగి మంటతో ప్రారంభమైన సంక్రాంతి సంబరాలు

### పట్నం నుంచి పల్లెకు చేరిన ప్రజలు

### సాంప్రదాయ వస్త్రాల్లో యువతీ యువకులు సందడి



వైరా నేటి శుభోదయ: వైరా మండలంలో పండగ కళతోపల్లెలు కళకళలాడుతున్నాయి రంగురంగుల ముగ్గులు వాకిట్లో గొబ్బిళ్ళు కోడిపందాలు హరిదాసుల కీర్తనలు గాలిపటాలు దూడూ బసవన్నల ఆటల పాటలతో గ్రామాల్లో ఉత్సవ వాతావరణ సంతరించుకున్నాయి. ఇంటింటి అరిసెలు శకినాలు బూరెలు, గారెలు మురుకులు వంటి సాంప్రదాయ పిండి వంటకాలు కుంకుమలు వెదజల్లాయి. మూడు రోజులు సంక్రాంతి పండగలో భాగంగా భోగి పండుగ బుధవారం జరుపుకున్నారు. జనవరి 15న మకర సంక్రాంతి 16వ తారీకు



కనుమ పండుగ ఘనంగా నిర్వహించనున్నారు భోగి పండుగ రోజు ఉదయం భోగి మంటలతో పండుగ ప్రారంభమైంది పండుగలకు తోడు మరో రెండు రోజులు అదనపు సెలవులు రావడంతో పట్టణాల్లో నివసించేవారు విద్యార్థులు ఉద్యోగాలు వ్యాపారల కోసం ఇతర ప్రాంతాల్లో ఉన్న కుటుంబ సమేతంగా పల్లెలకు చేరుకున్నారు. సంక్రాంతి వ్యవసాయదారిత పండుగ కావడంతో ఈ సమయంలో పొలాల నుంచి వచ్చిన ధాన్యం ఇంటికి చేరుతుంది చేతికి వచ్చిన పంటను చూసి రైతులు ఆనందంతో చిరునవ్వులు చిందించారు కొత్త బియ్యంతో నేరుగా అన్నం వండకుండా బెల్లం కలిపిన పరమాన్నం అప్పాలు అరిసెలు శకినాలు వంటి పిండి వంటలు తయారు చేయడం సాంప్రదాయం కొత్త బియ్యంతో పొంగలి చేసే నైవేద్యం సమర్పించారు. సంక్రాంతి పండుగలు నువ్వులకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది నువ్వులు శరీరానికి వేడి కలిగించే గుణం కలిగి ఉండటంతో ఈ కాలానికి అనుకూలమైన ఆహారంగా భావిస్తారు. మారుతున్న కాలానికి తగ్గట్టు నిత్యజీవితంలో పనులుతో బిజీగా ఉండే ప్రజలకు సంక్రాంతి పండుగ ప్రశాంతత న అందిస్తుంది ఆడపడుచులు కొత్త అల్లుళ్లు కొత్తగా పెళ్లి అయిన దంపతులు పల్లెలకు చేరడంతో కుటుంబాలు ఆనందోత్సవాలు వెల్లివిరుస్తున్నాయి ముగ్గుల పోటీలు ఆటపాటలు సాంప్రదాయ వస్త్రధారణతో యువతీ యువకులు సంక్రాంతిసంబరాలను అంబురాన్ని అంటే లాగా జరుపుకుంటున్నారు లంగా వోణీలు అమ్మాయిల అందాలతో ఈ సంక్రాంతి మరింత ప్రత్యేకంగా నిలిచింది

## పోరాటాల స్మరణ- భవిష్యత్తు కార్యాచరణ

### 18న నూరేళ్ల సిపిఐ సమర సంబురం భాగం

### ఖమ్మంలో వంద అడుగుల జెండా ప్రదర్శన



ఖమ్మం, నేటి శుభోదయ ::: వందేళ్ల పోరాటాలను మననం చేసుకుని త్యాగాలను స్మరించుకుని భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించే -లక్ష్యంగా ఈనెల 18న సిపిఐ శతాబ్ది ఉత్సవ ముగింపు సభ జరుగుతుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు, ఆహ్వాన సంఘ ప్రధాన కార్యదర్శి బాగం హేమంతరావు తెలిపారు. 2024 డిసెంబర్ 26న కాన్పూర్లో ప్రారంభమైన శతాబ్ది ఉత్సవాలు జనవరి 18న ఖమ్మంలో జరిగే సభతో ముగుస్తాయని ఈ సందర్భంగా జాతీయ కౌన్సిల్ సమావేశంతో పాటు జాతీయ స్థాయి సెమినార్న




నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. శతాబ్ది ఉత్సవాల ప్రచారంలో భాగంగా బుధవారం వంద అడుగుల సిపిఐ జెండాతో ఖమ్మంలో ప్రదర్శన నిర్వహించారు. బైపాస్ రోడ్డు సిపిఐ కార్యాలయం నుండి ప్రారంభమైన ప్రదర్శన కొత్తబస్టాండ్ మీదుగా రాపర్తి నగర్ ఫ్లైఓవర్ వరకు సాగి అక్కడి నుంచి బైపాస్ రోడ్డులో ఎన్టీఆర్ విగ్రహం వరకు సాగింది. ప్రదర్శనను ఉద్దేశించి బాగం హేమంతరావు మాట్లాడుతూ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ లక్ష్యమే ప్రజలకు హక్కుల సాధన, సమానత్వం, -సంక్షేమమని ఆ ఆశయ లక్ష్యంతో వందేళ్లుగా ముందుకు సాగుతుందన్నారు. ఓట్లు, సీట్లు, నోట్లు కమ్యూనిస్టు పార్టీ ఎజెండాలో లేవని ప్రజల పక్షాన ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడటమే లక్ష్యంగా సిపిఐ సుదీర్ఘ ప్రయాణం సాగిందన్నారు. పాలక వర్గాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభించిన ప్రతిసారి సిపిఐ ప్రతిఘటించిందని హేమంతరావు గుర్తు చేశారు. వందేళ్ల సుదీర్ఘ పోరాటంలో ప్రజల పక్షాన పోరాడుతూ ఎందరో యోధులు ప్రాణాలను అర్పించారని వారందరికి శతాబ్ది ఉత్సవాల -సందర్భంగా నివాళులర్పిస్తూ భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. భారతదేశంలో ప్రజాస్వామ్య -పరిరక్షణ కమ్యూనిస్టులతోనే సాధ్యమైందని ఇప్పుటి కేంద్ర పాలకులు ప్రజాస్వామ్య మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నారని ప్రజాస్వామ్య పరిరక్షణకు సిపిఐ మరో పోరాటానికి పిలుపునిస్తుందన్నారు. మోడీ పాలనలో దేశం కార్పొరేట్ల కబంద హస్తాల్లో చిక్కుకుందని కార్పొరేట్ల కబంద హస్తాల నుంచి ఈ దేశ సంపదను కాపాడే సత్తా కమ్యూనిస్టులకు మాత్రమే ఉందని హేమంతరావు స్పష్టం చేశారు. ఈనెల 18న ఒక మహోత్సవంలా సిపిఐ శతాబ్ది ఉత్సవాలు సాగనున్నాయని ఆయన తెలిపారు. ప్రతి ఊరు నుంచి ప్రతి ఇంటి నుంచి కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు మహసభకు తరలి వస్తున్నారని తెలిపారు. ఖమ్మంలో మూడు ప్రదేశాల నుంచి ప్రదర్శనలు ప్రారంభమవుతాయని జనసేవాదళ్ కవాతు, కళాకారుల ప్రదర్శన పెవిలియన్ మైదానం నుంచి -మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమవుతుందని హేమంతరావు తెలిపారు. వైరా రోడ్డు నుంచి వచ్చే వాహనాల ద్వారా వచ్చిన వారితో ప్రదర్శన శ్రీశ్రీ విగ్రహం నుంచి సభా స్థలి ఎస్ఆర్అండ్బిజిఎస్ఆర్ కళాశాల మైదానంకు చేరుకుంటుందన్నారు. -రెండవ ప్రదర్శన నయాబజార్ కళాశాల మైదానం నుంచి ప్రారంభమై పాత బస్టాండ్, జెడ్పిసెంటర్, ఇల్లందు క్రాస్ రోడ్డు మీదుగా. ఎస్ఆర్ఆండ్బిజిఎన్ఆర్ కళాశాల మైదానంకు చేరుకుంటుందని హేమంతరావు తెలిపారు. ఈ మూడు ప్రదర్శనలకు సిపిఐ అగ్ర నాయకత్వం నేతృత్వం వహిస్తుందన్నారు. ఈ జెండా ప్రదర్శనలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, రాష్ట్ర -సమితి సభ్యులు యర్రా బాబు, నగర కార్యదర్శి ఎస్ కె జానిమియా, మహ్మద్ సలాం, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, తోట రామాంజనేయులు, సిహెచ్ సీతామహలక్ష్మి, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, యానాలి -సాంబశివరెడ్డి, ప్రజా సంఘాల బాధ్యులు గాదె లక్ష్మి నారాయణ. నానబాల రామకృష్ణ. ఇటికాల రామకృష్ణ, మద్దోజు శ్రవణ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు వరదా నర్సింహారావు, బోడా వీరన్న, సైదా, యాకూబ్, నాయకులు నంబూరి శంకర్రావుతదితరులు పాల్గొన్నారు.

## స్నేహానికి ప్రతీకగా జడ్.పి.హెచ్.ఎస్ మంతెనవారిపాలెం పూర్వ విద్యార్థుల కలయిక

### ఐ న్యూస్ క్యాలెండర్ ఘన ఆవిష్కరణ



బాపట్ల నేటి శుభోదయ జనవరి 14:పీట్లవానిపాలెం మండలం మంతెన గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ మంతెన వారిపాలెం పూర్వ విద్యార్థుల కలయిక ఈరోజు ఆత్మీయత, ఆనందం, స్నేహస్ఫూర్తితో ఘనంగా జరిగింది. దశాబ్దాల కాలం గడిచినా చిన్ననాటి స్నేహబంధం అలాగే కొనసాగుతుందని ఈ సమావేశం మరోసారి నిరూపించింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయంగా పరిచయం చేసుకుంటూ, తమ బాల్యంలో పాఠశాలలో గడిపిన మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చదువు, ఆటలు, ఉపాధ్యాయుల మార్గనిర్దేశం, స్నేహితుల అల్లరి వంటి జ్ఞాపకాలు మాటల్లో మళ్లీ జీవించాయి. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులంతా కలిసి పై మీటర్‌ను అలాగే ఐ న్యూస్ క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఐ న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా, చిన్ననాటి స్నేహితుడైన ఐ న్యూస్ రిపోర్టర్ వెంకట్ ను పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో సన్మానించడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తమతో కలిసి చదువుకున్న స్నేహితుడు మీడియా రంగంలో గుర్తింపు పొందడం గర్వకారణమని, ఈ ఆనందాన్ని అందరూ కలిసి పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు. ప్రస్తుతం వివిధ వృత్తుల్లో స్థిరపడినప్పటికీ, ఒకే మాతృ విద్యాలయం ఇచ్చిన విలువలు తమ జీవితాలకు బలమైన పునాదిగా నిలిచాయని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. ఈ కలయిక స్నేహానికి, ఐక్యతకు, సామాజిక బాధ్యతకు ప్రతీకగా నిలిచిందని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సమావేశాలు నిర్వహిస్తూ పూర్వ విద్యార్థుల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

## జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాద వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బాపట్ల నియోజకవర్గ జనసేన నాయకులు వినుకోట సురేష్



బాపట్ల నేటి శుభోదయ జనవరి 14: జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు జన్మదిన సందర్భంగా ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ ఆఫీసు నందు జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన బాపట్ల నియోజకవర్గ జనసేన నాయకులు విన్నకోట సురేష్ బాపట్ల ఏఎంసి డైరెక్టర్, కర్లపాలెం మండల జనసేన పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి శ్రీ కృష్ణ జనసేన పార్టీ నాయకులు కారుమూరి ఆంజనేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతికి లేమామిడి పల్లె వెలుగులు

### - ప్రతి వార్డులో వెలిగిన దీపాలు



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని లేమామిడి గ్రామానికి కొత్త వెలుగులు వచ్చాయి. గ్రామంలోని ప్రతి వార్డులో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడంతో గ్రామమంతా వెలుగులతో కళకళలాడుతోంది. ఈ కార్యక్రమాన్ని చేపట్టిన సర్పంచ్ సులోచన శ్రీను, మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్, ఉప సర్పంచ్ ప్రమోద్ రెడ్డిలను గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. గత కొంతకాలంగా గ్రామంలో వీధి దీపాలు లేకపోవడంతో చీకట్లో మగ్గిన పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సమస్యను గుర్తించిన ప్రజాప్రతినిధులు సంక్రాంతి పర్వదినం సందర్భంగా తమ సొంత ఖర్చులతో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ చర్య గ్రామ అభివృద్ధికి నిదర్శనమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## ఉజ్వల యోజన కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ

### బిజెవైఎం జిల్లా అధికార ప్రతినిధి మల్తూంకర్ శివాజీ



కేశంపేట,నేటి శుభోదయ ప్రతినిధి: కేశంపేట మండల కేంద్రంలోని మణి రాఘవేంద్ర భారత్ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రధాన్ మంత్రి ఉజ్వల యోజన కింద అర్హులైన లబ్ధిదారులకు ఉచిత ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెవైఎం జిల్లా అధికార ప్రతినిధి మల్తూంకర్ శివాజీ హాజరయ్యారు. సిలిండర్ల పంపిణీ అనంతరం శివాజీ మాట్లాడుతూ...పేద కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల యోజన దేశవ్యాప్తంగా విజయవంతంగా అమలవుతోందని తెలిపారు. ఈ పథకం ద్వారా మహిళలకు పొగరహిత వంట గదులు అందుబాటులోకి వచ్చాయని, ఆరోగ్య పరిరక్షణతో పాటు కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గించడంలో ఉజ్వల యోజన ఎంతో ఉపయోగపడుతోందన్నారు. తెల్లరేషన్ కార్డు కలిగి గ్యాస్ కనెక్షన్ లేని కుటుంబాలు ఈ పథకానికి అర్హులని పేర్కొన్నారు. ఇప్పటివరకు వేలాది పేద కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందాయని, గ్రామీణ ప్రాంతాల్లో మహిళల ఆరోగ్య పరిస్థితి గణనీయంగా మెరుగుపడుతోందని అధికారులు నిర్వహించిన సర్వేల ద్వారా వెల్లడైందని శివాజీ తెలిపారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు మహేష్, రాఘవేంద్ర చారి, లవకుమార్‌తో పాటు పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## భోగి పండుగను పురస్కరించుకొని గాలిపటాలు పంపిణీ

**- సాయి మాలిక్.**



రాజేంద్రనగర్,జనవరి14(నేటి శుభోదయ): సమాజ సేవలో మా సేవా సమితి ఎందరికో ఆదర్శంగా నిలుస్తుందని శ్రీనివాస



సేవా సమితి చైర్మన్ పెండ్యాల సాయి మల్లిక్ తెలిపారు. బుధవారం బుద్వేల్ బన్సీలాల్ నగర్ లో శ్రీనివాస సేవా సమితి చైర్మన్ పెండ్యాల సాయి మల్లిక్ ఆధ్వర్యంలో స్థానిక చిన్నారులకు భోగి పండుగను పురస్కరించుకొని గాలిపటాలు పంపిణీ చేయడం జరిగిందని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త శ్రావణ్,దినేష్,రాహుల్,సన్నీ రాజ్,రహ్మత్,సుజీత్,సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు చింతలపల్లిలో 16న సిఎంఆర్ క్రికెట్ పోటీలు ప్రారంభం.....



శామీర్ పేట, జనవరి 14: **(నేటి శుభోదయ):** యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా మూడు చింతలపల్లి మున్సిపాలిటీలో ఈనెల 16 నుంచి సిఎంఆర్ క్రికెట్ ట్రోఫీ పోటీలు నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి టి. అనిల్ రెడ్డి తెలిపారు. మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డుల నుంచి 24 జట్లు ఈ పోటీల్లో పాల్గొంటాయని, యాడారం మైదానంలో ఉదయం 8 గంటలకు ప్రారంభమయ్యే ఈ టోర్నమెంట్ మూడు రోజుల పాటు (16, 17, 18 తేదీల్లో) కొనసాగుతుందని అనిల్ రెడ్డి వెల్లడించారు. ఈ పోటీల ప్రారంభ కార్యక్రమానికి మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. క్రీడల ద్వారా యువత క్రమశిక్షణ, ఐక్యత, ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. క్రీడాభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై పోటీలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. 14ఎస్ ఎమ్ పి టి 1మూడు చింతలపల్లి మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి టి.అనిల్ రెడ్డి

## భోగి--సంక్రాంతి సందర్భంగా కేఎస్ఆర్ టౌన్‌షిప్‌లో పతంగుల పండుగ..




కీసర, జనవరి 14 **(నేటి శుభోదయ):** భోగి--సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకుని కేఎస్ఆర్ టౌన్‌షిప్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పతంగుల పండుగ ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. స్నేహభావం, ఐక్యతను పెంపొందించే లక్ష్యంతో ఈ వేడుకలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ పతంగుల పండుగ జనవరి 15, 16 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు టౌన్‌షిప్ పరిధిలోని చెరువు సమీప ప్రాంతంలో నిర్వహించనున్నారు. చిన్నారులు, పెద్దలు కుటుంబ సమేతంగా పాల్గొని పతంగులు ఎగరవేసే పండుగను ఆనందంగా జరుపుకోవాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. పాల్గొనేవారికి టీ సౌకర్యం కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలు మరియు పెద్దల కోసం ప్రత్యేక పతంగుల పోటీలు నిర్వహించనుండగా, విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు. భద్రత దృష్ట్యా చైనీస్ మాంజా (టంగస్) వినియోగాన్ని పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు. పండుగ వాతావరణంలో సమిష్టిగా సంబరాలు చేసుకునేందుకు ఈ అవకాశాన్ని టౌన్‌షిప్ వాసులందరూ వినియోగించుకోవాలని కేఎస్ఆర్ టౌన్‌షిప్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు కోరారు.

## రూ 15 కోట్లతో మధిర పట్టణ అభివృద్ధికి కార్యాచరణ

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

### మధిర మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన డిప్యూటీ సీఎం



ఖమ్మం, మధిర, నేటి శుభోదయ ::: 15 కోట్ల రూపాయల వ్యయంతో మధిర పట్టణంలో అభివృద్ధి పనులకు ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. డిప్యూటీ



సి.ఎం. బుధవారం మధిర పట్టణంలో 15 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ భోగి పండుగ నాడు మధిర పట్టణ అభివృద్ధి కోసం 15 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉందని, వీటిని నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మధిర పట్టణ ప్రజలకు మౌలిక



వసతుల కల్పన లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సిపిఓ ఏ. శ్రీనివాస్, పిఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, మధిర మునిసిపల్ కమీషనర్ సంపత్ కుమార్, పంచాయతీ రాజ్ ఇఇ మహేష్ బాబు, మధిర మండల తహసీల్దార్ రాంబాబు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం

### రైతుల కష్టాలు తీరుస్తున్న అన్నదాత

### సొంత ఖర్చుతో రోడ్డుకు మరమ్మత్తులు

### పోచమ్మ వాడ రైతు పిల్లి సత్తయ్య పటేల్



మంథని , జనవరి -14, నేటిశుభోదయ : మంథని మండలంలోని కన్నాల ప్రాజెక్టు పాత కెనాల్ కాలువ గట్టుపై వెళ్లే రైతులకు ఇకపై ప్రయాణం సులభతరం కానుంది. గత కొంతకాలంగా ఈ కాలువ గట్టుకు ఆనుకొని విపరీతంగా చెట్లు పెరగడంతో, పొలాల వద్దకు వెళ్లే రైతులకు రాకపోకలు సాగించడం కష్టతరంగా మారింది. ఈ సమస్యను గుర్తించిన మంథని పోచమ్మ వాడకు చెందిన రైతు పిల్లి సత్తయ్య పటేల్, తోటి రైతుల, ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు నడుం బిగించారు.ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూడకుండా, తన సొంత ఖర్చులతో జేసీబీని తెప్పించి సుమారు 2 కిలోమీటర్ల మేర రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లను తొలగింపజేశారు. అంతేకాకుండా, గుంతలమయంగా మారిన కెనాల్ మట్టి రోడ్డుకు మరమ్మత్తులు చేయించి వాహనాల రాకపోకలకు అనువుగా తీర్చిదిద్దారు. సొంత నిధులతో ప్రజా ప్రయోజనార్థం ఈ పని చేయించిన పిల్లి సత్తయ్య పటేల్ దాతృత్వాన్ని స్థానిక రైతులు, పోచమ్మ వాడ ప్రజలు కొనియాడారు. ఈ మరమ్మత్తుల వల్ల పొలాలకు యంత్రాలను, ట్రాక్టర్లను తీసుకెళ్లడం ఇప్పుడు సులభతరం అయిందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.తన కుమారుడు కీర్తిశేషులు సాయికిరణ్ జ్ఞాపకార్థకంగా భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు చేపడతానని తెలిపారు.

## మంథని లో వైభవంగా గోదామాత కల్యాణం మహోత్సవం

### శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో ఎక్కహం



మంథని, జనవరి-14 నేటి శుభోదయ: మంథని పట్టణంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో బుధవారం ఏకాదశి రోజున శ్రీ గోదా మాత కళ్యాణం ఘనంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ దుద్దిల్ల మారుతి శర్మ గోదాదేవి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా జరిపించారు. ఎంతో పవిత్రమైన ధనుర్మాసంలో భగవంతుని సన్నిధిలో



భజన కార్యక్రమం నిర్వహించడం ఎంతో శ్రేయస్కారం. అందులో భాగంగా స్థానిక శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో నెల రోజుల పాటు భజన కార్యక్రమం నిర్వహించారు. చివరి రోజున ఎక్కాహం ( స్థానిక అన్ని వాడలకు చెందిన భజనపరులు ) భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనాదిగా శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కమిటీ నిర్వహన అచ్చులాపురం శ్రీనివాస్, తల్లం శ్రీనివాస్ శర్మ, నల్లగొండ శ్రీనివాస్, ఆలయ అర్చకులు వరప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా చివరి రోజైన రోజున గోదాదేవి కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. మంగళవారం ఆలయంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## ధనుర్మాసంలో గోదా-రంగనాథ కల్యాణం వైభవం



నేరేడ్ మెట్ , జనవరి14**(నేటి శుభోదయ):** వినోభా నగర్‌లోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకుని గోదా రంగనాథ స్వామి ఎదురుకోళ్ల ఉత్సవం, అనంతరం గోదా రంగనాథ స్వామి కల్యాణం వేద మంత్రోచ్చారణల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజలతో ప్రారంభమైన కార్యక్రమంలో ముందుగా ఎదురుకోళ్ల ఉత్సవాన్ని ఘనంగా



నిర్వహించగా, అనంతరం కల్యాణోత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. ఇంకా వివాహం కాని యువత కోసం ప్రత్యేకంగా 'వారణమాయిూరం' కార్యక్రమం నిర్వహించగా, భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పండితులు గోదాదేవి శ్రీరంగనాథుడిని భర్తగా కోరుకుని, చివరకు ఆయనలో లీనమై ముక్తి పొందిన మహిమాన్విత ఘట్టాన్ని భక్తులకు వివరించారు. ధనుర్మాసంలో గోదా కల్యాణ దర్శనం కలగడం వల్ల సకల శుభఫలితాలు సిద్ధిస్తాయని తెలిపారు. పుర ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు, జీవితకాల సభ్యులు, దాతలు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కల్యాణోత్సవం అనంతరం దేవస్థాన పాలక మండలి ఆధ్వర్యంలో అన్నప్రసాదం పంపిణీ చేయగా, సుమారు 550 మందికి పైగా భక్తులు పాల్గొని ఆధ్యాత్మికానుభూతిని పొందారు. భక్తుల సందడితో ఆలయ ప్రాంగణం దైవిక వాతావరణంతో నిండిపోయి, ధనుర్మాస మహత్యాన్ని చాటేలా వేడుకలు ఘనంగా ముగిశాయి.

## ఎంపీ వద్దిరాజు ఖమ్మం సారథినగర్ లో ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల పంపిణీ





ఖమ్మం, నేటి శుభోదయ ::: సంక్రాంతి పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తోట రామారావు తన ధర్మపత్ని,48వ డివిజన్ కార్పోరేటర్ గోవిందమ్మతో కలిసి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఖమ్మం సారథినగర్ రామాలయం సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన ఈ పోటీలకు మహిళామణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరై పోటీలలో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ ముగ్గుల పోటీల నిర్వాహకులు తోట రామారావు-గోవిందమ్మ పుణ్య దంపతులను,వారి కుమారులు రమేష్,డాక్టర్ లక్ష్మణ్, కుటుంబ సభ్యులను అభినందించారు. హాజరైన వారందరికి ఎంపీ రవిచంద్ర భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారి నృత్య ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. పోటీలలో పాల్గొన్న, కార్యక్రమానికి హాజరైన మహిళామణులకు ఎంపీ వద్దిరాజు,మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ,బీఆర్ఎస్ నాయకులు



ఆర్జేసీ కృష్ణ,పగడాల నాగరాజు, కిరణ్, తోట రామారావు,కార్పోరేటర్ గోవిందమ్మలు చీరల్ని బహుకరించారు.

## ఖండాంతారాల్లో సిపిఐ వందేళ్ల పండుగ




ఖమ్మం, నేటి శుభోదయ ::: సిపిఐ శతాబ్ది ఉత్సవాలు భారతదేశంలోనే కాకుండా ఖండాంతారాల్లో సైతం జరుగుతున్నాయి. ఖమ్మం జిల్లాకు చెందిన కమ్యూనిస్టు పార్టీ కుటుంబాలకు చెందిన వారు అమెరికా, ఇంగ్లాండ్, కెనడా, ఆస్ట్రేలియా తదితర దేశాల్లో నివసిస్తున్న యువకులు సిపిఐ శతాబ్ది సంబురాలను జరుపుతున్నారు. వామపక్ష భావాజాలం కలిగిన యువకులు ఒక చోట పార్టీ చరిత్రను మననం చేసుకుంటూ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ మరింత పురోగమించాలని ఆశాభావం వ్యక్తం చేస్తూ శతాబ్ది ఉత్సవ శుభాకాంక్షలను తెలియజేసుకుంటున్నారు. సిపిఐ ఖమ్మం నగర కార్యదర్శి ఎస్ కె జానిమియా తనయుడు లతీఫ్ పాషా -నేతృత్వంలో లండన్లో సిపిఐ శతాబ్ది ఉత్సవాలను నిర్వహించారు. ఇతర దేశాల్లో కూడా శతాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తూ రానున్న కాలంలో కమ్యూనిస్టులు పురోగమించాలని కమ్యూనిజం మాత్రమే సరైన ప్రత్యామ్నాయం అని విద్యావంతులు చాటిచెబుతున్నారు.

## అరుణా వర్ణమవుతున్న ఖమ్మం

### శతాబ్ది ఉత్సవ ముగింపు సభకు ముస్తాబు

### ఫ్లెక్సీలు, తోరణాలు, జెండాలతో నూతన శోభ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరం అరుణావర్ణాన్ని పులుముకుంటున్నది. సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ ఈనెల 18న ఖమ్మంలో జరగనున్న నేపథ్యంలో ఖమ్మం నగరాన్ని పార్టీ కార్యకర్తలు ఎరుపెక్కిస్తున్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించిన విషయం విధితమే. సభా సమయం దగ్గర పడుతుండడంతో నగరాన్ని ఎర్ర తోరణాలతో అలంకరిస్తున్నారు. ఇల్లందు క్రాస్ రోడ్డు, మయూరిసెంటర్, జెడ్పి సెంటర్, వ్యవసాయ మార్కెట్ సెంటర్, వరంగల్ క్రాస్ రోడ్డు, చర్చికాంపౌండ్ సెంటర్, ముస్తఫానగర్, బోసుబొమ్మ సెంటర్, కాల్వొడ్డు తదితర కూడళ్లలో ఎర్ర తోరణాలతో



ఆకర్షణీయంగా అలంకరించారు. వైరా రోడ్డు, బైపాస్ రోడ్డులో భారీ ఎత్తున సిపిఐ జెండాలను ఏర్పాటు చేశారు. నగరంతో పాటు నరంలో ప్రవేశించే అన్ని రహదారుల్లో స్వాగత ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల చరిత్రను తెలియజేసేవిధంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. సభకు హాజరయ్యే సిపిఐ జాతీయ నాయకత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్రెడ్డికి స్వాగతం తెలుపుతూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. పాలకుల నిర్బంధాలలో, ప్రజా పోరాటాలలో మరణించిన కమ్యూనిస్టు పార్టీ నాయకులను యాది చేసుకోవడంతో పాటు తెలంగాణ సాయుధ పోరాట అమరులను స్మరిస్తూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఎటు చూసినా అరుణ పతాక రెపరెపలే కనిపిస్తున్నాయి. లక్షలాది మంది ప్రజలు హాజరుకానుండడంతో పోలీస్ యంత్రాంగం సైతం అప్రమత్తమైంది. సభా స్థలి ఏర్పాట్లను పోలీస్ -అధికారులు పలుమార్లు పరిశీలించారు. నగరంలో జరిగే ప్రదర్శనతో ట్రాఫిక్కు ఇబ్బందులు ఏర్పడకుండా ఏర్పాట్లు చేస్తున్నారు.

## డ్రోన్ కెమెరాల సహాయంతో కోడి పందేల స్థావరాలపై పోలీసుల దాడులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ ఆదేశాల మేరకు కోడి పందేల పై ప్రత్యేక దృష్టి సారిస్తూ, డ్రోన్ల సహాయం తో కోడి పందేలు జరుగుతున్న స్థావరాలను గుర్తించడంలో ఖమ్మం జిల్లా పోలీసులు నిమగ్నమయ్యారు. సత్తుపల్లి సరిహద్దు ప్రాంతాల్లో డ్రోన్ల నిఘా బృందాలు దాడులు నిర్వహించి కోడి పందేలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి, వెంటనే చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా సంక్రాంతి సమయంలో నిషేధిత జూద కార్యకలాపాలను అరికట్టడానికి, నిఘా పెంచి, నిందితులను పట్టుకోవడానికి డ్రోన్ కెమెరాలను ఉపయోగించి కోడి పందేలను పర్యవేక్షిస్తున్నారు, పోలీసులు డ్రోన్ కెమెరాలను ఎగురవేసి, కోడి పందేలు జరుగుతున్న ప్రాంతాలను, జనసమూహాలను, పందేల రాయుళ్లను గుర్తించడం సులభమవుతోందని సత్తుపల్లి ఇన్స్పెక్టర్ శ్రీహరి తెలిపారు.

### చట్టాన్ని అమలు చేయడం



కోడి పందేలు, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టడం, శాంతిభద్రతలను కాపాడటం పోలీసుల లక్ష్యంగా డ్రోన్ల ద్వారా సమాచారం సేకరించి, దాడులు నిర్వహిస్తున్నామని తెలిపారు. నిషేధిత కార్యకలాపాలలో పట్టుబడిన వారిపై చర్యలు తీసుకోవడం, కోడి పందేలకు స్థలాలు కేటాయించిన వారిపై కూడా చర్యలు తీసుకోవడం. సంక్షిప్తంగా, డ్రోన్ కెమెరాల ద్వారా కోడి పందాల నిఘా, నియంత్రణలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారు.

## క్రీడల పోటీలతో సంపూర్ణ ఆరోగ్యం

### గ్రామీణ క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలి

### మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్

### కొత్తూరు మండలం గూడూరు గ్రామంలో

### క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన అంజయ్య యాదవ్,



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 14: క్రీడల పోటీలతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు మంగళవారం కొత్తూరు మండలం గూడూరు గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు రాజు గౌడ్ తండ్రి క్రీస్తు శేషులు పెండ్లిమడుగు రాములు గౌడ్, జ్ఞాపకార్థంతో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన అనంతరం మాట్లాడారు గ్రామీణ స్థాయి క్రీడాకారులు ఉత్తమ ప్రతిభను చూపి జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే క్రీడల పోటీలలో రాణించాలని ఆకాంక్షించారు నేటి తరం యువత చదువుతోపాటు తమకు ఇష్టమైన క్రీడారంగంలో రాణించాలని, క్రీడలతో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని చెప్పారు. పర్వదినం వేల గ్రామీణ ప్రాంతాలలో క్రీడాకారుల ప్రోత్సహించే విధంగా క్రీడల పోటీలలో నిర్వహించడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి,గూడూరు ఉప సర్పంచ్ మీసాల ఆరోగ్యం,పెండ్లిమడుగు రాజు గౌడ్,వార్డు సభ్యులు,మీసాల సప్న సదానందం, మైలారం శ్రీదేవి దయానంద్, మైలారందేవేందర్,శివ చారి,అరవింద్ గౌడ్,మోడీ వినోద దర్శన్,సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి,కడెంపల్లి శ్రీనివాస్,మండల అధ్యక్షులు మెండే కృష్ణ యాదవ్,సర్పంచులు నరసింహా రెడ్డి, దశరథ్,మాజీ సర్పంచులు రాజు,రవి నాయక్,నాయకులు రాములు గౌడ్, పాండు,లింగం గౌడ్,గూడూరు మాజీ ఎంపిటిసి లక్ష్మణ్ నాయక్,మున్నూరు పద్మారావు,గోపాల్ నాయక్, చందర్,మైలారం నరేందర్,జయేందర్ మైపాల్ రెడ్డి,గుండుశివరాజ్ ముదిరాజ్,మైలారం కృష్ణ, మైలారం ప్రేమ్ కుమార్,మైలారం పద్మారావు,గుండు నారాయణ ముదిరాజ్,ముందగళ్ళ వినోద్,గుండు బాలయ్య,కుమ్మరి రాములు,మైలారం యాదయ్య,మైలారం వెంకటేష్, మైలారం ప్రవీణ్ కుమార్,మోడీ కరుణాకర్,గ్రామస్తులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల పోటీలు కేవలశీ ఆటలే కాదు... గ్రామాల సామాజిక అభివృద్ధికి దోహదపడుతాయి

### బీఆర్ఎస్ సీనియర్ నేత వై. రవీందర్ యాదవ్

### లింగంధన గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన రవీందర్ యాదవ్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 14: క్రీడల పోటీలు గ్రామీణ ప్రాంతాలలో ఆయా గ్రామాల సామాజిక అభివృద్ధికి దోహదపడతాయని బీఆర్ఎస్ సీనియర్ నేత వై. రవీందర్ యాదవ్ అభిప్రాయపడ్డారు. బుధవారం కేశంపేట మండలం లింగంధన గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన అనంతరం మాట్లాడాను. క్రీడలు సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇవ్వడంతో పాటు నాయకత్వ లక్షణాలను నేర్పిస్తాయని, క్రీడల పోటీలతో ప్రజల మధ్య ఐక్యత, స్నేహ బంధాలు బలోపేతం అవుతాయని చెప్పారు. పర్వదినం వేల గ్రామీణ ప్రాంతాలలో ఆటల పోటీలు నిర్వహించడం సంతోషకరమని చెప్పారు. గ్రామీణ ప్రాంత యువత ముఖ్యంగా చదువుతోపాటు క్రీడారంగంలో రాణించాలని సూచించారు. అన్ని వర్గాల ప్రజలు తమకిష్టమైన క్రీడలో పాల్గొనాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ జగదీశ్వర్ గౌడ్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, మాజీ జడ్పీటీసీ నర్సింగరావు, మాజీ వైస్ ఎంపీపీ సురేందర్, సర్పంచులు వెంకటయ్య, వేణు, రమేష్ యాదవ్, రాజు, మాజీ సర్పంచులు యాదగిరి రావు, మధు, వెంకట్ రెడ్డి, నవీన్, బాలరాజు గౌడ్, కృష్ణయ్య, శ్రీను, వెంకటయ్య, శ్రవణ్ పట్వారీ, మాజీ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్, యాదయ్య, యాదగిరి, నాయకులు రాంరెడ్డి, సుదర్శన్ గుప్తా, శివకుమార్ యాదవ్, జమాల్ ఖాన్, దర్శన్, కృష్ణయ్య, జగన్మోహన్ రెడ్డి, ద్రోణాచారి, నరేష్ యాదవ్, నరసింహా, నిరంజన్, ఫైజాన్ ఖాన్, వెంకటేష్, మల్లయ్య, శ్రీకాంత్, నాగేష్ తదితరులు, గ్రామ బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు సన్మానం

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



మంథని, జనవరి-14, నేటిశుభోదయ : ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ ప్రెస్క్లబ్ ను ఇటీవల ఏర్పాటు చేసుకున్న మీడియా ప్రతినిధులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సన్మానించారు. బుధవారం మంథనిలోని రాజగృహాలో ఆయనను మీడియా ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలువగా వారికి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సన్మానించారు. ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు నిజాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావాలని, ప్రజలను చైతన్యం చేసే దిశగా ముందుకు సాగాలన్నారు. ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యలను పరిష్కరించడంలో ముందుండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం నూతనంగా ఏర్పాటైన క్లబ్ సభ్యులు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ను సన్మానించారు.

## రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి తుమ్మల



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. రైతు సోదరులకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చక్కని పాడి పంటలతో భోగి భాగ్యాలతో రైతుల ఇళ్లలో సంతోషాలు నిండాలి అని కోరారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ పాలన సాగుతోందని చెప్పారు. భోగి సంక్రాంతి కనుమ పండుగ పర్వదినాలతో ఈ మూడు రోజులు పల్లెలు కళకళలాడాలి అని చెప్పారు. పాడి పంటలు పశు సంపదతో రైతులు సంతోషంగా ఉండాలి అని కోరారు. ఆధునిక టెక్నాలజీతో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు రైతులకు వరంగా మారాలి మంత్రి తుమ్మల కోరారు.

# దర్గాను దర్శించుకున్న "ఎల్లనమోని బ్రదర్స

### ఉర్సు ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు

### జహంగీర్ పీర్ దర్గాలో ఉర్సు సందడి మొదలు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 14: షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలోని పరమ పవిత్ర పుణ్యక్షేత్రంగా కులమతాలకు అతీతంగా విరాజిల్లుతున్న హజరత్ జహంగీర్ పీర్ దర్గా ఉర్సు ఉత్సవాలలో భాగంగా మొట్టమొదటి గుసూల్ షరీఫ్ కార్యక్రమం బుధవారం తెల్లవారుజామున ప్రారంభమైంది. ఉర్సు ఉత్సవాలకు ముందు దర్గాలో గుసుల్ షరీఫ్ (సంప్రోక్షణ) కార్యక్రమం సందర్భంగా భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) షాద్ నగర్ సీనియర్ నాయకులు కేశంపేట మాజీ ఎంపీపీ ఎల్లనమోని రవీందర్ యాదవ్, మురళీకృష్ణ యాదవ్ సోదరులు ఈ కార్యక్రమానికి హాజరై బాబాకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆధ్యాత్మిక చింతనతో కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు కలిసిమెలిసి ప్రార్థనలు నిర్వహించుకోవాలని ఎంతో చారిత్రాత్మకమైన ప్రదేశంగా ఉన్న హజరత్ జహంగీర్ పీర్ దర్గా పుణ్యక్షేత్రం వల్ల ప్రతి ఒక్కరి జీవితంలో సుఖ సంతోషాలు వెల్లి విరియాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లలిత గోపాల్ నాయక్, మేళ్ళగూడ తండా సర్పంచ్ రవి నాయక్ నాయకులు పెంటనోళ్ళ యాదగిరి, శ్రీరాములు, ముఖీద్, సాలి, కుమార్, ఇంద్రసేనా రెడ్డి, అంజి రెడ్డి, గోపి నాయక్, యాదగిరి, నరసింహా చారి, లడ్డు, కొట్యా నాయక్ తదితరులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు..

# భవానీ కాలనీలో ఘనంగా భోగి సంబరాలు



రాజేంద్ర నగర్,జనవరి14 (నేటి శుభోదయ): భవానీ కాలనీలో భోగి పండుగను సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాలనీ పెద్దలు,మహిళలు,పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను మరింత ఉత్సాహంగా మలిచారు.తెల్లవారుజామున భోగి మంటలు వెలిగించి పండుగ ప్రాముఖ్యతను చాటారు.పెద్దలు పిల్లలకు భోగి పండుగ విశిష్టతను వివరించారు.ఈ వేడుకలు ఐక్యత,సౌహార్దాన్ని చాటుతూ ఆనందంగా ముగిశాయి.

# ఢిల్లీలో ఘనంగా పొంగల్ వేడుకలు

### ప్రధాని మోదీతో కలిసి పాల్గొన్న బీజేపీ నేత పొంగులేటి సుధాకర్ రెడ్డి

### సంక్రాంతి భారతీయ ఏకత్వానికి ప్రతీక డాక్టర్ పొంగులేటి



న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: దేశ రాజధాని న్యూఢిల్లీలో సంక్రాంతి (పొంగల్) సంబరాలు అంబరాన్నంటాయి. కేంద్ర సహాయ మంత్రి ఎల్. మురుగన్ నివాసంలో అత్యంత వైభవంగా జరిగిన ఈ పొంగల్ వేడుకల్లో బీజేపీ తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల జాతీయ సహ-ఇన్‌ఛార్జ్ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరై,



అందరితో కలిసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ ఉత్సవాలకు ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నితిన్ నబిన్, కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, కె. రామ్మోహన్ నాయుడు, మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, బీజేపీ మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాలు వనతి శ్రీనివాసన్‌తో పాటు పలువురు సీనియర్ నాయకులు హాజరయ్యారు. వ్యవసాయానికి పెద్దపీట వేస్తూ, ప్రకృతి పట్ల కృతజ్ఞతను చాటుతూ జరిగిన ఈ వేడుకలు భారతీయ సనాతన ధర్మ గొప్పతనాన్ని ప్రతిబింబించాయి. ఈ సందర్భంగా డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పొంగల్ కేవలం ఒక ప్రాంతానికి పరిమితమైన పండుగ కాదని, ఇది యావత్ భారతీయ ఆత్మకు నిదర్శనమని అభివర్ణించారు. అన్నదాతలైన రైతులకు కృతజ్ఞతలు చెప్పడం, ప్రకృతిని ఆరాధించడం మన సంప్రదాయమని, ఈ విలువలు తెలుగు, తమిళ సంస్కృతులతో పాటు అన్ని భారతీయ సంస్కృతులలోనూ అంతర్లీనంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.



ప్రధాని మోదీ నాయకత్వాన్ని ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, దేశంలోని ప్రతి ప్రాంతానికి చెందిన ఆచార వ్యవహారాలను, విశ్వాసాలను మోదీ నిరంతరం గౌరవిస్తున్నారని పొంగులేటి కొనియాడారు. ఇలాంటి పండుగలలో ప్రధాని స్వయంగా పాల్గొనడం ద్వారా 'భిన్నత్వంలో ఏకత్వమే' భారతదేశ గొప్ప బలమని చాటిచెప్పారని ఆయన వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ హయాంలో భారతీయ పండుగలు ప్రాంతీయ సరిహద్దులను చెరిపివేసి, జాతీయ సమైక్యతకు చిహ్నాలుగా మారాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు. మన సంస్కృతిని, అభివృద్ధిని మోదీ గారు అద్భుతంగా



అనుసంధానించారని, భారత్ అభివృద్ధి చెందిన దేశంగా వడివడిగా అడుగులు వేస్తున్న తరుణంలో మన సంప్రదాయాలు కూడా అంతే స్థాయిలో వర్ధిల్లుతున్నాయని డాక్టర్ సుధాకర్ రెడ్డి తెలిపారు. న్యూఢిల్లీలో జరిగిన ఈ పొంగల్ వేడుకలు సాంస్కృతిక సామరస్యానికి, జాతీయ సమైక్యతకు, భారతీయ వారసత్వాన్ని కాపాడుకోవాలన్న బీజేపీ నిబద్ధతకు నిలువెత్తు సాక్ష్యంగా నిలిచాయని ఆయన పేర్కొన్నారు.

# చల్లంగా దీవించు.. విజయాలను అందించు..

### దూ దూ. బసవన్న

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇంటి ముందు బసవన్న సందడి..

### ఆడి పాడి అలరించిన బసవడు..

### అచ్చమైన తెలుగు పండుగ సంక్రాంతి: ఎమ్మెల్యే

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 14: దూదూ బసవన్నా.. అదిగో చూడు మన శంకరన్న.. అయ్యగారికి దండం పెట్టు.. చల్లంగా దీవించు.. విజయాలను అందించు.. ఏడాది మొత్తం వారి కుటుంబంలో చిరునవ్వులు చిందించు వరాలను అందించు.. అంటూ గంగిరెద్దుల పండగ సాయన్నలు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇంటి ముందు సందడి చేశారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని దూదూ బసవన్న ఆయన ఇంటి ముందు ప్రదక్షణలు చేసి మేళ తాళాలతో పండగ వాతావరణాన్ని ఇంటి



ముందు పరిచారు. ఎమ్మెల్యే కుటుంబం సకల సంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలంటూ దీవెనలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బసవన్న పై వస్త్రాలు కప్పి పండుగ సాయన్నలకు కానుకలు అందించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కూడా బసవన్న ఆశీస్సులను అందుకున్నారు.

**మన తెలుగు పండుగ సంక్రాంతి..**

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

మన అచ్చ తెలుగు దనాన్ని ఆవిష్కరించే అందమైన పండుగ సంక్రాంతి అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా బసవన్న ఆశీస్సులు పొందిన ఆయన అనంతరం మాట్లాడుతూ నేతలు, కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారుల నుంచి పెద్దవారి వరకు అందరికీ ఆనందాలు పంచే ఈ సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన నేతలు కార్యకర్తలు ఆయనకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు..

# ఉర్సు ఉత్సవం.. మత ఐక్యతా మహోత్సవం..

### జాంగిర్ పీరు దర్గాలో 15వ తేదీ నుంచి ఉర్దూ ఉత్సవాలకు రంగం సిద్ధం..

### సీఎం రేవంత్ సహా ప్రముఖులకు ఆహ్వానం..

### ఉత్సవాలకు ప్రభుత్వం ద్వారా రూ.14.01 లక్షలు విడుదల..

### ఏర్పాట్లు పరిశీలించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 14 : షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలోని మత ఐక్యత క్షేత్రంగా విరాజిల్లే జహంగీర్ పీర్ దర్గాలో ఉర్సు ఉత్సవం మరో సమైక్యత మహోత్సవంగా జరగనుంది. ఈనెల 15వ తేదీ నుంచి జరగనున్న ఉత్సవాలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తయ్యాయి. బుధవారం ఏర్పాట్లను మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఇక్కడ కార్యక్రమాల నిర్వహణ నిమిత్తం ప్రభుత్వం ద్వారా రు. 14.1 లక్షలు మంజూరు చేశారు. ఈనెల 15వ తేదీ గురువారం రోజున ప్రారంభమయ్యే ఈ ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు 25 రజ్జబ్ మురుజ్జబ్1447 హిజ్రి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సాయంత్రం 4.45 కు విందు కార్యక్రమం, అనంతరం



నాతియా ముషాయిరా, ఇషా నమాజ్, అనంతరం కవాలి కార్యక్రమాలు ఉంటాయి. ఇక 16వ తేదీన 26 రజ్జబ్ ఉల్ మురజ్జబ్, జైసా ఫైజాన్ ఔలియా, ఇషా నమాజ్ అనంతరం కవాలి కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇక చివరి రోజు అయిన 17వ తేదీన ఖత్మే ఖురాన్ కార్యక్రమం ఉంటుంది. ఫజర్ నమాజ్ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తారు.

**ప్రముఖులకు ఆహ్వానం..**

ఈ సందర్భంగా చివరి రోజున జరిగే కార్యక్రమాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు, ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రి శ్రీధర్ బాబు, అజహారుద్దీన్, ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లతోపాటు ప్రముఖులను



ఆహ్వానించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ మాట్లాడుతూ పవిత్రమైన దర్గాలో ఇలాంటి కార్యక్రమాలు భక్తులకు ఎంతో అనుభూతిని ఇస్తాయని అన్నారు. ఈ ఏడాది కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిందని అన్నారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. దర్గా వద్ద 14 లక్షల రూపాయల నిధులతో ఉర్సు ఉత్సవాల పనులు చేపట్టామని వారికేడ్లు విద్యుత్ దీపాలు రోడ్లు రక్షణకు సంబంధించిన కంచెలు చెరువు వద్ద ఏర్పాటు చేసినట్లు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ మీడియాకు తెలిపారు.

## ముల్లూరు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా

# ముల్లూరు గ్రామంలో ఆటల పోటీలు..



కూనవరం:- జనవరి 14:( నేటి శుభోదయం): మండలంలో ముల్లూరు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముల్లూరు గ్రామంలో బుధవారం సర్పంచ్ వెంకమ్మ ఆధ్వరంలో ఆటల పోటీలు జరుగుతున్నాయి ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు కూనవరం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రామకృష్ణ విచ్చేసి ఆటలు పోటీలు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభోత్సవం చేయడం జరిగింది ఎస్ఐ, రామకృష్ణ, మేకల నాగేశ్వరరావు మాట్లాడుతూ యువత.చెడు అలవాటులకు బానిస అవకుండా ఉండాలని యువత చదువులోని ఆటల్లోనే ఎక్కువ ప్రిఫరెన్స్ ఇవ్వాలని మద్యానికి బానిసవ్వకుండా ఉండాలని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో సోమక సత్యనారాయణ తంగల కన్నారావు కట్నం వెంకటరామయ్య గంపల రాజు మేకల విజయ్ చిందిరాల రవి తుంగల చందు బర్ల రాకేష్ ధారాజు సేలం కన్నయ్య సేలం బ్రహ్మయ్య వెంకయ్య సేలం వంశీ సేలం పిచ్చయ్య తుంగల శ్రీను తుంగల సత్యనారాయణ సోమక లక్ష్మణ్ పైద భద్రయ్య ఇందిరాల సత్యనారాయణ శ్యామల విష్ణు మాడె ఇస్సాకు మాడే వెంకన్న బాబు సోడే వెంకటేష్ సోడే నాగేశ్వరావు సేలం సుబ్బారావు సేలం బ్రహ్మయ్య సార్ లంక గోపి విజయ్ కట్ట ప్రభాకర్ సేలం సత్యం చిందిరం



సాయినాథ్ సింధరం సత్యనారాయణ సిరసాని శంకర్రావు తాళ్లూరి సత్యనారాయణ పొన్నాల శ్రీను కార్యక్రమంలో గ్రామస్తులు పెద్దలు యూత్ మహిళలు తదితరులు పాల్గొనడం జరిగింది

## ఈ నెల 19న నిరసన కార్యక్రమంలో కార్మిక కర్షకులు పాల్గొనాలి

### వీ బి జి రామ్ జీ పథకాన్ని రద్దు చెయ్యాలి

### వ్య.కా.స. జిల్లా కార్యదర్శి బూడిద గణేష్



మంథని రూరల్, జనవరి-14, నేటిశుభోదయ: మంథని మండలం లక్కేపూర్ గ్రామంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శబూడిద గణేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గాంధీ పేరుతో ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని రద్దుచేసి వి బి జి రాంజీ పథకాన్ని తీసుకువచ్చిందని ఈ పథకం అమలయితే గ్రామీణ ప్రాంతంలో పేదలు పని హక్కును కోల్పోతారని అన్నారు ఈ పథకానికి నిధులు తగ్గించి పనులను కాంట్రాక్టర్లకు అప్పజెప్పి కూలీలతో కాకుండా యంత్రాల ద్వారా పనిచేస్తారని అన్నారు దీనివల్ల వ్యవసాయ కార్మికులకు పని దొరకని పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతంలో ఉపాధి లేకుండా చేస్తున్న ఈ పథకాన్ని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

## శ్రీపాద కాలనీలో ముగ్గుల పోటీలలో గెలుపొందిన
# విజేతలకు బహుమతులు ప్రధానం

### మాజీ జెడ్పిటిసి మూల సరోజన- పురుషోత్తం రెడ్డి
### మాజీ ఎంపీటీసీ సర్పంచ్ ఓడ్నాల ప్రవళిక - శ్రీనివాస్ దంపతులు



మంథని, జనవరి -14, నేటిశుభోదయ: మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మంథని మున్సిపల్ పరిధిలోని 1 వ వార్డ్ శ్రీపాద కాలనీలోని మహిళలకు బెజ్జంకి డిగంబర్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ పోటీలలో 25 మంది మహిళలు పాల్గొని వివిధ రకాల రంగవల్లులతో అలరించడం జరిగింది.ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ జెడ్పిటిసి మూల సరోజన - పురుషోత్తం రెడ్డి, మాజీ ఎంపీటీసీ సర్పంచ్ ఓడ్నాల ప్రవళిక - శ్రీనివాస్ దంపతుల చేతుల మీదుగా ప్రథమ బహుమతి కొమురోజు సరిత, ద్వితీయ బహుమతి చేమంతుల శ్రీవాణి, తృతీయ బహుమతి ఎస్ మనస్వి లకు బహుమతులు ప్రధానం చేశారు. పోటీలలో పాల్గొన్న మహిళలందరికీ కన్సోలేషన్ బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ సంక్రాంతి అంటేనే ముగ్గులతో మన ముంగిల్లు కళకళలాడుతాయని ప్రతి ఒక్కరు కూడా రంగురంగుల ముగ్గులు ఇంటి ముందట చిన్నాపెద్దా తేడా లేకుండా వేస్తారని అన్నారు .పాల్గొన్న మహిళలందరికీ భోగి, సంక్రాంతి , కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు.గెలుపొందిన విజేతలను అభినందించారు.

## మణికొండ హుడా కాలనీ సర్దార్ పటేల్ పార్క్ వద్ద వయోవృద్ధులు,నవ సేవా సంకల్ప సభ్యులు,సర్దార్ పటేల్ పార్క్ వాక్ మేట్స్ భోగి మంట వేసి సంబరాలు



రాజేంద్ర నగర్,జనవరి14(నేటి శుభోదయ):భోగి పండుగను పురస్కరించుకొని మణికొండ హుడా కాలనీ సర్దార్ పటేల్ పార్క్ వద్ద వయోవృద్ధులు,నవ సేవా సంకల్ప సభ్యులు,సర్దార్ పటేల్ పార్క్ వాక్ మేట్స్ భోగి మంట వేసి సంబరాలు జరుపుకున్నారు.భోగ భాగ్యాలతో విశ్వ శాంతి,మానవతావాదం,పర్యావరణ పరిరక్షణ వర్ధిల్లడానికి,సకల జనులు సర్వమత సౌభ్రాతృత్వంతో జీవించడానికి,చెడును పారద్రోలడానికి,రైతులు సుభిక్షంగా,మహిళలు సుఖ సంతోషాలతో ఉండాలని,విద్యార్థులకు అఖండ విద్య ప్రాప్తించాలని ఆశీస్సులు,దీవెనలు అందించాలని సూర్య భగవానుడిని ప్రార్థించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వయోవృద్ధులు తిప్పరాజు రమేష్ బాబు,రామానుజం,మల్లేశ్,శంకర్ రావు,సుదర్శన్ రెడ్డి,నవసేవా సంకల్ప సభ్యులు మణి,అజార్,మహేష్,సర్దార్ పటేల్ పార్క్ వాక్ మేట్స్ సభ్యులు రేణికుంట భాస్కర్,సుధా రామకృష్ణ,ఇక్బాల్,విష్ణు,కృష్ణ మోహన్ గౌడ్,నర్సింగ్ రావు,వెంకటేష్,ఎంప్లాయీస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు పెంటా రెడ్డి,ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలు ఇచ్చి దొంగతనానికి పాల్పడిన
# ముఠా గుట్టురట్టు చేసిన పోలీసులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయ కుమార్ జనవరి 14 నేటి శుభోదయ: నిజామాబాద్ ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ సతీష్ కుమార్,ఎస్సై ఉదయ్ కుమార్,ఎస్సై సందీప్ కుమార్ లు తెలిపిన వివరాల ప్రకారం శ్రీనివాస్ ఇచ్చినటువంటి దరఖాస్తు మేరకు పరిశోధన ప్రారంభించగా శ్రీనివాస్ కి రైస్ వ్యాపారం గురించి మాయ మాటలు చెప్పి,వంశీ ఇంటర్నేషనల్ హెూటల్ లో తాగే బీరులో మత్తు గోలీలు కలిపి తాగిపించి అతని వద్ద నుండి రెండు బంగారు ఉంగరాలు,గోల్డ్ చైన్,కొంత నగదును దోచుకెళ్లారు,ఈ విషయంపై Cr. NO: 458/2025 నందు కేసు నమోదు చేసి,లోతుగా దర్యాప్తు చేసి నిందితులైన బాత ప్రసాదం,నర్సింగారావు,రుద్రా యాదవ్ లను పట్టుకొని విచారించగా వారు ఇట్టి కేసులో నేరం ఒప్పుకున్నందున వారి నుండి కొంత నగదును,సెల్ ఫోన్లను స్వాదినపరచుకోవడం జరిగింది.నిందితులు తాము దొంగిలించినటువంటి సొమ్మును హైదరాబాద్ కు చెందిన శ్రీనివాస్ గుప్తా వద్ద తాకట్టు పెట్టినారని కూడా ఒప్పుకోవడం జరిగింది.గతంలో కూడా నేరస్తులు ఆంధ్ర ప్రదేశ్,తెలంగాణ రాష్ట్రలలో పలు నేరాలకు పాల్పడినట్లు విచారణలో తేలింది.కావున ప్రజలకు తెలియజేయడం ఏమనగా ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు ఏదైనా వ్యాపారం గురించి మాయమాటలు చెప్పి నమ్మించి వారు ఇచ్చేటటువంటి డ్రింకులను తాగకుండా,తినుబండరాలు తినకుండా తమ యొక్క సొమ్ము పోగొట్టుకోకుండా ఉండాలని పోలీసులు జాగ్రత్తలు చెప్పారు.ఇ కేసులో చాకచక్యంగా పని చేసిన పోలీస్ కానిస్టేబుల్లు శేఖర్,రమేష్,నగేష్,ఏఎస్ఐ రవీందర్,సిబ్బందిని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అభినందించారు.

# సిఐటియు ఆధ్వర్యంలో నిరసన



నేటి శుభోదయ - వెలగోడు న్యూస్: వెలుగోడు మండలంలో సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ఉపాధి హామీ చట్టాన్ని ధ్వంసం చేసి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన విబిజీ రామ్ జి జీవో చట్టాలను ను రద్దు చేయాలని భోగిమంటలలో పత్రాలను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి నాగమోహన్, వెంకటయ్య, ఖాదర్ వలి, కరిముల్లా, దేవరాజు,రహంతుల్లా, భాష, మోదిన్, కృష్ణ, నూరుల్లా, శివ,మూర్తు జావలి, రవి తదితరులు పాల్గొన్నారు

## బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తా...
### అధ్యక్షులు ను సన్మానిస్తున్న నాయకులు.



నేటి శుభోదయ- వెలుగోడు: నంద్యాల న్యూస్: సంఘము లో ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి, అందరి సమస్యలను పరిష్కరిస్తానని జిల్లా అధ్యక్షులు గా ఎన్నికైన దర్గయ్య మాదిగ అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ శ్రీశైలం నియోజకవర్గం ను ప్రత్యేకంగా గుర్తించి మా సహా నాయకుడు భాషాపోగుల దరగయ్య మాదిగ ను ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షునిగా ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఇందుకు సహకరించిన ఎం ఆర్ పి ఎస్ జాతీయ అధ్యక్షులు నంద్యాల జిల్లా ఇంచార్జి డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు వై కే విశ్వనాథ్ మాదిగ , శ్రీశైల నియోజక వర్గ జాతీయ నాయకులు చిలుక రాబిన్ సన్ మాదిగ, జాతీయ అధికార ప్రతినిధి గుండాల ఈశ్వరయ్య మాదిగ కు జిల్లా ముఖ్య నాయకత్వానికి మా నియోజక వర్గంలో ఉన్న ముఖ్య నాయకులకు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ సందర్భంగా దర్గయ్య ను సన్మానించడం జరిగింది. అందరినీ కలుపుకొని జిల్లా లో ఉండే అందరితో ఐక్యతగా ఉండి, ముందుకు కొనసాగాలని, అందరి మన్ననలు పొందాలని జిల్లా ఉపాధ్యక్షులు నాగశేషులు తెలిపారు. ఈ కార్యక్రమములో సీనియర్ నాయకులు వెంకటరమణ , మండల గౌరవ అధ్యక్షులు మల్లయ్య, వెలుగోడు గౌరవ అధ్యక్షుడు రామచంద్ర , మండల అధ్యక్షులు నవీన్ , తదితరులు పాల్గొన్నారు,

# ప్రజాస్వామ్యంపై అధికారుల ఆటలు

## ఓటర్ లిస్టుల గందరగోళంతో ఎన్నికల వ్యవస్థకే మచ్చ
## ఫిర్యాదులను చెత్త బుట్టలో పడేసిన గజ్వేల్ మున్సిపల్ అధికారులు




గజ్వేల్ నియోజకవర్గం 14 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేసే రీతిలో అధికారులు తయారు చేసిన ఓటర్ లిస్టులు తీవ్ర వివాదాస్పదంగా మారాయి. ఒకే ఇంటిలో నివసించే కుటుంబ సభ్యుల ఓట్లను వేర్వేరు వార్డులకు చీల్చి, భార్యభర్తలు, పిల్లలను విడదీసి నమోదు చేయడం ద్వారా ప్రజాస్వామ్యపు మౌలిక హక్కులకే



గజ్వేల్ మున్సిపల్ అధికారులు ముప్పు తెచ్చారని బీజేపీ పట్టణ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, బిజెపి నాయకులు టెలికాం బోర్డు మెంబర్ కమ్మరి శ్రీనివాస్ లు మాట్లాడుతూ తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఈ ఘోర తప్పిదాలను సరిచేయాలని పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోకపోవడమే కాకుండా, ప్రజాప్రతినిధులు ఇచ్చిన ఫిర్యాదులను చెత్త బుట్టలో వేసిన దృశ్యాలను సాక్ష్యాలతో తాము సేకరించామని బీజేపీ నేతలు తెలిపారు. ఇది కేవలం నిర్లక్ష్యం కాదని, ఎన్నికల వ్యవస్థను దెబ్బతీసే నిరంకుశ ధోరణికి నిదర్శనమని వారు మండిపడ్డారు. ఓటర్ లిస్టు సవరణ పేరుతో ప్రజలను మోసం చేస్తూ, ఇష్టారాజ్యంగా జాబితాలను రూపొందించడం ద్వారా ఎవరి ఆదేశాలతో ఈ గందరగోళం సృష్టించారన్న అనుమానాలు వెల్లువెత్తుతున్నాయని బీజేపీ ఆరోపించింది. ప్రజల ఓటు హక్కును తుంగలో తొక్కేలా వ్యవహరించడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. ఇప్పటికైనాఅధికారులు తప్పులతడకలతో రూపొందించిన ఓటర్ లిస్టును తక్షణమే రద్దు చేసి, పూర్తిస్థాయి సవరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే వార్డులో ఉండేలా పారదర్శక ప్రక్రియను అమలు చేయాలని కోరారు. లేకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయించి, రానున్న మున్సిపల్ ఎన్నికలను అడ్డుకుంటామని బీజేపీ నేతలు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్వీర్యం చేసే ఈ అధికారుల ధోరణికి వ్యతిరేకంగా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని, గజ్వేల్ ప్రజలు ఈ అన్యాయాన్ని సహించబోరని బీజేపీ నాయకత్వం హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఎల్లు రామ్ రెడ్డి, కుడిక్యాల రాములు , పేర్ల శ్రీనివాస్, గజ్వేల్ మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్, సుభాష్ చంద్రబోస్, రామచంద్ర చారి, చెప్యాల వెంకట్ రెడ్డి, నాయిని సందీప్ కుమార్, మడుగురి నరసింహ ముదిరాజ్, వడ్డేపల్లి ప్రసాద్, కాశమైన సందీప్, బారు అరవింద్, నాగు ముదిరాజ్, మంద వెంకట్, దువ్వల రాజు యాదవ్, హరి కుమార్ భాస్కర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, పోకల ప్రభాకర్, కర్ణకర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, అరుణ్ యాదవ్, రామకృష్ణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెయజేసిన తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



నేటి శుభోదయ వికారాబాద్ 14 జనవరి : తెలంగాణ శాసనసభ స్పీకర్ మరియు వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ వికారాబాద్ నియోజకవర్గ ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగి, సంక్రాంతి, కనుమల పర్వదినాల్లో ప్రతి ఒక్కరూ సాంప్రదాయ రీతిలో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ ముఖ్యంగా రైతులకు సంబంధించినదిగా పేర్కొంటూ, వానాకాలం పంటలు ఇంటికి చేరిన సమయంలో జరుపుకునే ఈ పండుగలో వ్యవసాయ సంస్కృతి ప్రతిబింబిస్తుందని అన్నారు. భోగి మంటలు, గాలి పటాలు, సకినాల పిండివంటలతో గ్రామీణ ప్రాంతాలు పండుగ శోభను సంతరించుకుంటాయని చెప్పారు. ఇలాంటి పండుగలు కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని, సాంప్రదాయ విలువలను నిలబెట్టాలనే సందేశం అందించారు. ప్రజలందరికీ ఈ పండుగ సంతోషం, శాంతి, సంపదను తీసుకురావాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు.

## డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు
### కాచారం రేణుక ఎల్లమ్మ ఆలయంలో ధనుర్మాస ముగింపు వేడుకలు





గజ్వేల్ నియోజకవర్గం 14 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : కైలాసపురం కాచారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో మంగళవారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు ధనుర్మాస ముగింపు వేడుకలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు మహా అన్న ప్రసాదం అందజేశారు ఈ సందర్భంగా డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ అందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని దైవ నామస్మరణతోనే మానవ జీవితానికి ముక్తి కలుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారుకీర్తిశేషులు బాసెట్టి కృష్ణమూర్తి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం జరుపబడింది వారి ధర్మపత్ని భాశెట్టి భాగ్యలక్ష్మి వారి పెద్ద కుమారుడు భాషట్టి శ్రీకాంత్ కవిత శ్రీధర్ రమ్య ప్రముఖ వ్యాపారవేత్తలు గజ్వేల్ భాశెట్టి సాయికుమార్ స్రవంతి సాఫ్ట్వేర్ హైదరాబాదు వారి కొడుకులు కోడలు ప్రత్యేక ప్రజలకు పాల్గొన్న సందర్భంగా వారికి ఘనంగా తీర్థప్రసాద్ అందజేసి సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో వాసవి కన్యకా పరమేశ్వరిదేవి, రేణుకా మాత ఎల్లమ్మ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# నూతన సర్పంచ్ లకు ఘన సన్మానం





గజ్వేల్ నియోజకవర్గం 14 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని ఇటీవల గెలుపొందిన నూతన సర్పంచ్ లను వెల్ నెస్ హాస్పిటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానిస్తూ దేవుని ప్రతిమ గల ఫోటో ఫ్రేమ్ లను బహుమతులుగా అందజేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ యజమాన్యం వారు మాట్లాడుతూ గెలుపొందిన సర్పంచులకు అభినందనలు తెలుపుతూ, ఆయా గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై పోరాటం చేసి ప్రజల్లో మంచి పేరు సంపాదించుకోవాలని కోరారు. ప్రభుత్వం నుండి నిధులు తెచ్చి గ్రామాలను అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైస్ ప్రెసిడెంట్ టిఆర్ రెడ్డి, మేనేజర్ శ్రీకాంత్ పటేల్ సిబ్బంది నూతన సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## కేబుల్ వైర్ దొంగిలించిన దొంగల అరెస్ట్



యాడికి జనవరి 14 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: మండలంలో గత కొన్ని రోజుల నుంచి రాయలచెరువు, పెద్ద పేట, మరియు చందన గ్రామాలకు సంబంధించిన రైతుల యొక్క పొలాలలో ఉన్న బోరు బావులకు సంబంధించిన 4కేవీ, 6కేవీ వైర్లను రాత్రుల యందు గుర్తు తెలియని వ్యక్తులు కట్ చేసి రైతులకు తీవ్ర నష్టం కలుగజేస్తున్నారని విషయమై, మంగళవారం అనగా 13 వ తేదీ గణపర్తి గోపాల్ సన్ ఆఫ్ రామకృష్ణయ్య రాయలచెరువు గ్రామం యొక్క వాస్తవ్యుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది. తాడిపత్రి సబ్ డివిజనల్ అధికారి ఏ ఎస్ పి రోహిత్ కుమార్ చౌదరి యొక్క ఆధ్వర్యంలో దర్యాప్తులో భాగంగా బుధవారం అనగా 14 వ తేదీ ఉదయం 8.00 గంటలకు ఇనస్పెక్టర్ అర్. శ్రీనివాసులు కి రాబడిన సమాచారం మేరకు రాయలచెరువు గ్రామంలో ఉన్న గుజిరి వ్యాపారి వద్ద కొంతమంది వ్యక్తులు వైరును, మరియు కాల్చిన వైరు యొక్క కాపర్ అమ్ముచుండగా ఖచ్చితమైన సమాచారం మేరకు వారిని పట్టుకుని విచారించి వారి వద్ద నుండి సుమారు 500 మీటర్లు 6కేవీ వైరును మరియు 30 కేజీల కాల్చబడిన కాపరువైరును స్వాధీనంలో చేసుకొని ఈ దొంగతనం కు పాల్పడిన 1). పసుపులేటి రమేష్, 2). నగిరి చెన్నమ నాయుడు, 3). నూతన కమలాకర్, 4). మిడుతూరి మౌలాలి అను వ్యక్తులను అరెస్టు చేయడం జరిగిందని సీఐ ఆర్ శ్రీనివాసులు తెలియజేశారు. ఈ అరెస్టు కార్యక్రమంలో యాడికి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది..

# దేదీప్యమాన భోగి మంటలు.
### తెలుగు ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలి:ఎస్ వెంకటేష్.



రాజేంద్రనగర్,జనవరి14 (నేటి శుభోదయ):తెలుగు వారందరికీ శుభాకాంక్షలు మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మైలార్దేవపల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మాట్లాడుతూ..రాష్ట్ర ప్రజలకు,ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ హృదయపూర్వక



సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వెంకటేష్ కుటుంబ సభ్యులతో భోగి సంక్రాంతి సంబరాల్లో పాల్గొని ప్రజలకు వారి సందేశం తెలియజేశారు.మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, సొంత గ్రామాల పట్ల మనకున్న మమకారాన్ని ప్రతిబింబించే గొప్ప పండుగ సంక్రాంతి అని ఆయన పేర్కొన్నారు.తెలుగు జాతి ఐక్యతను, కుటుంబ బంధాలను మరింత బలపరిచే పండుగ ఇదని తెలిపారు.భోగి మంటలతో గ్రామీణ ప్రాంతాల్లో పండుగ శోభ..భోగి మంటలు, రంగవల్లులు,హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు,గాలి పటాల సందళ్ళు,పైరు పచ్చల కళకళలతో గ్రామీణ ప్రాంతాలు సంక్రాంతి శోభతో కళకళలాడుతున్నాయని వెంకటేష్ తెలిపారు.ఆశావహ ఆలోచనలు సాకారం కావాలి.. దేదీప్యమానంగా వెలిగే భోగి మంటలు ప్రజలందరికీ కొత్త వెలుగులు,కొత్త ఆశలు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నానని ఆయన అన్నారు.ఆశావహ దృక్పథంతో సాగే ప్రతి ఒక్కరి ఆలోచనలు సాకారం కావాలని, ప్రతి ఇంటా సుఖశాంతులు వెల్లివిరియాలని కోరారు.భోగభాగ్యాలతో తులతూగే ప్రతి కుటుంబం.. భోగి,సంక్రాంతి,కనుమ పండుగలను రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఆనందోత్సాహాలతో, ఐకమత్యంతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ప్రతి కుటుంబం భోగభాగ్యాలతో తులతూగుతూ,ఆరోగ్యం, ఆనందాలతో జీవించాలని,ఈ సంక్రాంతి పర్వదినం రాష్ట్ర ప్రజల జీవితాల్లో సుభిక్షం, శాంతి, సమృద్ధిని నింపాలని ఆయన ప్రార్థించారు.

## చైనా మాంజా అమ్ముతున్న వ్యక్తులపై
# హత్యాయత్నం కేసు నమోదు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 14 నేటి శుభోదయ: ఆర్మూర్ లో బుధవారం ప్రభుత్వం నిషేధించిన చైనీస్ మాంజ అమ్ముతున్నరన్నా సమాచారం మేరకు పోలీసులు సాయి కృష్ణ షాపును తనిఖీ చేయగా అట్టి షాపులో 19 చైనా మాంజా బండిల్స్ దొరికినవి.19 చైనా మాంజా బాండిల్స్ లను జప్తు చేసుకొని,షాప్ యజమాని నారాయణ,రవిలను అదుపులోకి తీసుకొని విచారించగా అతను నిజామాబాద్ లో హెూల్సేల్ గా అమ్ముతున్న జహీర్ ఖాన్ అనే వ్యక్తి నుండి కొని తెచ్చినట్లు చెప్పడం జరిగింది.వీరి ముగ్గురిపై క్రిమినల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆర్మూర్ టౌన్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ తెలిపారు.పట్టుకున్న 19 బెన్డల్స్ చైనా మాంజా విలువ సుమారు 18 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు.ఎవరైనా చైనా మాంజా అమ్మితే అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొబడతాయని ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ తెలిపారు.

## నూతన ఒరవడితో సంచలనం సృష్టిస్తున్న నేటి శుభోదయ దినపత్రిక

### నేటి శుభోదయ దినపత్రిక క్యాలెండర్ను ఆవిష్కరించిన ముత్తారం ఎస్సై రవికుమార్



ముత్తారం:నేటి శుభోదయ-14: తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తూ,నూతన ఒరవడితో ముందుకు సాగుతున్న నేటి శుభోదయ దినపత్రిక క్యాలెండరు ను ముత్తారం మండల స్థానిక ఎస్సై రవికుమార్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్తాపత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదల పనిచేస్తున్నాయన్నారు.ప్రభుత్వ కార్యక్రమాలను సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ,ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి పరిష్కార దిశగా నేటి శుభోదయ దినపత్రిక అద్భుతంగా పనిచేస్తుంది అన్నారు. ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తున్న నేటి శుభోదయ దినపత్రిక యాజమాన్యానికి, మండల ప్రతినిధి తిరునహరి రాజుకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నేటి శుభోదయ దినపత్రిక ప్రతినిధి తిరునహరి రాజ,ఏఎస్ఐ చంద్రమౌళి,పోతారం గ్రామ సర్పంచ్ ఊట్ల చరణ్,హెూంగార్డ్ గోపాల్,శ్రీశైలం,సదాశివ పాల్గొన్నారు.

### శ్రీ సుందరవల్లి రాజ్యలక్ష్మి సమేత శ్రీ క్షీర భావన్నారాయణ స్వామి వారి దేవాలయం దగ్గర భోగి సందర్భంగా భోగి మంట వెలిగించి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సిరి సంపదలతో తులతూగుతూ ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు



బాపట్ల నేటి శుభోదయ జనవరి 14 :ఈ సందర్భంగా బాపట్ల శాసనసభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ:- తెలుగు ప్రజలందరికీ భోగి పండుగ శుభాకాంక్షలు. సంక్రాంతికి ముందు రోజు జరుపుకునే వేడుక భోగి. ఈ భోగి భోగభాగ్యాలతో పాటు మీ జీవితంలో కొత్త వెలుగులు నింపాలని కోరుకుంటున్నాను. శీతాకాలపు చల్లటి గాలులను చీల్చుతూ వెలిగించే భోగి మంటలు మీ జీవితంలో సరికొత్త కాంతులు తీసుకురావాలి. భోగిమంటల్లో ఏవిధంగా పాతదనం కాలిపోయిందో.. మీ జీవితంలో కూడా ఆటంకాలన్నీ తొలగిపోయి సకల శుభాలు జరగాలి. మీరు తలపెట్టిన ప్రతి పనిలో విజయం సాధించాలని కోరుకుంటూ..అందరికీ భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## గోదాదేవి కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఈరవత్రి రాజశేఖర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 14 నేటి శుభోదయ: ఆర్మూర్ రాంనగర్ లోని శ్రీ రామాలయం లో బుధవారం శ్రీ గోదాదేవి కళ్యాణోత్సవం నేత్రపర్వంగా నిర్వహించారు.ఈ మహెూత్సవంలో ఈ.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ పాల్గొన్నారు.స్వామివారి దయతో ప్రజలందరూ బాగుండాలని కోరుకున్నాను అన్నారు.అన్నదాన కార్యక్రమానికి తన వంతు సహాయాన్ని చేశామన్నారు.ముందుగా ఆయన శ్రీరామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయా కమిటీ అధ్యక్షుడు కొక్కుల లింగం ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ ను సన్మానించారు.16వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ సుంకరి రంగన్న,ఆలయ కమిటీ సభ్యులు,ఈ.ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు రాంప్రసాద్,నూకల శేఖర్,కొండి రామచందర్,టైలర్ వినోద్,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## దేదీప్యమాన భోగి మంటలు

### తెలుగు ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలి:రాముడు యాదవ్.



రాజేంద్రనగర్,జనవరి14 (నేటి శుభోదయ):తెలుగు వారందరికీ శుభాకాంక్షలు మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ సర్కిల్ బండ్లగూడ జాగిర్ బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి రాముడు యాదవ్ భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మాట్లాడుతూ..రాష్ట్ర ప్రజలకు,ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రాముడు యాదవ్ కుటుంబ సభ్యులతో భోగి సంక్రాంతి సంబరాల్లో పాల్గొని ప్రజలకు వారి సందేశం తెలియజేశారు.మన సంస్కృతి,సంప్రదాయాలు,ఆచార వ్యవహారాలు,సొంత గ్రామాల పట్ల మనకున్న మమకారాన్ని ప్రతిబింబించే గొప్ప పండుగ సంక్రాంతి అని ఆయన పేర్కొన్నారు.తెలుగు జాతి ఐక్యతను,కుటుంబ బంధాలను మరింత బలపరిచే పండుగ ఇదని తెలిపారు.భోగి మంటలతో గ్రామీణ ప్రాంతాల్లో పండుగ శోభ..భోగి మంటలు,రంగవల్లులు,హరిదాసుల కీర్తనలు,గంగిరెద్దుల ఆటలు,గాలి పటాల సందళ్ళు,పైరు పచ్చల కళకళలతో గ్రామీణ ప్రాంతాలు సంక్రాంతి శోభతో కళకళలాడుతున్నాయని రాముడు యాదవ్ తెలిపారు.ఆశావహ ఆలోచనలు సాకారం కావాలి..దేదీప్యమానంగా వెలిగే భోగి మంటలు ప్రజలందరికీ కొత్త వెలుగులు,కొత్త ఆశలు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నానని ఆయన అన్నారు.ఆశావహ దృక్పథంతో సాగే ప్రతి ఒక్కరి ఆలోచనలు సాకారం కావాలని,ప్రతి ఇంటా సుఖశాంతులు వెల్లివిరియాలని కోరారు.భోగభాగ్యాలతో తులతూగే ప్రతి కుటుంబం..భోగి,సంక్రాంతి,కనుమ పండుగలను రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఆనందోత్సాహాలతో,ఐకమత్యంతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ప్రతి కుటుంబం భోగభాగ్యాలతో తులతూగుతూ,ఆరోగ్యం,ఆనందాలతో జీవించాలని,ఈ సంక్రాంతి పర్వదినం రాష్ట్ర ప్రజల జీవితాల్లో సుభిక్షం,శాంతి,సమృద్ధిని నింపాలని ఆయన ప్రార్థించారు.

# సమస్యలపై పోరాటం వాటి పరిష్కారమే సిపిఐ ధ్యేయం

### వందేళ్ల స్ఫూర్తితో బలమైన ఉద్యమాలు

### సిపిఐ శత వసంత ఉత్సవ ముగింపు సభను జయప్రథం చేయండి

### ఖమ్మంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ

### మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు



కొత్తగూడెం, నేటి శుభోదయ ::: సిపిఐ శత వసంతాల సాక్షిగా సమస్యలపై పోరాటం, వాటి పరిష్కారమే ధ్యేయంగా మరో వందేళ్లు కూడా ముందుకు సాగుదామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం కార్పోరేషన్ కార్యదర్శులు, పట్టణ కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులు, మాజీ కౌన్సిలర్ల అత్యవసర సమావేశం స్థానిక శేషగిరి భవన్, సిపిఐ కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ దేశ స్వతంత్రానికంటే ముందే భారత గడ్డపై ఆవిర్భవించిన సిపిఐ వందేళ్లు పూర్తి చేసుకుందన్నారు. బ్రిటీష్ బానిస సంకెళ్ల నుండి దేశాన్ని విముక్తి చేసేందుకు సిపిఐ రాజీలేని పోరాటం చేసిందని, ఈ మహా సంగ్రామంలో ఎందరో కమ్యూనిస్టు యువకిశోరాలు రక్త తర్పణం చేశారని చెప్పారు. భూమి కోసం భుక్తి కోసం నిరంకుశ నిజాంను గద్దెదింపేందుకు జరిగిన మహోత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నరవేల మంది ప్రాణ త్యాగాలు చేశారని, వేలాది గ్రామాలు విముక్తి పొందగా, పది వేల ఎకరాల భూమిని పంచిన చరిత్ర సిపిఐకు ఉందని, అదే విధంగా తెలంగాణ మలిదశ పోరాటంలో సిపిఐ పెద్దన్న పాత్ర పోషించిందన్నారు. నాటి నుండి నేటి వరకు అదే పోరాట పటిమతో సిపిఐ వందేళ్లుగా ముందుకు సాగుతోందని, రానున్న శత వసంతం కూడా ప్రజలు, కార్మికులు, కర్షకులు, రైతులు, వ్యవసాయ కూలీలు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ఉత్తేజ పూరితంగా ముందడుగు వేద్దామన్నారు. దేశంలో అధికారాన్ని అనుభవిస్తున్న బిజేపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి కషాయికరణ వైపు వేగంగా అడుగులేస్తోందని, హిందుత్వ ఎజెండాతో ముందుకు సాగుతూ మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గడుపుకుంటోందన్నారు. మోడి సర్కార్ నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తోందని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకు కట్టబెడుతూ దేశ సంపదను కారు చౌకగా అదానీ, అంబానీ లాంటి కార్పోరేట్ దారుల చేతుల్లో పెడుతూ దేశాన్ని పేదరికం వైపుకు పరుగులు తీయిస్తోందన్నారు. సింగరేణిని ప్రైవేటీ కరణ చేసేందుకు చూస్తోందని, బొగ్గు బ్లాకులను ప్రైవేటు సంస్థల చేతుల్లో పెట్టి దశాబ్దాల చరిత్ర గల సింగరేణిని నిర్వీర్యం చేసేందుకు చూస్తోందని మండిపడ్డారు. దేశంలోని సబ్బండ వర్గాల ప్రజానికాన్ని కట్టుబానిసలుగా మార్చేందుకు చూస్తున్న బిజేపి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని, ఇందు కోసం కమ్యూనిస్టులు ఐఖ్యత, వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐఖ్యత అనివార్యమని చెప్పారు. ఈనెల 18న ఉద్యమాల పురిటిగట్ట ఖమ్మం కేంద్రంగా సిపిఐ శత వంసత ఉత్సవాల ముగింపు సభ ఐదు లక్షల మందితో వైభవంగా జరగనుందని, 40 దేశాల నుండి కమ్యూనిస్టు ప్రతినిధులు తరలి వస్తున్నారని చెప్పారు. కమ్యూనిస్టులకు పస తగ్గిందంటూ నోళ్లు పారేసుకుంటున్న వారికి కనీవినీ ఎరుగని రీతిలో జరిగే ఈ శత వసంత సభ కనువిప్పు కానుందని, ఈ సభను విజయవంతం చేసేందుకు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. త్వరలో కార్పోరేషన్ ఎన్నికలు జరగనున్నాయని, నూతనంగా ఏర్పాటైన కొత్తగూడెం కార్పోరేషన్కు జరిగే ఎన్నికల్లో సిపిఐ విజయం సాధించేందుకు ఆయా డివిజన్ల కార్యదర్శులు, మాజీ కౌన్సిలర్లు ఇప్పటి నుండే కృషి చేయాలని, ప్రజలతో మమేకమై చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని, గెలుపై లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ ఎన్నికల్లో స్థానిక పరిస్థితులు, స్థితిగతుల = దృష్ట్యా కలిసివచ్చే వారితో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. జిల్లా కార్యవర్గసభ్యులు కంచర్ల జమలయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గెద్దాడు నగేష్, మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణా చారి, బండి నర్సింహా, గుమ్మడెల్లి దుర్గ, పల్లపోతు సాయి కుమార్, పైడిపెల్లి లక్ష్మీ, కైసర్, బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ రంగ వల్లులు ఆడ బిడ్డల కళారూపాలు

### పోటీలో గెలుపు ఓటములు సహజం

### ఎంఎల్ కూనంనేని

### బహుమతులు ప్రధానం చేసిన ఎంఎల్ఏ



కొత్తగూడెం, నేటి శుభోదయ ::: చక్కగా చూడముచ్చటి రంగులతో వేసిన ఈ ముగ్గులు ఆడ బిడ్డల కళారూపాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. స్థానిక శేషగిరి భవన్, సిపిఐ కార్యాలయంలో రోడ్, 7 నెంబర్ బజార్, పంజాబ్ గడ్డ ఏరియాల్లో సిపిఐ ఆధ్వర్యంలో సంక్రాంతిని పురస్కరించుకుని ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలో విజేతలుగా నిలిచిన వారికి కూనంనేని బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఏటా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ముగ్గుల పోటీలు సిపిఐ



ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ముగ్గుల పోటీలో గెలుపు ఓటములు సహజమని, ముగ్గుల వేసిన ప్రతీ ఒక్కరికీ బహుమతులు రావడం సాధ్యం కాదని, ముగ్గులో ఉన్న కళారూపాన్ని, రంగుల అమరిక, పండుగ శోభ ఉట్టి పడేలా వేసిన ముగ్గులను న్యాయ నిర్ణేతలు విజేతలను నిర్ణయిస్తారని చెప్పారు. బహుమతులు సాధించిన వారు మరింత కళాశోభితంగా ముగ్గులు వేసి ప్రతిభకు వదను పెట్టుకోవాలని, బహుమతులు రాని వారు కొత్త మెలుకులు నేర్చుకుని రాబోయే రోజుల్లో బహుమతులు సాధించేందుకు కృషి చేయాలన్నారు. సంక్రాంతి పండుగ రైతులు, రైతు కూలీల పండుగని, శ్రమకి తగిన ఫలితం ఇళ్లకు చేరిన వేళ ఆనందోత్సాహాల నడుమ



చేసుకునే ముచ్చటైన వేడుకని చెప్పారు. మారుతున్న కాలంలో ముగ్గులు వేయడం, కల్లాపులు చల్లడం, ఇల్లు అలకడం వంటివి తగ్గిపోయాయని, ఎక్కడ చూసినా ఫ్లోరింగ్, టైల్స్ కనిపిస్తున్నాయని చెప్పారు. ముగ్గులు వేయడం, అలకడం వంటివి చేయడం ద్వారా శాస్త్రోక్తమైన లాభాలు ఉంటాయని, శరీరంలోని నాడుల కదలికలు జరగడం ద్వారా ఆరోగ్యంగా ఉండేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ఇలాంటి పర్వదినాల సందర్భంగా అయినా ముగ్గులు పోటీల్లో పాల్గొనాలని సూచించారు. ఈ సంక్రాంతి అందరి జీవితాల్లో కొత్త కాంతులు నింపాలని, రాబోయే రోజుల్లో మరింత ఉజ్వల భవిష్యత్తో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సుమారు 300 మంది వరకు పాల్గొన్న ఈ ముగ్గుల పోటీల్లో ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రధానం చేయడంతో పాటు కన్సోలేషన్ బహుమతులు, పోటీలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, న్యాయనిర్ణేతగా మాజీ కౌన్సిలర్ మునిగడప పద్మ, కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, లక్ష్మీ, కైసర్, షాహిన్, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ వినాయక హిల్స్ లో భోగి మంటలు



నేటి శుభోదయ వికారాబాద్ 14 జనవరి : సంక్రాంతి పండుగ సంబరాల లో భాగంగా వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 31వ వార్డు వినాయక హిల్స్లో భోగి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. బుధవారం తెల్లవారుజామునే కాలనీ వాసులందరూ ఏకమై సంప్రదాయబద్ధంగా భోగి మంటలు వేసి పండుగను ప్రారంభించారు. ఈ



వేడుకలలో బీజేపీ నాయకులు బుస శ్రీకాంత్ కాలనీ వాసులతో కలిసి పాల్గొని భోగి మంటల వేసి అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా బుస శ్రీకాంత్ మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన సంక్రాంతి పండుగను అందరూ సుఖసంతోషాలతో జరుపుకోవాలని. పాత ఆలోచనలను, పీడలను భోగి మంటల లో ఆహుతి చేసి, కొత్త కాంతులతో ప్రతి ఒక్కరి జీవితం వెలగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రాము, కాలనీ పెద్దలు మాధవరెడ్డి, పోకల లక్ష్మణ్ ,దర్శన్ గౌడ్, రాఘవేందర్ , గలయ్య, చారి యువకులు సాకేత్ దినేష్ కాలనీ వాసులు చిన్నారులు పాల్గొన్నారు

## అన్ని రాజకీయ పార్టీల నాయకులతో మున్సిపల్ కమిషనర్ సమావేశం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 14 నేటి శుభోదయ: బుధవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో మున్సిపల్ కమిషనర్ దిలిప్ కుమార్ ఆధ్వర్యంలో పోలింగ్ స్టేషన్ల వివరాలు తెలియ చేయటం జరిగింది.ఎన్నికల కమిషన్ నియమ,నిబంధనల ప్రకారం పోలింగ్ స్టేషన్ ల సంఖ్య 488 కి పెంచినట్టు తెలిపారు.ప్రతి బూత్ లో 750 నుండి 770 వరకు ఓటర్లు ఉండేలా ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకే పోలింగ్ కేంద్రాల సంఖ్య పెరిగిందని తెలిపారు.సమావేశంలో వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి,తుది నివేదికను నివేదిస్తామని దిలీప్ కుమార్ తెలిపారు.అడిషనల్ కమిషనర్ రవీంద్ర సాగర్,టౌన్ ప్లానింగ్ అధికారులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## యువత క్రీడలో రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలి..

### రంగాపూర్లో అట్టహాసంగా 'సంక్రాంతి క్రికెట్ ప్రీమియర్ లీగ్ణ ప్రారంభం



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 14: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నందిగామ మండలం రంగాపూర్ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా యువతను ఉత్సాహపరిచేందుకు ఏర్పాటు చేసిన 'సంక్రాంతి క్రికెట్ ప్రీమియర్ లీగ్ణ బుధవారం అట్టహాసంగా ప్రారంభమైంది. గ్రామంలోని క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన ఈ టోర్నమెంట్లో మొత్తం నాలుగు జట్లు తలపడుతున్నాయి. ఈ క్రికెట్ లీగ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ నాయకులు గోవు రవి కుమార్, బసవయ్య, తోట బుచ్చయ్య,తోట అవినాష్, రామచంద్రి, శ్రీరాములు, చందు, ఆవుల ఆంజనేయులు, మరియు శ్రీను మరియు గ్రామ పెద్దలు యువకులు క్రీడాకారులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అతిథులు టాస్ వేసి, బ్యాటింగ్ చేసి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ పండుగ సమయంలో ఇటువంటి క్రీడా పోటీలు నిర్వహించడం వల్ల గ్రామంలో ఐక్యత పెరుగుతుందని, యువతకు మానసిక ఉల్లాసం లభిస్తుందని ఆన్నారు. యువత క్రీడలో రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వారు కోరారు. గ్రామీణ స్థాయిలో యువతలో క్రీడా నైపుణ్యాన్ని గుర్తించి వారిని ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలతో పాటు, యువకులు మరియు క్రీడాకారులు భారీ సంఖ్యలో పాల్గొని టోర్నమెంట్ను జయప్రదం చేశారు. మొదటి మ్యాచ్ చూసేందుకు గ్రామస్థులు తరలిరావడంతో రంగాపూర్ మైదానం సందడిగా మారింది.

## ఎక్లాస్పూర్ ముకాస యూత్ అధ్యక్షుడిగా దండే రాకేష్ పటేల్ నియామకం

### ముకాస మండల అధ్యక్షులు బుద్ధార్థి సత్యనారాయణ పటేల్



మంథని రూరల్, జనవరి-14, నేటిశుభోదయ : మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజీవ్ , జిల్లా అధ్యక్షులు తోగారి సురేష్ ఆదేశాల మేరకు బుధవారం మండల అధ్యక్షుడు బుద్దార్థి సత్యనారాయణ పటేల్ ఆధ్వర్యంలో మంథని మండలంలోని ఎక్లాస్పూర్ మున్నూరు కాపు సంఘం గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడిగా దండే రాకేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాట్లాడుతూ.... మున్నూరు కాపు రైతుల సమస్యలపై, విద్యార్థుల సమస్యలపై, బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడే మన సమస్యలను సాధించుకునేలా ముందుండి క్రమశిక్షణతో పనిచేయాలని నూతనంగా ఎన్నికైన యూత్ కమిటీ అధ్యక్షుడికి దిశ నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొడ్డు రజిత - శ్రీనివాస్, ఈసంపల్లి ప్రసాద్, కాసర్ల శ్రీనివాస్, బాద్రపు శ్రీనివాస్, రావుల స్వామి, బుద్దార్థి లక్ష్మణ్, బండి శంకర్, నరేష్, ఎడ్ల తిరుపతి, రాములు, రాజు, మున్నూరు కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.



Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు



గజ్వేల్ నియోజకవర్గం 14 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : తూప్రాన్ పట్టణానికి చెందిన బిజెపి నాయకులు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి గులాబీ కండువా వేసి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపిన వంటేరు ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తూప్రాన్ పట్టణం నుండి పెద్ద ఎత్తున బిజెపి నుండి యువకులు చేరడాన్ని స్వాగతించారు. గతంలోని కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధికి ఆకర్షితులై చాలామంది ఈరోజు బిజెపి కాంగ్రెస్ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని. తూప్రాన్ మున్సిపాలిటీ లో దాదాపు 200 కోట్ల రూపాయల అభివృద్ధితో కేసీఆర్ తూప్రాన్ మున్సిపాలిటీ యొక్క రూపురేఖలను మార్చారన్నారు, కాంగ్రెస్ రెండు సంవత్సరాల ప్రభుత్వంలో తూప్రాన్, గజ్వేల్ మున్సిపాలిటీలో రోడ్లకు పడిన గుంతలను కూడా పూడ్చలేని పరిస్థితిలో ఉందని ఎద్దేవా చేశారు. బిజెపి నుండి గెలిచిన ఎంపీ రఘునందన్ రావు గజ్వేల్ నియోజకవర్గం ఇచ్చిన నిధులు గుండు సున్నా అని కేవలం మాటలకే పరిమితమని, పార్లమెంట్ ప్రజలకు అందుబాటులో ఉండని వ్యక్తి రఘునందన్ రావు అని అందుకే బిజెపి నుండి చాలామంది బిఆర్ఎస్ లోకి వస్తున్నారని పేర్కొన్నారు. బిజెపి ఎంపీ కి మాటలు తప్ప చేతలు అభివృద్ధి చేయడం చేతకాదాని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో గజ్వేల్, తూప్రాన్ మున్సిపాలిటీలో వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి సంక్షేమం జరిగిందని, టిఆర్ఎస్ తోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమని యువకులు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ లో చేరుతున్నారని అన్నారు. రాబోయే ఎన్నికలలో గజ్వేల్, తూప్రాన్ మున్సిపాలిటీలలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాల విధానాల వలన నలుగుతున్నారని, సంక్షేమ పథకాలు అందక ప్రజలు, రైతులు, సతమతమవుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా జెడ్పి చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్సి రాజమౌళి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు ఖాజా విరాసత్ అలీ, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, అన్వేష్ రెడ్డి, వినోద్ కుమార్, రమేష్, యాదవ్, సతీష్ యాదవ్, సంతోష్, పొన్నాల కృష్ణ, బొగ్గుల సత్యనారాయణ, నల్ల శ్రీను, తప్ప నరేష్, తప్ప నాగరాజు, శ్రీకాంత్, బొడ్ల రాజు, నల్ల రాజు, రాములు, బాబు, హరీష్, భాను, బాలేష్, స్వర్గం రాజు, నరేష్, సాయి దుర్గ, పాపారావు, నర్సింలు, శ్రీను, ఆంజనేయులు, యాదగిరి, సత్యం, అడవి సత్యనారాయణ, కే రాజు, చింతల అజయ్ తదితరులు పాల్గొన్నారు

## యువత క్రీడలో రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలి..

### రంగాపూర్‌లో అట్టహాసంగా 'సంక్రాంతి క్రికెట్ ప్రీమియర్ లీగ్ణ ప్రారంభం



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 14: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నందిగామ మండలం రంగాపూర్ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా యువతను ఉత్సాహపరిచేందుకు ఏర్పాటు చేసిన 'సంక్రాంతి క్రికెట్ ప్రీమియర్ లీగ్ణ బుధవారం అట్టహాసంగా ప్రారంభమైంది. గ్రామంలోని క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన ఈ టోర్నమెంట్‌లో మొత్తం నాలుగు జట్లు తలపడుతున్నాయి. ఈ క్రికెట్ లీగ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ నాయకులు గోవు రవి కుమార్, బసవయ్య, తోట బుచ్చయ్య,తోట అవినాష్, రామచంద్రి, శ్రీరాములు, చందు, ఆవుల ఆంజనేయులు, మరియు శ్రీను మరియు గ్రామ పెద్దలు యువకులు క్రీడాకారులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అతిథులు టాస్ వేసి, బ్యాటింగ్ చేసి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ పండుగ సమయంలో ఇటువంటి క్రీడా పోటీలు నిర్వహించడం వల్ల గ్రామంలో ఐక్యత పెరుగుతుందని, యువతకు మానసిక ఉల్లాసం లభిస్తుందని ఆన్నారు. యువత క్రీడలో రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వారు కోరారు. గ్రామీణ స్థాయిలో యువతలో క్రీడా నైపుణ్యాన్ని గుర్తించి వారిని ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలతో పాటు, యువకులు మరియు క్రీడాకారులు భారీ సంఖ్యలో పాల్గొని టోర్నమెంట్‌ను జయప్రదం చేశారు. మొదటి మ్యాచ్ చూసేందుకు గ్రామస్థులు తరలిరావడంతో రంగాపూర్ మైదానం సందడిగా మారింది.

## జె.పి.నగర్ రంగోలి (ముగ్గుల పోటీ)కార్యక్రమంలో రామ ప్రభు..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ: మియాపూర్ డివిజన్ జె.పి నగర్ లో ప్రజా నాయకులు అట్టే పల్లి రామ ప్రభు రంగోలి, ముగ్గుల పోటీల లో చీఫ్ గెస్ట్ గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను



కాపాడుతూ పండుగ ఆనందాన్ని ప్రజల్లో పంచే ఉద్దేశంతో ముగ్గుల పోటీ నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని తమ కళా ప్రతిభను ప్రదర్శించారు.పోటీలో ఉత్తమంగా ప్రతిభ కనబరిచిన వారికి ,మూడు ఉత్తమ బహుమతులు,రెండు ప్రోత్సాహక బహుమతులు ప్రదానం చేయడం జరిగింది.అలాగే, ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరికీ బహుమతులు అందజేయడం ద్వారా వారి ఉత్సాహాన్ని మరింత పెంచారు. ఈ సందర్భంగా రామప్రభు మాట్లాడుతూ సంక్రాంతి వంటి పండుగలు ప్రజలను ఐక్యంగా నిలబెట్టడంతో పాటు మన సంప్రదాయాలను భావితరాలకు అందించే గొప్ప అవకాశమని తెలిపారు.ఈ రంగోలి కార్యక్రమంలో జె.పి. నగర్ కాలనీ మహిళలు పిల్లలు పెద్దలు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేసారు.

## ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో భోగిమంటల కార్యక్రమం



యాడికి జనవరి 14 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల కేంద్రంలోని ఆర్యవైశ్య వీధిలో గల శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాల ఆవరణంలో బుధవారం ఉదయం భోగిమంటలతో చాలా అహల్లాదకరమైన వాతావరణం సృష్టించడం జరిగింది. పిల్లలు పెద్దలు మహిళలు పురుషులు అందరూ కలిసి చిన్న పిల్లల కేరింతలు కొడుతూ



ఆనందంగా ఉత్సాహంగా భోగి కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు కోలాటాలు ఆడుతూ సాంప్రదాయ భోగి పాటలు పాడుతూ సాంప్రదాయ నృత్యాలు చేస్తూ అందర్నీ అలరించారు. ఆర్యవైశ్య పురుషులందరూ పిల్లలకు భోగి సంక్రాంతి కనుమ పండగల గురించి వివరిస్తూ పిల్లలలో ఉత్సాహాన్ని నింపారు. చిన్న పిల్లలు నృత్యాలు చేస్తూ అందరికీ కనువిందు చేశారు. ఉదయం 5 గంటలకే అందరూ అమ్మవారి శాలకు వచ్చి వాసవి కన్యకా పరమేశ్వరి ఆశీర్వాదం తీసుకొని భోగిమంటలకు పూజా అధికార్యక్రమాలు నిర్వహించి తిరుప్పావై 30 రోజుల పాశురాలు గోదాదేవి కళ్యాణం గురించి కథలు చెప్పుకుంటూ చాలా సందడిగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య మహిళా సంఘం ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.సాయంత్రం 6 గంటలకు శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి భోగి పళ్ళు సమర్పిస్తామని తెలియజేశారు..

### కార్పొరేటర్ గా ట్రాన్స్ జెండర్ కి అవకాశం ఇవ్వండి

## నగర కాంగ్రెస్ అధ్యక్షుడికి వినతి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 14 నేటి శుభోదయ: త్వరలో రానున్న నగరపాలక సంస్థ ఎన్నికలలో 11వ డివిజన్ కార్పొరేటర్ గా పోటీ చేసేందుకు తమకు అవకాశం ఇవ్వాలని ట్రాన్స్ జెండర్ జరీనా బేగం బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నగర అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ను కలిసి ఆమె దరఖాస్తు అందజేశారు.ఆ వినతి పత్రం తీసుకొని బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తుందని,అన్ని వర్గాల వారికి సముచిత స్థానం కల్పిస్తుందని అన్నారు.ఇదివరకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్రాన్స్ జెండర్ లను కో-ఆప్షన్ సభ్యులుగా నియమించాలని నిర్ణయించి వారికి రాజకీయ గుర్తింపుని ఇచ్చారని బొబ్బిలి రామకృష్ణ గుర్తు చేశారు.అదే స్ఫూర్తితో నిజామాబాద్ లో జరీనా బేగం దరఖాస్తు చేసుకున్నారని,ఈ విషయాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి వారికి తగిన ప్రాధాన్యత కల్పించేలా కృషి చేస్తామని రామకృష్ణ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్యాల గోవర్ధన్,టి ఎమ్ ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లాని శివ,ట్రాన్స్ జెండర్లు అమల,అర్చన తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి పూట జర్నలిస్టుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించిన

### రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి...



రాజేంద్రనగర్,జనవరి14(నేటి శుభోదయ):జర్నలిస్టులు, వార్త సంస్థ గాని నిరాధారమైన,అసత్య వార్త కథనాలు రాస్తే ఆ విషయంలో ఖండన కోరుకోవచ్చు అన్నారు.అప్పటికీ వారు స్పందించకపోతే చట్ట పరమైన చర్యలు తీసుకోవచ్చు కానీ,ఇలా అర్ధరాత్రి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా జర్నలిస్టులను అరెస్టు చేయడం సరైంది కాదు అన్నారు.ఎన్టీవీ జర్నలిస్టులు దొంతు రమేష్,పరిపూర్ణ చారి,సుధీర్ జర్నలిజంలో కొనసాగుతున్న సీనియర్ జర్నలిస్టులు.వీరి అరెస్టును ఖండిస్తున్నాం అని తెలిపారు.అర్ధరాత్రి పూట తీవ్రవాదుల్లా అరెస్టు చేయడం ఎంత మాత్రం సమంజసం కాదు.వెంటనే ప్రభుత్వం అరెస్టు చేసిన జర్నలిస్టులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రజల గొంతుక జర్నలిస్టులను అరెస్టు చేయడం,నిర్బంధించడం కాంగ్రెస్ నిరంకుషత్వానికి నిదర్శనం.ప్రజాస్వామిక పరిరక్షణ అంటూ కాంగ్రెస్ ఇచ్చిన ఏడవ గ్యారంటీ ఇదేనా అన్న కార్తీక్ రెడ్డి,ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే జర్నలిస్టుల గొంతును పోలీసు బలగాలతో నొక్కేసే కుట్ర అని ఆయన విమర్శించారు.ప్రజలను మభ్య పెట్టేందుకు వచ్చిన ఆరు గ్యారంటీలతో పాటు ప్రజాస్వామిక పరిరక్షణ పేరుతో ఇచ్చిన ఏడవ గ్యారెంటీ అంటే జర్నలిస్టులను అరెస్టు చేయడమేన అన్నారు.బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ జర్నలిస్టులకు అండగా ఉంటుందని కార్తీక్ రెడ్డి స్పష్టం చేశారు.అర్ధరాత్రి పూట జర్నలిస్టుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించిన..రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి.జర్నలిస్టులు,వార్త సంస్థ గాని నిరాధారమైన,అసత్య వార్త కథనాలు రాస్తే ఆ విషయంలో ఖండన కోరుకోవచ్చు.అప్పటికీ వారు స్పందించకపోతే చట్ట పరమైన చర్యలు తీసుకోవచ్చు కానీ,ఇలా అర్ధరాత్రి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా జర్నలిస్టులను అరెస్టు చేయడం సరైంది కాదు అన్నారు.ఎన్టీవీ జర్నలిస్టులు దొంతు రమేష్,పరిపూర్ణ చారి,సుధీర్ జర్నలిజంలో కొనసాగుతున్న సీనియర్ జర్నలిస్టులు.వీరి అరెస్టును ఖండిస్తున్నాం అన్నారు.అర్ధరాత్రి పూట తీవ్రవాదుల్లా అరెస్టు చేయడం ఎంత మాత్రం సమంజసం కాదు.వెంటనే ప్రభుత్వం అరెస్టు చేసిన జర్నలిస్టులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం..ప్రజల గొంతుక జర్నలిస్టులను అరెస్టు చేయడం,నిర్బంధించడం కాంగ్రెస్ నిరంకుషత్వానికి నిదర్శనం అన్నారు.ప్రజాస్వామిక పరిరక్షణ అంటూ కాంగ్రెస్ ఇచ్చిన ఏడవ గ్యారంటీ ఇదేనా అన్న కార్తీక్ రెడ్డి,ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే జర్నలిస్టుల గొంతును పోలీసు బలగాలతో నొక్కేసే కుట్ర అని ఆయన విమర్శించారు.ప్రజలను మభ్య పెట్టేందుకు వచ్చిన ఆరు గ్యారంటీలతో పాటు ప్రజాస్వామిక పరిరక్షణ పేరుతో ఇచ్చిన ఏడవ గ్యారెంటీ అంటే జర్నలిస్టులను అరెస్టు చేయడమేన అన్నారు.బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ జర్నలిస్టులకు అండగా ఉంటుందని కార్తీక్ రెడ్డి స్పష్టం చేశారు.

## ప్రజలకు సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు

### తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం కార్యదర్శి అవినాష్ కుమార్



టేక్మాల్ జనవరి 14 నేటి శుభోదయ: తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ గారికీ రాష్ట్ర సర్పంచులకు టేక్మాల్ మండల మరియు బోడ్మట్ పల్లి గ్రామ ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు కార్యకర్తలకు మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం కార్యదర్శి అవినాష్ కుమార్ మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మకర సంక్రాంతి శుభాకాంక్షలు. మండల ప్రజలు గ్రామ ప్రజలు సకల సంపదలతో సంక్రాంతి పర్వదినాన్ని కుటుంబ సభ్యులంతా కలిసి ఆనందంగా జరుపుకోవాలని ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన కాంతి తీసుకరావాలని ఆకాంక్షించారు ప్రజలందరూ సుఖసంతోషాలతో సుబిక్షంగా ఉండాలని పసిడి పంటలతో పరిడ విల్లాలన్నారు ఈ సంక్రాంతి పండగ మన అందరికి భోగా భాగ్యాలు ప్రసాదించాలి అని, కనుమ పండగ కనువిందుగా జరుపుకోవాలని ఈ సంక్రాంతి పండగ ప్రజల జీవితంలో నిత్యం కాంతులు నింపాలని భగవంతున్నీ కోరుకున్నారు సంక్రాంతి సందర్భంగా పతంగులకు చైనా మాంజా వాడకూడదు అని దాని వలన బైక్ పై వెళ్లే ప్రయాణికులకు మరియు వన్య ప్రాణులకు జంతువులకు పక్షులకు హాని కలిగే ప్రమాదం ఉంది కాబట్టి చైనా మాంజా వాడకూడదు పత్తి దారంతో చేసిన దారం మాత్రమే వాడాలని అన్నారు అలాగే తల్లిదండ్రులు పిల్లల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## ఎమ్మెల్యే నివాసంలో అంగరంగ వైభవంగా బోగి పండుగ వేడుకలు

జీలుగుమిల్లి: (నేటి శుభోదయ): భోగి పండుగను పురస్కరించుకొని పోలవరం నియోజకవర్గం లోని



జీలుగుమిల్లిమండలం తాటియాకుల గూడెం పంచాయతీ బర్రింకలపాడు గ్రామంలోని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నివాసంలో భోగి పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సంప్రదాయ విలువలు, గ్రామీణ సంస్కృతి ప్రతిబింబించేలా ఈ వేడుకలు నిర్వహించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కుటుంబ సమేతంగా భోగి మంటలు వేసి, పెద్దల ఆశీర్వాదాలతో పండుగను శుభప్రదంగా ప్రారంభించారు. గ్రామీణ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే భోగి మంటల వద్ద కుటుంబ సభ్యులు, గ్రామస్థులతో కలిసి ఆనందంగా పండుగను జరుపుకున్నారు. ఈ వేడుకలు గ్రామంలో పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహంగా మార్చాయి. భోగి పండుగ సందర్భంగా గ్రామ మహిళలు అత్యంత ఆకర్షణీయంగా రంగు రంగుల ముగ్గులతో అలరించారు. ఈ ముగ్గుల పోటీలను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించి, మహిళల ప్రతిభను ప్రశంసించారు. విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేస్తూ, మహిళల సృజనాత్మకత గ్రామ సంస్కృతికి ప్రాణం పోస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, మన పండుగలు కేవలం ఆనందానికే కాకుండా కుటుంబ అనుబంధాలు, గ్రామ ఐక్యతను బలోపేతం చేసే వేదికలని, భోగి వంటి పండుగలు ప్రతి ఒక్కరి జీవితంలో సానుకూలతను నింపుతాయి. మన సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిదీ అని తెలిపారు. అనంతరం గ్రామస్థులతో స్నేహపూర్వకంగా మమేకమై వారి సమస్యలు, అభిప్రాయాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి ఎప్పటికీ కొనసాగుతుందని, ప్రజలతో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, మహిళలు, యువతతో పాటు అధికసంఖ్యలో పాల్గొని భోగి పండుగ వేడుకలను ఘనంగా జరిపారు. ఈ వేడుకలు గ్రామంలో పండుగ సందడిని, సాంస్కృతిక ఉత్సాహాన్ని మరింత పెంచాయని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## జనసాంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ కోడి పందాలను ప్రారంభించిన - ఎమ్మెల్యే





జీలుగుమిల్లి: (నేటి శుభోదయ): పోలవరం నియోజకవర్గం లోని జీలుగుమిల్లి మండలంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిర్వహిస్తున్న సాంప్రదాయ కోడి పందాలను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు రిబ్బన్ కట్ చేసి కార్యక్రమానికి శుభారంభం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, గ్రామీణ జీవనశైలిని ప్రతిబింబించే కోడి పందాలు వంటి సంప్రదాయ కార్యక్రమాలు కొనసాగడం ఆనందకరమని తెలిపారు. గ్రామాల మధ్య స్నేహబంధాలు మరింత బలపడేలా ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. యువత సాంప్రదాయాలను మరచిపోకుండా ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, జీలుగుమిల్లి మండల అధ్యక్షులు పసుపులేటి రాము, నాయకులు చిర్రి శ్రీనివాస్, పద్దం వెంకటకృష్ణ, కోల మధు, పెరబత్తుల డేవిడ్ రాజు తదితర కూటమి నాయకులు పాల్గొని ఎమ్మెల్యే గారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## క్రీడాకారులకు, రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

### శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి.



పోలవరం ప్రతినిధి: ( నేటి శుభోదయ): క్రీడాకారులకు, రాష్ట్ర ప్రజలకు, నాయకులకు, అధికారులకు ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథరిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం సంక్రాంతి సంబరాలు, పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న కొవ్వాసు జగదీశ్వరి ప్రజలతో మమేకమై సరదాగా సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్రాంతి పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని బెట్టింగులు జోలికి పోకుండా కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా ఉండాలని సూచించారు. సంక్రాంతి పండుగకు గత దశాబ్దాల కాలం నుండి కోడిపందాలు ఆనవాయితీగా వస్తున్నాయని వాటిని జూదంగా కాకుండా ఒక వినోదంగా మాత్రమే చూడాలని జగదీశ్వరి కోరారు. భోగి,సంక్రాంతి, కనుమ పండుగ రోజులు ప్రజలు కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని అన్నారు.

## సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన దడియాల ఆదినారాయణ




యాడికి జనవరి 14 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల ప్రజలు సుఖ సంతోషాలతో సంక్రాంతి పండుగను జరుపుకోవాలని తెలుగుదేశం మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పవిత్రమైన, సంతోషకరమైన పండుగ రోజున మీ అందరికీ, మీ కుటుంబ సభ్యులకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు! ఈ సంక్రాంతి మనందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని కోరుకుంటున్నాను.సంక్రాంతి అంటే మార్పు, కొత్త ఆరంభం. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే ఈ రోజు, పంటల పండుగ. రైతులు పండించిన పంటకు కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రకృతితో



మమేకమయ్యే పండుగ ఇది.ఈ సంక్రాంతి మీకు ఆనందాన్ని, ఐశ్వర్యాన్ని, మంచి ఆరోగ్యాన్ని తీసుకురావాలి. గాలిపటాలు ఆకాశంలో ఎగిరినట్లు, మీ జీవితంలోని కోరికలన్నీ నెరవేరాలి. నువ్వుల ఉండంత తీపి, బెల్లం అంత మధురంతో మీ జీవితం నిండిపోవాలి. సూర్య భగవానుని వెలుగు మీ జీవితాన్ని ప్రకాశవంతం చేయాలి.ఈ పండుగ రోజున మన సంప్రదాయాలను, మన కుటుంబ విలువలను గుర్తు చేసుకుందాం. సంతోషాన్ని పంచుకుందాం. మరోసారి, మీ అందరికీ హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు! మీ జీవితం ఎల్లప్పుడూ ఆనందంతో, సంపదతో నిండి ఉండాలని కోరుకుంటున్నాను అని మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ తెలియజేశారు...

## చింరాజ్‌పల్లిలో సిసిఎల్ సీజన్--13 ప్రారంభం

### క్రీడలతో గ్రామీణ యువతలో ఐక్యత,క్రీడాస్ఫూర్తి పెంపే లక్ష్యం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 14 నేటి శుభోదయ: నందిపేట్ మండలంలోని చింరాజ్‌పల్లి గ్రామంలో చింరాజ్‌పల్లి క్రికెట్ లీగ్ (సీసీఎల్)సీజన్--13 ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ప్రారంభమైంది.కార్యక్రమానికి ముందు శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం టోర్నమెంట్‌ను అధికారికంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ రాజేండ్ల లావణ్య మురళి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గెలుపు--ఓటములు క్రీడల్లో సహజమని,ఆటగాళ్లు సామరస్యంతో,సోదరభావంతో పోటీలు సాగించాలని సూచించారు.క్రీడల ద్వారా గ్రామీణ యువతలో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ,ఐక్యత పెరుగుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిసిఎల్--13 నిర్వాహకుడు కాశ రాఘవేంద్ర,పాఠశాల చైర్మన్ తోట రవి,కమిటీ టీమ్స్ కో--ఆర్డినేటర్ గడ్డం హారిష్,ఆర్గనైజింగ్ కో--ఆర్డినేటర్ కండెల సాయినాథ్,మీడియా కో--ఆర్డినేటర్ సిరిగిరి సింధు కార్తీక్ పాల్గొన్నారు.అలాగే 1వ వార్డు సభ్యుడు గడ్డం ప్రశాంత్,3వ వార్డు సభ్యురాలు బొంత నవ్య సిద్దేశ్వర్,6వ వార్డు సభ్యుడు కల్లెడ అజయ్,మాజీ ఉప సర్పంచ్ దుడ్డు భూపతి,వీడీసీ సభ్యుడు కుస్తపురం శ్రీనివాస్,పీఏసీఎస్ కార్యదర్శి పిస్కనారాయణతో పాటు గ్రామస్తులు,క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 31 డివిజన్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరం 31 వ డివిజన్‌లో సంక్రాంతి ముగ్గుల పోటీలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఖమ్మం నగరం 31వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు దండగల రాంబాబు ఆధ్వర్యంలో సంక్రాంతి పండగను పురస్కరించుకుని డివిజన్ పరిధిలో



మహిళల కోసం ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో పెద్ద సంఖ్యలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు కన్సోలేషన్ బహుమతిగా చీరలు అందజేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా వరుసగా కుక్కర్, మిక్సీ, గ్రైండర్లను విజేతలకు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, జిల్లా నాయకులు గుండాల కృష్ణ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయకులు గెలిచినా ఓడినా ప్రజల మధ్యనే ఉండాలని, ప్రజా సేవే రాజకీయాల లక్ష్యమని అన్నారు. 31వ డివిజన్‌లో కార్పొరేటర్‌గా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందినప్పటికీ దండగల రాంబాబు ప్రజలతో మమేకమై నిరంతరం సేవ చేస్తున్నారని ప్రశంసించారు. స్వర్గీయ ఎన్.టి. రామారావు చెప్పిన "సమాజమే దేవాలయం -- ప్రజలే దేవుళ్లు" అన్న మాటలను ఆచరణలో పెట్టుకుంటూ రాంబాబు ప్రజాసేవ చేస్తున్నాడని పేర్కొన్నారు. భవిష్యత్తులో మళ్లీ కార్పొరేటర్‌గా పోటీ చేసే అవకాశం వస్తే, ప్రజలందరూ మద్దతు ఇచ్చి ఆయనను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముక్కాల రాజేష్, యర్రా అప్పారావు, నవీన్, నగర ప్రచార కార్యదర్శి షకిన, ఉస్మాన్, 31వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సప్రదాయంగా నిర్వహించబడ్డ కోడిపందాల బరిలో - ఎమ్మెల్యే



టి.నర్సాపురం: (నేటి శుభోదయం ): బోగి పండుగను పురస్కరించుకొని పోలవరం నియోజకవర్గం లోని టీ.నర్సాపురం మండలం అప్పలరాజుగూడెం గ్రామంలో సాంప్రదాయ బద్ధంగా నిర్వహిస్తున్న కోడిపందాల కార్యక్రమం లో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా గ్రామస్తులు ఉత్సాహంగా నిర్వహిస్తున్న ఈ కోడిపందాలు తెలుగింటి ఆచారాలు, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయ క్రీడకు ప్రత్యేకమైన చరిత్ర, విశిష్టత ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా పందెం నిర్వాహకులతో కలిసి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు డింకి కోడిపుంజులను బరిలోకి వదిలి కొద్దిసేపు అలరించారు. గ్రామస్తులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, సంక్రాంతి వంటి పండుగలు గ్రామాల్లో ఐక్యతను, ఆనందాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గన్నిన సురేంద్రనాథ్ చౌదరి, తమ్మన సాంబశివరావు, తూంపాటి రవి, కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీ ధర్మశాస్త్ర దేవాలయం లో శబరిమల తరహా లో అయ్యప్పస్వామి జ్యోతి దర్శనం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం పట్టణం లోని పదోడివిజన్ చైతన్య నగర్ లో నూతనం గా నిర్మించిన ధర్మశాస్త్ర దేవాలయం లో భక్తుల హర్షధ్వానాల నడుమ ప్రథమ మకర జ్యోతి దర్శనం జరిగింది. చైర్మన్ మేకల హనుమంతరావు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు 108 కేజీల ఆవునెయ్యితో స్వామివారికి నెయ్యాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామి వారి తిరువాభరణాలు ఊరేగింపు నిర్వహించారు. రాత్రి ఆరుగంటల కు దేవాలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ కురవక్కాడు నారాయణ నంబూద్రి వందలాది మంది భక్తుల శరణుఘోష నడుమ ప్రథమ మకర జ్యోతి వెలిగించారు. భక్తులు దేశభక్తిని కిషోర్ జన్మదినోత్సవం సందర్భంగా కిషోర్, విజయ దంపతులు భక్తులు అందరికీ ప్రసాదాలు అందజేశారు. ఈ ఉత్సవాలలో ఉపాధ్యక్షులు వెంపటి సత్యనారాయణ, కార్యదర్శి గుర్రాల శ్రీనివాసరెడ్డి, కోశాధికారి అట్లూరి మధు, సహాయ కార్యదర్శులు డాక్టర్ టి వి పుల్లంరాజు, వేజండ్ల రవీందర్, కార్యనిర్వాహక కార్యదర్శి సరిపూడి నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు ట్రస్ట్ మెంబర్స్ ముందుండి ఉత్సవాలను నిర్వహించారు . నూతన దేవాలయంలో ప్రథమ మకర జ్యోతి ఉత్సవాలకు సహాయం అందించిన దాతలకు విచ్చేసిన భక్తులకు ఆలయకమిటి సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.



# కోడిపందాల బరిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే -చిర్రి



కొయ్యలగూడెం: (నేటి శుభోదయ): జనసాంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ కోడి పందాలను ప్రారంభించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నియోజకవర్గం లోని కొయ్యలగూడెం మండలం రామానుజపురం లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిర్వహిస్తున్న సాంప్రదాయ కోడి పందాలను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి కార్యక్రమానికి శుభారంభం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, గ్రామీణ జీవనశైలిని ప్రతిబింబించే కోడి పందాలు వంటి సంప్రదాయ కార్యక్రమాలు కొనసాగడం ఆనందకరమని తెలిపారు. గ్రామాల మధ్య స్నేహబంధాలు మరింత బలపడేలా ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. యువత సాంప్రదాయాలను మరచిపోకుండా ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో దుగ్గిన శ్రీనివాస్, పరిమి రాంబాబు, ఎంపీటీసీ సుంకర రాజేష్, వామిశెట్టి మధు కూటమి నాయకులు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు



# ఈఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీల నిర్వహణ



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 14 నేటి శుభోదయ: ఈఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఆర్మూర్ పట్టణంలోని జిరాయత్ నగర్ కాలనీలో హనుమాన్ యూత్ సౌజన్యంతో బుధవారం ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ ముగ్గుల పోటీలలో మహిళలు,చిన్నారులు 103 మంది పాల్గొన్నారు.సంక్రాంతి నేపథ్యంలో ముగ్గుల పోటీలకు మహిళలు,చిన్నారుల నుండి విశేష స్పందన వచ్చిందని ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ అన్నారు.ఈ ముగ్గుల పోటీల్లో న్యాయ నిర్ణీతగా జ్యోతి హాస్పిటల్ డాక్టర్ వసంత జ్యోతి పాల్గొని అందమైన ముగ్గులు వేసిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.ఈఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు రాంప్రసాద్,నూకల శేఖర్,మానకొండ భాస్కర్,సడక్ ప్రమోద్,టైలర్ వినోద్,గడ్డం గోపి,కొండి రామచందర్,విట్టోబ శేఖర్,ఉప్లూర్ వెంకటి,క్రాంతి,సత్తన్న,హనుమాన్ యూత్ అధ్యక్షుడు అంబల్ల తిరుపతి,చౌకే లింగం,జిమ్మీ రవి,మహిళలు పాల్గొన్నారు.**

# కమ్యూనిస్టులు ఏకమైతే అధికారం చేపట్టడం అసాధ్యమేమి కాదు

## సిపిఐ పాటల సిడి ఆవిష్కరణ సభలో సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట రెడ్డి




హైదరాబాద్,జనవరి 14(**నేటి శుభోదయ**): కమ్యూనిస్టులంతా ఏకమైతే అధికారం చేపట్టడం అసాధ్యమేమి కాదని, ఇందుకు కలిసికట్టుగా ముందుకు సాగుదామని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట రెడ్డి వామపక్ష పార్టీలకు పిలుపునిచ్చారు. ఈనెల 18వ తేదీన ఖమ్మంలో నిర్వహించనున్న సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభకు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సిపిఐ శత వసంతాల ప్రస్థానం సందర్భంగా తెలంగాణ అభ్యుదయ రచయిత సంఘం (అరసం) ఆధ్వర్యంలో కవి గడ్డమీది చంద్రమోహన్ గౌడ్ రచించిన " చలో ఖమ్మం" ఆరు గీతాలతో కూడిన సిడిని పల్లా వెంకట రెడ్డి ఆవిష్కరించారు. హైదరాబాద్ లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూం భవన్ లో బుధవారం అరసం కార్యనిర్వాహక కార్యదర్శి కెవిఎల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా సిపిఐ సీనియర్ నాయకులు కందిమళ్ల ప్రతాప రెడ్డి, ఉజ్జని రత్నాకర్ రావు, సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి బి.స్టాలిన్, ప్రముఖ సినీ దర్శకులు బాబ్జీ, పాటల రచయిత గడ్డమీది చంద్రమోహన్ గౌడ్, ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు కె.శ్రీనివాస్, ఎ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వల్లీ ఉల్లా ఖాద్రీ, అరసం రాష్ట్ర అధ్యక్షులు రాపోలు సుదర్శన్, ప్రజానాట్య మండలి నాయకులు పి. వెంకటచారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా వెంకట రెడ్డి మాట్లాడుతూ నాడు జరిగిన స్వాతంత్ర సంగ్రామంలో సిపిఐ, ప్రజా సంఘాలు సముచిత స్థానాన్ని పోషించారని పేర్కొన్నారు. సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలన్న నినాదంతో మొక్కవోని దీక్షతో ఉద్యమించిన ఏకైక పార్టీ సిపిఐ అని, ఆ తర్వాత దేశ అభివృద్ధిలో ప్రజల ఆర్థిక స్వావలంభన కోసం సంక్షేమ పథకాల అమల్లో కూడా పార్టీ క్రియాశీలక పాత్ర పోషించిందన్నారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా సిపిఐ ఉద్యమ చరిత్రతో గడ్డమీది చంద్రమోహన్ గౌడ్ పాటలను రచించడం అభినందనీయమన్నారు. కందిమళ్ల ప్రతాప రెడ్డి మాట్లాడుతూ అక్షర జ్ఞానం లేని ప్రజల్లో తమ పాటలు, రచనల ద్వారా చైతన్యం నింపిన ఘన చరిత్ర ఇప్టా, ప్రజానాట్య మండలిదేనని అన్నారు. ఈ దేశంలో సినీ రంగం వెల్లుగోందడానికి ఇప్టానే కారణమని ఆయన తెలిపారు. కవులు కళాకారులు తమ పాటలు, రచనల ద్వారా ప్రజలను మరింత చైతన్యపర్చేవిధంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. బాబ్జీ మాట్లాడుతూ కొంత మంది దోపిడీదారులకు, పెట్టుబడిదారులకు నిలయమైన సినీ రంగంలో నిలదొక్కుకుని మొక్కవోని దీక్షతో తనకు పోరాటం చేసే శక్తిని ఇచ్చింది ప్రజానాట్యమండలేనని అన్నారు. కార్యక్రమంలో గాయకులు డాక్టర్ సూర్యప్రకాశ్, ఆరెల్లి రవి, హేమలత తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు కేంద్రం తీపి కబురు

## రూ. 2,500 కోట్లు విడుదల




హైదరాబాద్, నేటి శుభోదయ ::: కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఎన్నికైన నూతన సర్పంచ్లకు శుభవార్త చెప్పింది. తెలంగాణ గ్రామ పంచాయతీలకు కేంద్రం నుంచి రూ.2,500 కోట్ల నిధులు విడుదల కానున్నాయి. ఇన్నాళ్లూ నిధులు లేక చిన్న చిన్న సమస్యలను తీర్చలేక సతమతవుతున్న గ్రామ పంచాయతీలకు నిధుల సమస్యను తీర్చనుంది. కేంద్రం నుంచి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదలకు మార్గం సుగమమైంది. పంచాయతీలకు రావాల్సిన సుమారు రూ.2500 కోట్ల పెండింగ్ నిధుల విడుదలకు కేంద్రం ఆమోదం తెలిపింది. ఈ నెలాఖరు లోపు కనీసం రూ.వెయ్యి కోట్లను కేంద్రం విడుదల చేయనున్నట్లు తెలిసింది. మిగిలిన నిధులను వచ్చే నెలలో విడుదల చేసేందుకు అంగీకరించిందని తెలుస్తోంది. సర్పంచ్ ఎన్నికలు ముగియడంతో నిధుల విడుదలకు మార్గం సుగమమైంది. ఈ నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని, ప్రత్యేక బ్యాంకు ఖాతాలు తెరిచి, డిజిటల్ సిగ్నేచర్లతో పనులు పూర్తి చేయాలని అధికారులు సూచించారు. పల్లెల్లో కొత్త వెలుగులు సంతరించుకోనున్నాయి.రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు ముగిసి కొత్త పాలకవర్గాలు బాధ్యతలు చేపట్టడంతో నిధుల విడుదలకు ఉన్న ఆటంకాలన్నీ తొలగిపోయాయి. కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం కింద రావాల్సిన రూ. 2,500 కోట్ల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

### రాష్ట్ర ప్రభుత్వం నిధులు రూ.277 కోట్లు కూడా

రాష్ట్రంలో 2024 జనవరిలో పంచాయతీ పాలకవర్గాల గడువు ముగిసింది. అప్పటి నుంచి ఎన్నికలు జరగకపోవడంతో 2024-25 ఆర్థిక సంవత్సరానికి రావాల్సిన నిధులను కేంద్రం నిలిపివేసింది. అయితే గత నెలలో ప్రభుత్వం విజయవంతంగా ఎన్నికలు నిర్వహించడంతో నిధుల విడుదలకు మార్గం సుగమమైంది. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు పంచాయతీరాజ్ అధికారులు ఢిల్లీకి వెళ్లి కేంద్రానికి నివేదిక సమర్పించగా సానుకూలంగా స్పందించిన కేంద్రం నిధులను మంజూరు చేసింది. దీనికి తోడు సంక్రాంతి కానుకగా రాష్ట్ర ప్రభుత్వం కూడా తన వంతుగా రూ. 277 కోట్లను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

### కఠిన విధివిధానాలు

కాగా ఆర్థిక సంఘం నిధులను వినియోగించుకోవడానికి కేంద్రం కఠినమైన విధివిధానాలను నిర్దేశించింది. ఈ మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ అన్ని జిల్లాల కలెక్టర్లకు మార్గదర్శకాలు జారీ చేసింది. ప్రతి గ్రామ పంచాయతీ ప్రత్యేకబ్యాంకు ఖాతాను ప్రారంభించి, దానిని పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ సిస్టమ్ (పిఎఫ్ ఎం ఎస్ ) ,ఈ-గ్రామ్ స్వరాజ్ పోర్టల్లో నమోదు చేయాలి. నిధుల చెల్లింపుల కోసం సర్పంచి (చెకర్), ఉపసర్పంచి (మేకర్) కచ్చితంగా క్లాస్-3 డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్లు పొందాలి. వీటిని ఎంపీడీవోల ద్వారా ఆమోదించాల్సి ఉంటుంది. పనులన్నీ ఈ-ప్రొక్యూర్మెంట్ లేదా టెండర్ విధానాల ద్వారానే నిర్వహించాలని, అవసరమైన రిజిస్ట్రేషన్లను జీఈఎం పోర్టల్లో పూర్తి చేయాలని ప్రభుత్వం సూచించింది.నిధుల వినియోగానికి మేకర్, చెకర్గా వ్యవహరించే వారి డిజిటల్ సంతకాలను ఈ గ్రామ్ స్వరాజ్లో నమోదు చేసి సంబంధిత ఎంపీడీవో ద్వారా ఆమోదం పొందాల్సి ఉంటుంది.

### ఉప సర్పంచ్ కీలక పాత్ర

కాగా నిధుల విడుదల నేపథ్యంలో గ్రామ పంచాయతీల్లో ఉప సర్పంచ్ మేకర్గా, సర్పంచ్ చెకర్గా వ్యవహరిస్తారని ప్రభుత్వం మరోసారి తెలిపింది. ఈ ప్రక్రియకు క్లాస్-3 డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్లు తప్పనిసరి కాగా, సైనింగ్, ఎన్క్రిప్షన్ సౌకర్యంతో పాటు యూఎస్బీ టోకెన్ కూడా ఉండాలని ఆదేశాల్లో పేర్కొంది. ఈ మొత్తం ప్రక్రియ పూర్తయిన తర్వాతే 15వ ఆర్థిక సంఘం నిధులను వినియోగించుకునే అవకాశం ఉంటుందని పంచాయతీ రాజ్ శాఖ స్పష్టం చేసింది. అందువల్ల రాష్ట్రంలోని అన్ని జిల్లా పంచాయతీల అధికారులు అవసరమైన డిజిటల్ సంతకాలను జీఈఎం పోర్టల్, ఈ ప్రొక్యూర్మెంట్ లేదా ఇతర టెండర్ విధానాల ద్వారా వెంటనే సేకరించి, నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేసి 15వ ఆర్థిక సంఘం నిధులను వినియోగించేలా చర్యలు చేపట్టాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ శృతి ఓజా అన్ని జిల్లాల పంచాయతీల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

### నిధుల విడుదలకు మార్గం సుగమం

రాష్ట్రంలో గతంలో గ్రామ పంచాయతీలకు పాలకవర్గాలు లేకపోవడంతో కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సంఘం నిధులను విడుదల చేయలేదు. గతనెలలో ఎన్నికలు పూర్తవడంతో కేంద్రానికి నిధులు విడుదల చేయాలని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, అధికారులు నిరంతర సంప్రదింపులతో నిధుల విడుదలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గతంలో చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపులు, కొత్త పనులు ప్రారంభం కానున్నాయి. కొత్త పాలకవర్గాల ఆధ్వర్యంలో గ్రామ సమస్యలు తీరనున్నాయి.

# కుసంగి గ్రామ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

## గ్రామ సర్పంచ్ సంగమేశ్వర్ గౌడ్



టేక్మాల్ జనవరి 14 నేటి శుభోదయ: టేక్మాల్ మండలంలోని సర్పంచులకు నాయకులకు కుసంగి గ్రామ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మకర సంక్రాంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కుసంగి గ్రామ సర్పంచ్ సంగమేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు. సంక్రాంతి పండగ సందర్భంగా పతంగులకు చైనా మాంజ వాడకం వల్ల మనుషులకు పక్షులకు జంతువులకు ప్రాణాపాయం కలుగుతుందని పర్యావరణానికి హానికరం బైక్ రైడర్ మెడకు చుట్టుకోవడం నడుచుకుంటూ వెళ్లే వారి గొంతులు కోయడం వంటివి జరుగుతాయి పక్షులకు జంతువులకు హాని కలిగే ప్రమాదం ఉంది కాబట్టి చైనా మాంజా వాడకూడదు అని కేవలం పత్తి దారంతో తయారుచేసిన దారం మాత్రమే వాడాలని తెలియజేశారు

# వెల్జాల్ లో ఉప్పల వెంకటేష్, జన్మదిన సందర్భంగా ముగ్గుల పోటీలు

## పాల్గొన్న మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్, నిర్మల ఉప్పల వెంకటేష్ సతీమణి,ఉప్పల మంజుల బిఆర్ఎస్ నాయకుడు వానరసి వెంకటేష్




జనవరి 14 తలకొండపల్లి: నేటిశుభోదయ: తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ జన్మదినం పురస్కరించుకొని పంచాయతీ ఆవరణంలో మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేశ్ సతీమణి ఉప్పల మంజుల, మాజీ ఎంపీపీ లు శ్రీనివాస్ యాదవ్, టి. నిర్మల శ్రీశైలంగౌడ్, సర్పంచి వానరసి రాములమ్మ,వానరాసి వెంకటేష్, జిల్లా పరిషత్ మాజీ కో ఆప్షన్ సభ్యులు ముజ్జుబుర్ రెహమాన్, మాజీ పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ కూన రవికుమార్,నరేందర్ గౌడ్,బాలకిష్టయ్య, శ్రీరాం, రాజు,బుచ్చయ్య, మోహన్ లాల్, శ్రీకాంత్, రాజేందర్ రెడ్డి మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు..

# ఘనంగా జన నాయకుడు ఉప్పల వెంకటేష్ జన్మదిన వేడుకలు

## నియోజకవర్గంలోని అన్ని మండలాలలో ఉప్పల వెంకటేష్ జన్మదిన వేడుకలు



జనవరి 14 నేటిశుభోదయ తలకొండపల్లి: తలకొండపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ జన్మదిన మరియు సంక్రాంతి పండుగ సందర్భంగా తాలూకా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ బుధవారం ఫైనల్ మ్యాచ్ లో విజయం సాధించిన మొదటి బహుమతి తలకొండపల్లి గన్స్ టైమ్ కి 50,000 రూపాయలు రెండవ బహుమతి కల్వకుర్తి బుల్లెట్ టైమ్ 30,000 రూపాయలు రోజుగా కల్వకుర్తి మూడవ బహుమతి ఆకుతోటపల్లి ఈగల్ టైమ్ 20,000 రూపాయలు పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ బహుమతులను అందజేశారు. వారితో పాటు మాజీ ఎంపీపీ లు మాజీ జడ్పీటీసీలు పార్టీ మండల నాయకులు అనేక గ్రామాల నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డ్ మెంబర్ సభ్యులు నాయకులు యువకులు, పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శబరిమలలో మకరజ్యోతి దర్శనం



తిరువనంతపురం: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శబరిమలలో మకరజ్యోతి దర్శనం ఇచ్చింది. పొన్నాంబల మేడుపై మకరజ్యోతి దర్శనమిచ్చింది. మకరజ్యోతి దర్శనానికి భక్తులు భారీగా తరలి వచ్చారు. దాంతో శబరిమల స్వామియే శరణం అయ్యప్ప శరణుఘోషతో మార్మోగిపోయింది. శబరిమలలో ప్రతి ఏడాది దర్శనమిచ్చే మకరజ్యోతికి ప్రత్యేకత ఉంది. ప్రతి ఏడాది సంక్రాంతి వేళ శబరిమల కొండలకు ఎదురుగా ఉన్న పొన్నాంబలమేడుపై మకరజ్యోతి దర్శనమివ్వనుంది. ఈ ఏడాది జనవరి 14న మకరజ్యోతి దర్శనం ఇవ్వనుంది. ఈరోజు సాయంత్రం 6:30 నుంచి 6:45 గంటల మధ్య మకరజ్యోతి కనిపించింది. అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు పొందడానికి ఇది అత్యంత అనుకూలమైన సమయం. మకరజ్యోతిని ప్రత్యక్షంగా చూసేందుకు లక్షలాది అయ్యప్ప భక్తులు శబరిమలలో చూసి చివరకు మకరజ్యోతిని దర్శించుకున్నారు. మరొకవైపు కోట్లాది మంది భక్తులు వివిధ మాధ్యమాల ద్వారా పరోక్షంగా వీక్షించారు.

## శబరిమలలో మకరజ్యోతి దర్శనం




తిరువనంతపురం: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శబరిమలలో మకరజ్యోతి దర్శనం ఇచ్చింది. పొన్నాంబల మేడుపై మకరజ్యోతి దర్శనమిచ్చింది. మకరజ్యోతి దర్శనానికి భక్తులు భారీగా తరలి వచ్చారు. దాంతో శబరిమల స్వామియే శరణం అయ్యప్ప శరణుఘోషతో మార్మోగిపోయింది. శబరిమలలో ప్రతి ఏడాది దర్శనమిచ్చే మకరజ్యోతికి ప్రత్యేకత ఉంది. ప్రతి ఏడాది సంక్రాంతి వేళ శబరిమల కొండలకు ఎదురుగా ఉన్న పొన్నాంబలమేడుపై మకరజ్యోతి దర్శనమివ్వనుంది. ఈ ఏడాది జనవరి 14న మకరజ్యోతి దర్శనం ఇవ్వనుంది. ఈరోజు సాయంత్రం 6:30 నుంచి 6:45 గంటల మధ్య మకరజ్యోతి కనిపించింది.. అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు పొందడానికి ఇది అత్యంత అనుకూలమైన సమయం. మకరజ్యోతిని ప్రత్యక్షంగా చూసేందుకు లక్షలాది అయ్యప్ప భక్తులు శబరిమలలో ఎదురుచూస్తుండగా, కోట్లాది మంది భక్తులు వివిధ మాధ్యమాల ద్వారా పరోక్షంగా వీక్షించారు.

## ప్రముఖ సింగర్ జుబీన్ గార్గ్ కేసులో బిగ్ ట్విస్ట్



సింగపూర్: అస్సాంకు చెందిన ప్రముఖ గాయకుడు జుబీన్ గార్గ్ ఇటీవల సింగపూర్‌లో ప్రమాదవశాత్తూ మరణించిన సంగతి తెలిసిందే. ఆయన మృతిపై అనుమానాలు వ్యక్తమవుతోన్నవేళ ఈ కేసు కీలక మలుపు తిరిగింది. జూబీన్ గార్గ్‌ది హత్య కాదని సహజమరణమేనని సింగపూర్ పోలీసులు కోర్టుకు తెలిపారు. లైఫ్ జాకెట్ ధరించకపోవడం వల్లే దుర్ఘటన చోటు చేసుకుందని పేర్కొన్నారు. గతేడాది జుబీన్ నార్త్ ఈస్ట్ ఇండియా ఫెస్టివల్ కోసం సింగపూర్ పర్యటనకు వెళ్లారు. పర్యటనలో భాగంగా యాట్ పార్టీకి ఒకరోజు ముందు స్విమ్మింగ్ చేస్తుండగా ప్రాణాలు కోల్పోయారు. అయితే, జుబీన్‌ది సహజ మరణం కాదని, హత్య చేసి ఉంటారని పలువురు అనుమానం వ్యక్తం చేశారు. ఇదే అంశంపై భారత్‌లోని అస్సాం పోలీసులు,సీఐడీ విభాగం పలువురిని అదుపులోకి తీసుకుంది. సింగపూర్ పోలీసులు సైతం కేసు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో తాజాగా, కేసు దర్యాప్తు పూర్తి చేసిన సింగపూర్ పోలీసులు కరోనర్ కోర్టుకు రిపోర్టును అందించారు. రిపోర్టులో 'యాట్ పార్టీకి ముందు రోజు జూబీన్ స్విమ్మింగ్‌కి వెళ్లి ప్రాణాలు కోల్పోయినట్లు నిర్ధారించారు. స్విమ్మింగ్‌కు ముందు లైఫ్ జాకెట్ ధరించారు. కానీ స్విమ్మింగ్ వెళ్లిన తర్వాత లైఫ్ జాకెట్‌ను వద్దన్నారు. రెండు సార్లు లైఫ్ జాకెట్ ధరించాలని నిర్వాహకులు కోరారు. అందుకు జుబీన్ తిరస్కరించారని, స్విమ్ చేస్తూ ప్రాణాలు కోల్పోయినట్లు కోర్టుకు తెలిపారు.

## వెంటనే ఇరాన్ వీడండి.. భారత పౌరులకు హెచ్చరిక..



**న్యూఢిల్లీ,:** ఇరాన్‌లో కొనసాగుతున్న రాజకీయ అస్థిరత, హింసాత్మక నిరసనలు మరియు భద్రతా పరిస్థితుల దృష్ట్యా, భారత ప్రభుత్వం తన పౌరులకు ఒక హెచ్చరిక జారీ చేసింది. ఇరాన్‌లోని అన్ని భారతీయ పౌరులు-విద్యార్థులు, యాత్రికులు, వ్యాపారవేత్తలు లేదా పర్యాటకులు-అందుబాటులో ఉన్న మార్గాలను ఉపయోగించి వీలైనంత త్వరగా దేశం విడిచి వెళ్లాలని టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం కోరింది. జనవరి 5, 2025న భారత ప్రభుత్వం జారీ చేసిన సలహాకు ఈ సలహా పొడిగింపు అని రాయబార కార్యాలయం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది.. ఇరాన్‌లో నిరంతరం మారుతున్న పరిస్థితుల దృష్ట్యా , వాణిజ్య విమానాలు సహా అందుబాటులో ఉన్న ఏదైనా రవాణా మార్గం ద్వారా భారతీయ పౌరులు ఇరాన్‌ను విడిచి వెళ్లాలని సూచించారు. ఇరాన్‌లో ఉన్న అన్ని భారతీయ పౌరులు మరియు్రా×ాలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, ఎటువంటి నిరసనలు లేదా రద్దీగా ఉండే ప్రాంతాలకు దూరంగా ఉండాలని మరియు పరిస్థితిపై తాజా పరిస్థితుల కోసం స్థానిక మీడియాను ఫాలో కావాలని భారత రాయబార కార్యాలయం తెలిపింది.. భారత పౌరులు తమ ప్రయాణ మరియు ఇమ్మిగ్రేషన్ పత్రాలన్నింటినీ -- పాస్‌పోర్ట్‌లు మరియు గుర్తింపు కార్డులు వంటివి -- ఎల్లప్పుడూ తమ వద్ద ఉంచుకోవాలని.. తక్షణమే అందుబాటులో ఉండాలని రాయబార కార్యాలయం కోరుతోంది. వారికి ఏదైనా సహాయం అవసరమైతే వెంటనే భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని కూడా వారు కోరారు. ఇక, భారత రాయబార కార్యాలయం కూడా అత్యవసర నంబర్లను జారీ చేసింది. రాయబార కార్యాలయం ప్రకారం, భారత పౌరులు ఈ క్రింది మొబైల్ నంబర్లను సంప్రదించవచ్చు: o989128109115, o989128109109, o989128109102, మరియు o98932179359 నంబర్లను సంప్రదించాలని పేర్కొంది.. కాగా, ఇటీవలి ఇరాన్‌లో విస్తృత నిరసనలు, హింస మరియు భద్రతా చర్యలు జరిగాయి, దీనివల్ల విదేశీ పౌరుల భద్రత గురించి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇరాన్‌పై సైనిక చర్య తీసుకుంటామని అమెరికా బెదిరిస్తూనే ఉన్న విషయం విదితమే..

## వాణిజ్య ఒప్పందంపై శుభవార్త.. జైశంకర్ కీలక ట్వీట్



**న్యూఢిల్లీ,:** భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంపై కీలక అడుగులు పడుతున్నట్లుగా తెలుస్తోంది. గత కొద్ది రోజులుగా వాణిజ్య ఒప్పందంపై రెండు దేశాల మధ్య చర్చలు తర్జన భర్జన జరుగుతున్నాయి. చర్చలు ఫలించకపోవడంతో ఇరు దేశాల మధ్య దూరం నడుస్తోంది. ప్రస్తుతం అంతంత మాత్రంగానే సంబంధాలు ఉన్నాయి. ఇలాంటి తరుణంలో విదేశాంగ మంత్రి జైశంకర్ ఆసక్తికర ట్వీట్ చేశారు. అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియోతో మంచి సంభాషణ జరిగినట్లుగా జైశంకర్ పేర్కొన్నారు. వాణిజ్యం, కీలక ఖనిజాలు, అణు సహకారం, రక్షణ, ఇంధనం గురించి చర్చించినట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా ఇతర విషయాలపై కూడా ఒకరితో ఒకరు సంప్రదింపులు జరుపుతూ ఉండాలని అంగీకరించినట్లుగా స్పష్టం చేశారు. త్వరలోనే రెండు దేశాలు ఒక కీలక నిర్ణయం తీసుకోబోతుందని వెల్లడించారు. వాణిజ్య అంశాలపై ఇరుపక్షాలు చర్చిస్తామని అమెరికా రాయబారి సెర్గియా గోర్ వెల్లడించిన ఒక రోజు తర్వాత జైశంకర్-మార్కో రూబియో మధ్య వాణిజ్య చర్చలు జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవలే భారత్‌లో అమెరికా రాయబారిగా సెర్గియా గోర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ.. ట్రంప్-మోడీ మధ్య మంచి సంబంధాలు ఉన్నాయని.. త్వరలోనే ట్రంప్ భారత్‌కు వస్తారని పేర్కొన్నారు. మొత్తానికి రెండు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడుతున్నట్లుగా కనిపిస్తోంది. గతేడాది ట్రంప్ రెండోసారి అధికారంలోకి రాగానే ప్రపంచ దేశాలపై వాణిజ్య యుద్ధం ప్రకటించారు. తొలుత భారత్‌పై 25 శాతం సుంకం విధించగా.. అనంతరం రష్యా దగ్గర చమురు కొనుగోలు చేస్తున్నందుకు మరో 25 శాతం సుంకం విధించారు. దీంతో భారత్‌పై 50 శాతం సుంకం విధించినట్లు అయింది. తాజాగా ఇరాన్‌తో సంబంధాలు కొనసాగించే దేశాలపై అదనంగా మరో 25 శాతం సుంకం విధించారు. దీంతో భారత్‌పై 75 శాతం సుంకం విధించినట్లైంది. ప్రస్తుతం రెండు దేశాల మధ్య వాణిజ్య చర్చలు నడుస్తున్నాయి.

# భారత ప్రజలమైన మేము...



## పుస్తక ప్రపంచం

1946 డిసెంబర్ 9న సరిగ్గా 11 గంటలకు న్యూఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ హాల్‌లో రాజ్యాంగ సభ మొదటి సారిగా సమావేశమైంది. ఈ సభలోని సుమారు 300 మంది సభ్యులు నేరుగా ప్రజల ద్వారా ఎన్నికైనవారు కాదు. బ్రిటిష్ ఇండియా ప్రావిన్సుల్లోని శాసనసభలు ఎంపిక చేసినవారు. మూడేళ్లలో 5,546 పేజీల చర్చలు జరిపి, ఈ రాజ్యాంగ సభ 1949 నవంబర్ 26న రాజ్యాంగాన్ని ఆమోదించింది. 1950 జనవరి 26 నుంచి అమల్లోకి వచ్చింది. అప్పుడు ఈ మొత్తానికైన ఖర్చు రూ.47 లక్షలు. అయితే ఈ రాజ్యాంగ సభకు వెలుపల రాజ్యాంగం కోసం పడిన భిన్న ఆరాటాలను వివరించే పుస్తకం: 'అసెంబ్లింగ్ ఇండియాస్ కాన్‌స్టి ట్యూషన్'. ఈ 400 పేజీల పుస్తకం ఒకప్పుడు దేశాన్ని పట్టిన రాజ్యాంగ జ్వరాన్ని కళ్లకు కడుతుంది. రాజ్యాంగ ప్రక్రియలో కేవలం మేధావులు మాత్రమే పాల్గొనలేదనీ, ఇంకా 'ఇండియా'గా రూపు దిద్దుకోని భారత నేల నలుమూలలలో ఉన్న సకల జనాలు చురుగ్గా పాలుపంచుకున్నారనీ చెబుతారు రచయితలు. స్వతంత్ర భారతంలో తామెలాంటి పాలన కోరుకుంటున్నారో బలూచిస్తాన్ నుంచి బెజ వాడ వరకు వేలాది మంది పౌరులుగా, సంఘాలుగా, పార్టీలుగా, అధికార ప్రతినిధులుగా, ట్రేడ్ యూనియ న్లుగా తమ సంతకాలతో, వేలిముద్రలతో పంపిన అభ్యర్థనలను, అభిప్రాయాలను తవ్వితీసి, ఈ ఉత్సాహపూరిత ప్రజా కోణాన్ని అంతే ఆసక్తికరంగా వెల్లడించారు రచయితలు. ఉదాహరణకు గౌహతి నుంచి నలిన్‌కాంత బర్కాకటి పంపిన చిన్న కాగితం రాజ్యాంగ సభ సచివాలయానికి 1947 జనవరి 8న అందింది.'రాజ్యాంగ విషయాల్లో తన అజ్ఞానాన్ని మన్నించమంటూనే', ఏ శాసనసభ్యుడినైనా ఎప్పు డైనా 'రీకాల్' చేసే హక్కు ఓటర్లకు ఉండాలని అతడు రాశాడు. అంటరానితనాన్ని నిర్మూలించకుండా సమైక్య భారతదేశం సాధ్యం కాదని వజీరిస్తాన్‌లోని బన్నూ నుంచి ప్రజా ప్రతినిధి కోటూ రామ్ కోరాడు. మహిళలకు సమాన హక్కులు; మరణశిక్ష రద్దు; జైనులు, బేనె ఇజ్రాయెలీ యూదులతో సహా మైనా రిటీల హక్కులు; నగర బాలురతో సమానంగా గ్రామీణ పిల్లల హక్కుల లాంటివే కాదు, 'చెవిటి మూగ' వారికి ప్రత్యేక గ్యారంటీలు, విశ్వకర్మలకు ఫీజుల్లో రాయితీలు కోరుతూ కూడా లేఖలు అందాయి. విచిత్రంగా తమ లేఖల ద్వారా రాజ్యాంగ సభకు జనమే చట్టబద్ధత కల్పించారంటారు రచయితలు.

### 'ఆచరణాత్మక' కారణాల వల్ల, తొలుత

రాజ్యాంగ చర్చలను రహస్యంగానే ఉంచదలిచిన పెద్దలు ఈ ప్రజాబాహుళ్యపు ఒత్తిడితో రాజ్యాంగం ఏ రూపం తీసుకుంటుందో బహిరంగపరచదలిచారు. 1948 ఫిబ్రవరి 26న ప్రచురించిన డ్రాఫ్ట్ కాన్‌స్టిట్యూ షన్(ఆంగ్లం) బెస్ట్‌సెల్లర్‌గా నిలిచింది. వెల: ఒక్క రూపాయి. ఇది చెల్లించలేనివాళ్లు అణాతో 24 పేజీల సారాంశం చదువుకోవచ్చు. వారంలోనే దీన్ని దాదాపు అన్ని భారతీయ భాషల్లోకి అనువదించడానికి అనుమ తులు కోరుతూ లేఖలు రాసాగాయి. కె.జి.చౌబాల్ అనే మరాఠీ జర్నలిస్టు 'మాతృదేశ సేవ' కోసం తన సేవలను వాడుకోవాలని రాశాడు. ఈ పుస్తకం వెల్లడించే మరో కోణం, 'ఇండియన్ యూనియన్'కు సమాంతరంగా, అప్పటికి స్వతంత్రంగానే ఉండదలిచిన సంస్థానాల్లో కూడా రాజ్యాంగ రచన ఎలా జరిగిందో వివరించడం. సంస్థానాలకు రాజ్యాంగ సభ 93 ప్రాతినిధ్య స్థానాలను ఇచ్చిన ప్పటికీ, తమను తాము ప్రజాస్వామీకరించుకోవడంలో భాగంగా అవి ఈ ప్రక్రియ చేపట్టాయి. రాంపూర్ పాలకుడు తన ప్రజలకు భావస్వేచ్ఛతో సహా తొమ్మిది ప్రాథమిక హక్కులను ప్రసాదించాడు. రత్‌లామ్ రాజ్యాంగం ఉచిత ప్రాథమిక విద్యను రాజ్య బాధ్యతగా పేర్కొంది. 'మేము ఇప్పటివరకు తమ సొంత రాజ్యాంగాన్ని రూపొందించుకున్న 75 సంస్థా నాలను గుర్తించాం' అంటారు రచయితలు. ఇంకా న్యాయమూర్తులు ఎలా భాగమయ్యారు; ట్రూమన్‌తో సహా అమెరికా, యూకే, ఐర్లాండ్, కెనడా నాయకులు, న్యాయనిపుణుల ఫీడ్‌బ్యాక్ తీసు కోవడం ద్వారా రాజ్యాంగపు ఫస్ట్ డ్రాఫ్ట్ రూపొందించిన సర్ బి.ఎన్.రావు ఇండియా రాజ్యాంగాన్ని 'ప్రపంచ వేదిక'కు ఎలా పరిచయం చేశారు; ఈశాన్య రాష్ట్రాల్లోని గిరిజనులు తమ హక్కుల కోసం ఎలా నిల బడ్డారు లాంటి అంశాలను విపులంగా చర్చించిన ఈ పుస్తకం రాజ్యాంగపు బహుముఖ పార్శ్వా?వలను తెలుసు కోగోరేవారికి ఆసక్తి కలిగిస్తుంది. కోట్ల మంది ఆశలను ఒక దగ్గర గుదిగుచ్చడం ఎంత దుర్భరమో, అబ్బు రమో కూడా అర్థమవుతుంది. తర్వాతి రాజ్యాంగ సవరణలు ఈ ప్రజా చైతన్యపు కొనసాగింపే!

# అగ్నిజ్వాల... శబ్దఘోష!



కోనసీమ గడ్డపై మళ్లీ మంటలు ఎగసిపడుతున్నాయి. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండ గ్రామంలో సోమవారం ఉదయం మోరి--5వ నంబర్ బావి వద్ద బీభత్సమైన శబ్దంతో బ్లోఅవుట్ ఉబికి, గ్యాస్ ఎగదన్నుతూ భారీ ఎత్తున మంటలు వ్యాపించటంతో సమీప గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనల్లో పడ్డారు. మంగళవారం మధ్యాహ్నానికి బ్లోఅవుట్ తీవ్రత తగ్గినా మరికొన్ని రోజులు ఇది కొనసాగుతుందని ఓఎన్‌జీసీ అధికారులు చెబుతున్న మాట. సహజ వాయువు వెలికితీత కోసం ఇనుప గొట్టాలతో డ్రిల్లింగ్ చేస్తున్నప్పుడు రాతిపొర తగిలితే ఆ గొట్టం ద్వారా బాంబింగ్ జరపడం అలవాటు. ఆ క్రమంలోనే ఒక్కసారిగా సహజ వాయువు పెల్లుబికి ప్రమాదానికి దారితీస్తుంది. ఇది మొదటిసారేమీ కాదు. చిన్నవో, పెద్దవో ఇలాంటి ఉదంతాలు అడపా దడపా చోటుచేసుకుంటూనే ఉన్నాయి. 1993లో కొమరాడలో తొలిసారి ప్రమాదం జరగ్గా 1995 జనవరిలో పాశర్లపూడి 19ఏ బావిలో డ్రిల్లింగ్ సమయంలో బ్లోఅవుట్ సంభవించి 65 రోజులపాటు కోనసీమను హడలెత్తించింది. 2014లో మామిడికుదురు మండలం నగరం గ్రామంలోని గెయిల్ కంపెనీ పైపులైన్ పగిలి గ్యాస్ విడుదలై 22 మంది ప్రాణాలు కోల్పోగా, 18 మంది తీవ్రంగా గాయపడ్డారు. చిన్నవే కావొచ్చుగానీ... అటుతర్వాత కూడా ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. అదృష్టవశాత్తూ ప్రస్తుత ఉదంతంతో సహా దాదాపు అన్నీ జనం అప్రమత్తంగా ఉన్న వేళ సంభవించినవే. కానీ ఆదమరిచి నిద్రిస్తున్నవేళ జరిగితే జనం ప్రాణాలు ఏం కావాలి? మంగళవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో డ్రిల్లింగ్ చేస్తుండగా ఒక్క సారిగా సహజ వాయువు ఎగదన్నిందనీ, ఆకాశాన్నంటేలా మంటలు వ్యాపించాయనీ మీడియా కథనం. క్షణాల్లో ఆ ప్రాంతంలో గ్యాస్ అలుముకోవటంతో చుట్టూ ఉన్న గ్రామాల్లోనివారు ఇళ్లకు తాళాలేసి ప్రాణభయంతో పిల్లాపాపల్ని తీసుకుని పరుగులు పెట్టారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో వెంటనే పోలీసులొచ్చినా ఓఎన్‌జీసీ సిబ్బంది మాత్రం గంటన్నర తర్వాతగానీ రాలేదని జనం చెబుతున్నారు. తరచు సమస్యలెదురవుతున్నా, ప్రమాదం జరిగే ప్రాంతాలు జనావాసాలకు దగ్గరగా ఉంటున్నా ఏటా వేలకోట్ల రూపాయల విలువైన చమురు, సహజ వాయువులను తోడేస్తున్న సంస్థలు భద్రత విషయంలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. సమస్య ఉత్పన్నమైనప్పుడు తక్షణం తీసుకోవాల్సిన వరస చర్యలేమిటో సిబ్బందికి కనీస అవగాహన ఉందా? అక్కడి నుంచి మాయంకావటం తప్ప ఇంకేమీ తెలియదా? వెంటనే ఎవరెవరికి సమాచారం అందించాలో, నిపుణులైనవారు అనుసరించాల్సిన విధివిధానాలేమిటో రూపొందాయా? అవసరమైన ఉపకరణాలేమైనా అక్కడ అందుబాటులో ఉన్నాయా? జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం(ఎన్‌డీఆర్‌ఎఫ్)ను ఈ కార్యకలాపాలు జరిగే ప్రాంతాలకు సమీపంగా ఉంచారా? స్థానికులకు ఎప్పటికప్పుడు తగిన సమాచారం ఇచ్చే వ్యవస్థలుండాలి. గోప్యత పాటిస్తే అనవసర వదంతులు వ్యాపిస్తాయి. ఒకప్పుడు ఓఎన్‌జీసీ ఆధ్వర్యంలోనే కార్యకలాపాలన్నీ సాగేవి. ఇప్పుడు ప్రైవేటు సంస్థల ప్రమేయం పెరిగింది. చేసేది ఎవరైనా నిర్లక్ష్యం సహించరానిది. కోనసీమ గర్భంలో అపురూపమైన సహజ వనరులు నిక్షిప్తమై ఉన్నాయని తెలిశాక స్థానికులు సంతోషించారు. ఉద్యోగావకాశాలతోపాటు, అభివృద్ధి పనులు కూడా చకచకా మొదలవుతాయని ఆశించారు. కానీ జరిగిందంతా వేరు. అంతంతమాత్రంగా ఉన్న రహదారులు భారీ వాహనాల రాకతో దెబ్బతిన్నాయి. సున్నితమైన పర్యావరణం కొంచెం కొంచెంగా దెబ్బతింటూ కొబ్బరి, వరి దిగుబడి తగ్గిపోయిందని రైతులు చెబుతున్న మాట. చమురు, గ్యాస్ వెలికితీశాక ఆ ఖాళీలోకి సముద్ర జలాల ఊట చేరి బావుల్లో నీరు ఉప్పగా మారిందంటున్నారు. జల, వాయు కాలుష్యాలు ప్రజారోగ్యంపై కలగజేస్తున్న ప్రభావం ఏమిటో ప్రభుత్వాలు ఆరా తీసినట్టు లేదు. తెలంగాణలోని సింగరేణిలో తవ్వే బొగ్గుపై వచ్చే ఆదాయంలో 50 శాతం వాటా రాష్ట్ర ప్రభుత్వానికిస్తుండగా చమురు, సహజవాయువుల నుంచి లభించే ఆదాయంలో ఆంధ్రప్రదేశ్‌కి ఇస్తున్నదెంత? కోనసీమకు దక్కుతున్నదేమిటి? ఈ బ్లోఅవుట్ చల్లారిన తర్వాతైనా ప్రభుత్వమూ, ప్రజాప్రతినిధులూ దీనిపై దృష్టి పెట్టాలి. భవిష్యత్తులో ఇలాంటి ఉదంతాలు చోటుచేసుకోకుండా చూడాలి.

# కాలుష్యం కోరలు తీసేదెలా?



సంకల్పం ఉంటే దేన్నయినా సాధించవచ్చంటారు. అది కొరవడటం దేశ రాజధాని నగరానికి శాపంగా మారింది. కనుకనే కాలుష్యం అక్కడి నుంచి కదలనంటున్నది. ఈ సంగతి తెలిసే సుప్రీంకోర్టు ధర్మాసనం బుధవారం వాయు నాణ్యత నిర్వహణ కమిషన్ (సీఏక్యూఎం)ను తీవ్రంగా తప్పుబట్టింది. ప్రధాన కాలుష్య కారకాలను గుర్తించి, ఏయే పరమాణువులు ఏ మేరకు కారణమవుతున్నాయో, వాటిని అరికట్టడానికి ఏం చేయాలో చెప్పాలని కోరింది. మనం పీల్చే గాలితోపాటే నైట్రేట్‌లూ, సల్ఫేట్‌లూ, కర్బనాలు, కాడ్మియం, పాదరసం వంటి అత్యంత ప్రమాదకర పరమాణువులు ఊపిరితిత్తుల్లో ప్రవేశిస్తున్నాయి. నెత్తురుతోపాటే శరీరమంతటా ప్రవహిస్తున్నాయి. ఇవన్నీ గుండెపోటు, ఊపిరితిత్తుల క్యాన్సర్, నవజాత శిశు మరణాలూ తదితర దారుణాలకు కారణమవు తున్నాయి. అయినా అన్ని వ్యవస్థలూ కాలుష్యాన్ని ఆషామాషీగా తీసుకుంటున్నాయి. వివిధ అధ్యయనాలు చెబుతున్న దాన్నిబట్టి ఢిల్లీ వరకూ చూస్తే వాహనాల కాలుష్యమే అధికం. ఆ తర్వాత వరసగా పారిశ్రామిక ఉద్గారాలు, నిర్మాణరంగం వల్ల వెలువడే ధూళి, పంట వ్యర్థాలు తగలబెట్టినందువల్ల వచ్చే పొగ ఉంటాయి. కానీ నిర్దిష్టమైన డేటా లేనందువల్ల అరికట్టడం విషయంలో వెనకబడిపోతున్నాం. రెండు దశాబ్దాల క్రితం చైనా రాజధాని నగరం బీజింగ్ పరిస్థితి ఇదే. 2008లో బీజింగ్ ఒలింపిక్స్ జరుగుతున్న సందర్భంగా ఆ దేశం తొలిసారిగా కాలుష్యంపై రణభేరి మోగించింది. పలు తాత్కాలిక చర్యలు ప్రారంభించారు. అటుతర్వాత అయిదేళ్లపాటు అధ్యయనాలు నిర్వహించారు. వాటితోపాటే ప్రయోగాత్మకంగా వివిధ రకాల విధానాలు అమల్లోకి తెచ్చారు. ప్రధాన కాలుష్య కారకాలను గుర్తించారు. వాటి తీవ్రత ఆధారంగా వర్గీకరించారు. వాతావరణంలో అతి సూక్ష్మ ధూళి కణాల(పీఎం 2.5)ను సాధ్యమైనంత మేర తగ్గించాలని సంకల్పించారు. అటు తర్వాత 2013లో అయిదేళ్ల జాతీయ కార్యాచరణ పథకం రంగప్రవేశం చేసింది. బొగ్గు ఆధారిత బాయిలర్లను మూసివేయాలని నిర్ణయించటంతోపాటు ప్రజా రవాణా వ్యవస్థను అంచెలంచెలుగా మెరుగుపరిచారు. వివిధ పరిశోధనల ద్వారా కొత్త సాంకేతికతల్ని ఆవిష్కరించారు. హరిత ఇంధన వాడకమే వీటన్నిటి ధ్యేయం. కనుకనే అత్యంత కాలుష్య ప్రాంతాలుగా గుర్తించినవి కాస్తా నాలు గేళ్లలో గణనీయంగా మెరుగుపడ్డాయి. ఈ మెరుగుదల 35 శాతంపైగా ఉంది. మధ్యలో కరోనా మహమ్మారి విరుచుకుపడినా కాలుష్యంపై పోరు ఎక్కడా తగ్గలేదు. చైనా మాత్రమే కాదు... మనకన్నా బాగా వెనకబడిన ఫిలిప్పీన్స్, పెరూ, ఉరుగ్వే వంటి దేశాలు సైతం కాలుష్యాన్ని అరికట్టడంలో మెరుగైన విజయాలు సాధించాయి. ఒక్క ఢిల్లీ అనేమిటి... హైదరాబాద్ మొదలుకొని పది నగరాల వరకూ దాదాపు ప్రతిచోటా ఏడాది పొడవునా కాలుష్యం బుసలు కొడుతోంది. ఢిల్లీలో గురువారం సాయంత్రానికి వాయు నాణ్యత సూచీ(ఏక్యూఐ) 328 (విపత్కరం)గా ఉన్నదని వెల్లడైందంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉన్నదో ఊహించుకోవచ్చు. 2022 జూలైలో సీఏక్యూఎం వెలువరించిన నివేదిక రవాణారంగం, పారిశ్రామిక ఉద్గారాలు, విద్యుత్ ప్లాంట్‌లు, వ్యర్థాల్ని తగలబెట్టడం, నిర్మాణరంగ పనుల వల్ల వెలువడే ధూళి వగైరాలు ప్రధానంగా కాలుష్యానికి కారణమవుతున్నాయని గుర్తించింది. కానీ వాటిని అరికట్టడానికి లేదా వాటి తీవ్రత తగ్గించటానికి జరిగిన కృషేమీ లేదు. ఈ విషయంలో తీసుకోవాల్సిన చర్యలేమిటో సూచించాలంటూ గత నెల 17న సీఏక్యూఎంను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇప్పుడు మళ్లీ మరోసారి చెప్పాల్సివచ్చింది. సీఏక్యూఎం ఒక్కటే దీన్ని సాధించటం సాధ్యంకాదు. అన్ని విభాగాలూ కలిస్తేనే సమస్యపై పోరాడటానికి వీలవుతుంది. కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుని సీఏక్యూఎం పర్యవేక్షణలో ట్రాఫిక్ పోలీస్, రవాణా విభాగం, మున్సిపాలిటీలు, కాలుష్య నియంత్రణ సంస్థలు సమన్వయంతో పనిచేసేలా నిర్దిష్టమైన విధానం రూపొందించాలి. పకడ్బందీ కార్యాచరణ ఉండాలి. పొరుగునున్న చైనా నిర్దిష్టమైన కాలపరిమితి పెట్టుకుని లక్ష్యాన్ని సాధించగలిగినప్పుడు... మనకన్నా వెనకబడిన దేశాలు సైతం చేసి చూపిస్తున్నప్పుడు మనం ఎందుకు విఫలమవుతున్నామని ప్రశ్నించుకోవాలి. ఎక్కడ లోటుపాట్లున్నాయో సమీక్షించుకుని సరిచేసుకోవాలి.

## అనవసర ప్రయాణాలకు దూరంగా ఉండాలి



టెహ్రాన్ : ఇరాన్‌లోని భారత రాయబార కార్యాలయం బుధవారం తాజా ఉత్తర్వులు జారీ చేసింది. భారత పౌరులు ఇరాన్‌లో అనవసర ప్రయాణాలకు దూరంగా ఉండాలని హెచ్చరించింది. యాత్రికులు, విద్యార్థులు సహా భారత పౌరులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నిరసనలు మరియు ప్రదర్శనలు జరిగే ప్రాంతాలకు దూరంగా ఉండాలని హెచ్చరించింది. అందుబాటుల్లో ఉన్న మార్గాల్లో దేశాన్ని వీడాలని సూచించింది. అత్యవసరమైన సమాచారం కోసం భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని పేర్కొంది. పాస్‌పోర్ట్స్, గుర్తింపు కార్డులు సహా ప్రయాణ, ఇమ్మిగ్రేషన్ పత్రాలను వెంట తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేసింది. తాజా పరిణామాలపై అప్‌డేట్ కోసం స్థానిక మీడియాను అనుసరించాల్సిందిగా సూచించింది. భారత విదేశాంగ శాఖ సైతం హెచ్చరికలు జారీ చేసింది. భారత పౌరులను ఇరాన్‌కు ప్రయాణించవద్దని సూచించింది. తదుపరి నోటీసు వచ్చేవరకు ఈ ఆ దేశానికి ప్రయాణించవద్దని కోరింది. దేశవ్యాప్తంగా ఆందోళనల్లో 2,000మందికి పైగా మరణించిన సంగతి తెలిసిందే.

## సంక్రాంతి, మాఘబిహు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోడీ



న్యూఢిల్లీ : ప్రధాని మోడీ ప్రజలకు మకరసంక్రాంతి, మాఘ బిహు మరియు పొంగల్ శుభాకాంక్షలు తెలిపారు. మకర సంక్రాంతి శుభ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ.. భారతీయ సంస్కృతి - సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే నువ్వులు, బెల్లం తీపితో నిండిన ఈ పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం,శ్రేయస్సు, విజయం నింపాలని కోరారు. సూర్యుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆయన ప్రార్థించారు. అస్సాంతో పాటు ఈశాన్య రాష్ట్రాలు నేడు మాఘ బిహు పండుగను జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. పొంగల్ పర్వదినం సందర్భంగా తమిళనాడు ప్రజలకు కూడా శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ పండగ రైతులు, వారి కుటుంబాల జీవితాల్లో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. ఈ పండగ మనల్ని పోషించే వారికి కృతజ్ఞతలు తెలియజేయడం, తద్వారా మన సమాజాన్ని బలోపేతం చేయడంతో పాటు ప్రజలు ఆత్మవిశ్వాసం, ఆశావాదాన్ని కలిగివుండాలని పేర్కొన్నారు. ఈసంవత్సరం ప్రజలందరికీ శ్రేయస్సు, సానుకూలత మరియు మంచి ఆరోగ్యం కలిగి ఉండాలని తెలిపారు.

## ఎక్కడున్నా పట్టుకొస్తాం..
## తప్పు చేయకపోతే ఎందుకు భయపడుతున్నారు?



హైదరాబాద్ : ఒక మహిళా ఐఏఎస్ అధికారిపై వ్యక్తిగత విమర్శలు చేసిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. ఈ కేసులో మీడియా ప్రతినిధుల అరెస్టుపై సీపీ స్పందించారు. "మీడియా ప్రతినిధులు విచారణకు సహకరించాలి. నిందితులు ఎక్కడున్నా పట్టుకొస్తాం. ఓ టీవీ ఛానెల్ సీఈవో ఎక్కడ ఉన్నారు? పిలిస్తే.. విచారణకు రావాలి కదా. రిపోర్టర్లు ఎందుకు పారిపోతున్నారు. అప్పటికప్పుడు ఫ్లైట్ టికెట్లు బుక్ చేసుకుని బ్యాంకాక్ పారిపోయేందుకు ప్రయత్నిస్తేనే అదుపులోకి తీసుకున్నాం. మరో రిపోర్టర్ విచారణకు వస్తానని చెప్పి సెల్ ఫోన్ స్విచ్ఛాఫ్ చేసుకున్నారు. అందుకే వారిని అరెస్ట్ చేసి విచారిస్తున్నాం. త్వరలోనే అన్ని వివరాలు వెల్లడిస్తాం అంతా చట్ట ప్రకారమే చేస్తాం. చట్టం తనపని తాను చేసుకుపోతుంది. ప్రజా జీవితంలో విమర్శలు సహజం. విమర్శలు సహేతుకంగా ఉండాలి. ఎలాంటి ఆధారాలు లేకుండా మహిళా అధికారిపై వ్యక్తిగత విమర్శలు చేయడం క్రూరత్వమే. మహిళలు అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తున్నారు. మహిళా అధికారులపై అసత్య కథనాలు ప్రసారమైతే వాళ్లు సమాజంలో ఎలా పనిచేయగలుగుతారు. మహిళా అధికారులను కించపరుస్తూ వార్తలు ఎలా రాస్తారు. అందరూ ఆత్మ విమర్శ చేసుకోవాలి.సీఎంపై అవమానకర వార్తలు వేయడంతో మరో కేసు నమోదైంది. ఈ రెండు కేసులకు సంబంధించి సిట్ విచారణ జరుపుతోంది"అని సీపీ తెలిపారు.

## బాబూ.. ఓటుకు నోటు కేసు భయమా?: కాకాణి




నెల్లూరు: చంద్రబాబు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు నిలిపివేయడం నిజమా కాదా? అని ప్రశ్నించారు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ విషయంలో రైతుల్లో గందరగోళం నెలకొన్నదని కాకాణి చెప్పుకొచ్చారు. ప్రశ్నిస్తే ఓటుకు నోటు కేసు తిరిగి లోడుతారు అని చంద్రబాబుకు భయం పట్టుకుంది అంటూ విమర్శలు గుప్పించారు మాజీ మంత్రి కాకాణి తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'రహస్య ఒప్పందంతో చంద్రబాబు రైతు ప్రయోజనాలు తాక్కట్టు పెట్టి ద్రోహిగా మారాడు. కలత చెందిన రైతులను మరింత రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారు. టీడీపీ నేతలను సూటిగా ప్రశ్నిస్తున్నాం. చంద్రబాబు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు నిలిపివేయడం నిజమా..? కాదా?. రేవంత్ రెడ్డి అడగటంతో చంద్రబాబు ఈ చర్యలకు పాల్పడటం నిజం కాదా?. అసెంబ్లీ వేదికగా రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఖండిస్తారు ఏమో అనుకుంటే సమర్థించుకునే పరిస్థితికి వచ్చారు. 20 టీఎంసీల నీళ్ళు పోతే ఏంటి అని రివర్స్ లో మాట్లాడటం విడ్డూరంగా వుంది. రాయలసీమ లిఫ్ట్ రైతులకు ఒక ఇన్సూరెన్స్ లాంటిది అని ఆలోచించి వైఎస్ జగన్ ఆ ప్రాజెక్టు చేపట్టారు. నేడు సంజీవని లాంటి రాయలసీమ లిఫ్ట్ ను స్వప్రయోజనాల కోసం చంద్రబాబు తాకట్టు పెట్టాడు. పోతిరెడ్డిపాడు నుండి పూర్తి స్థాయిలో నీటిని ఉపయోగించున్న పరిస్థితి లేదు. రైతులు చంద్రబాబు, కూటమి ప్రభుత్వంపై ఉమ్మేస్తున్నా పట్టించుకోవడం లేదు. కల్వకుర్తి సామర్థ్యం పెంచుకుంటే నోరు మెదపలేదు. తెలంగాణ ప్రభుత్వం 8 టీఎంసీలు అధికంగా వినియోగించుకుంటున్నా నోరు మెదపటం లేదు. ప్రశ్నిస్తే ఓటుకు నోటు కేసు తిరిగి లోడుతారు అని చంద్రబాబుకు భయం. చంద్రబాబు సీఎం అయ్యాక తెలంగాణ ప్రభుత్వం ఏపీ రైతులకు ద్రోహం తలపెట్టడం ప్రారంభించారు. అడ్డదారుల్లో నీటి ప్రాజెక్టు నిర్మాణాలు చేపడుతున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు నుండి నీటిని తరలించుకుంటున్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ నిలుపుదలతో రాయలసీమతో పాటు నెల్లూరు, కొంత ఒంగోలు రైతాంగం కూడా నష్టపోతున్నారు ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్ కు మూడు సార్లు అవకాశం వచ్చినా ఉపయోగించుకోలేదు. రాయలసీమ, మిట్ట ప్రాంతాల రైతాంగం కోసం ఆలోచన చేసిన నాయకులు వైఎస్సార్, జగన్ మాత్రమే' అని చెప్పుకొచ్చారు.

# మరో ప్రపంచం పిలుస్తోంది



నిన్నటితో పాత సంవత్సరం ముగిసింది. నేడు మన జీవితంలోకి కొత్త ఏడాది ప్రవేశించింది. ఎప్పటిలాగే పేద, మధ్య తరగతి మదిలో ఉదయించే ప్రశ్నలెన్నో- ఈసారైనా దేశం ఊపిరి పీల్చుకుంటుందేమోనన్న చిన్న ఆశ. ప్రజలే కేంద్రంగా పాలన మారుతుందేమోననే ఆశ. రాజ్యాంగం, ప్రజా స్వామ్యం, న్యాయం వంటి మౌలిక సూత్రాలకు మళ్లీ అర్థం దొరుకుతుందే మోననే ఆశ. ప్రజలెదుర్కొంటున్న సమస్యలు యాదృచ్ఛికం కాదు. అవి ఏలికలు అనుసరిస్తున్న విధానాల ఫలితం. ఆ వాస్తవ పరిస్థితులను ఎదు ర్కోకుండా ముందుకు నడవడం అసాధ్యం. ఈ కొత్త సంవత్సరం మన ముందుంచిన సత్యం కఠినమే. ప్రజాస్వామ్యం పేరుతో అధికారిక కేంద్రీ కరణ బలపడుతోంది. మతం పేరుతో విభజన రాజకీయం రాజ్యమేలు తోంది. పేదల 'ఎజెండా' వెనక్కిపోతోంది. కార్పొరేట్ ప్రయోజనమే ముం దుకొస్తోంది. ఈ పరిస్థితుల్లో దేశం ఎలా నడవాలి? ఇదే కొత్త సంవత్సరపు అసలు ప్రశ్న. ప్రతిఒక్కరూ నిల్చున్నచోటే ఉండకూడదు. ప్రశ్నతో, సంఘీ భావంతో, ఆశయాన్ని భుజాన వేసుకుని కదలాలి ముందుకు. ఇవాళ దేశం నిలిచిన మలుపులో భయం అలవాటుగా మారింది. అన్యాయం సాధారణమయ్యింది. అస మానత అభివృద్ధిగా ముస్తాబయింది. ప్రశ్న దేశద్రోహంగా ముద్రించ బడింది. వీటన్నింటిని ఎదిరించి నిల బడాలి. విద్యార్థులు తమ భవిష్య త్తును కేవలం పోటీపరీక్షల గదుల్లో వెతకడం మానాలి. ఆలోచించే శక్తిని, ప్రశ్నించే ధైర్యం పెంచుకోవాలి. మేధావులు, బుద్ధిజీవులు తటస్థత ముసు గులో దాగిపోవడం సరికాదు. మౌనం కూడా రాజకీయ వైఖరేనన్న నిజాన్ని గుర్తించాలి. మహిళలు భద్రత కోసం వేడుకునే స్థితి ఉండకూడదు. ఉద్యో గులు, కార్మికులు, తమ హక్కులు దయాదాక్షిణ్యాలు కాదని, అవన్నీ పోరా టాలతోనే సాధ్యమని గుర్తించాలి. రైతులు విధానాల ముందు తలవంచ కుండా సంఘటితంగా నిలబడాలి. ప్రజాస్వామ్యంలో మార్పు పైనుంచి కిందికి రాదు, కిందినుంచే పైకి వస్తుంది. ప్రజాస్వామ్యం ఓటుతో ముగిసేది కాదు, అది ప్రతిరోజూ జరిగే పోరాటం. ఈ పోరాటం విధ్వంసం కోసం కాదు, ఇది రాజ్యాంగాన్ని కాపాడుకునే యాత్ర. ఇది రైతు మద్దతు ధరకు, కార్మికుని హక్కుకు, విద్యార్థి చైతన్యానికి, మహిళా గౌరవానికి అర్థం చేకూర్చే ప్రస్థానం. దేశం తీవ్రమైన అసమానతల మధ్య ఊగిసలాడుతోంది. ఒక సామాన్య కుటుంబం కొత్త ఏడాదిని సంబరాలతో కాదు- లెక్కలతో స్వాగతిస్తోంది. జీతం ఎంత పెరిగిందో కాదు, ఖర్చులు ఎంత పెరిగాయో ముందు చూసు కుంటున్నది. పిల్లల ఫీజులు, ఇంటి అద్దె, కరెంటు బిల్లు, నిత్యావసర ధరలు- ఇవే వారి ఆర్థిక బడ్జెట్. ప్రభుత్వాల అభివృద్ధి మాటలు టీవీల్లో కనిపిస్తాయి, వేదికలపై వినిపిస్తాయి. కానీ, ఈ కుటుంబానికి బడ్జెట్ అంటే ప్రభుత్వాలు వల్లించే గణంకాలు కాదు, నెలవారి ఖర్చు. ఉద్యోగ భద్రత, ఆరోగ్య వ్యయం, చదువుకు రుణం, పింఛన్ మీద అనిశ్చితి. ఏ చిన్న జబ్బు వచ్చినా మొత్తం బడ్జెట్ కూలి పోతుందన్న ఆందోళన. అయినా ఈ కుటుంబమే పన్నులు కడుతోంది. చట్టాన్ని పాటి స్తోంది. దేశం బాగుండాలని ఆశిస్తోంది. ఆశలు వ్యక్తిగతం కావు, ఇవి దేశపు ఆరోగ్య సూచికలు. ఒక పేదవాడు మరింత పేదరికంలోకి కూరుకు పోవడం పాలనావైఫల్యం. ఒక కుటుం బం భయంతో, అప్పులతో, అభద్రతతో బతుకుతుంటే- అది అభివృద్ధి కానే కాదు. పెట్టుబడిదారి సమాజం మనిషిని కేవలం వినియోగదారునిగా మార్చిన దుస్థితికి అద్దం. అభివృద్ధి అనే మాట దేశంలో ఎంతగట్టిగా వినిపిస్తున్నా, పేదరికం మాత్రం మౌనంగా కేకలు వేస్తూనేవుంది.నిరుద్యోగుల కల చెదిరి పోతోంది. రైతుకు రుణభారమే మిగిలిపోతోంది. దళితులు, ఆదివాసులు, మైనార్టీలపై 'అభద్రత' కత్తి వేలాడుతూనే ఉంది. రాజ్యాంగం స్థానంలో రాజకీయ అహంకారం పెరుగుతోంది. ఈ సమయంలో కొత్త సంవత్సరం సంఘీభావం, సంస్కరణలను కోరుతోంది. దేశ భవిష్యత్తు వ్యక్తిగత కలలతోనే కాదు, సామూహిక చైతన్యంతో నిర్మితమవు తుంది. ప్రశ్న.. నేరం కాదు. నిరసన.. దేశద్రోహం కాదు. ఇవి మనకు రాజ్యాంగమిచ్చిన హక్కులు. వాటిని వినియోగించు కోకపోతే ప్రజాస్వామ్యం కాగితాలకే పరిమితమవుతుంది. అందుకే ప్రజలు ఓటేసి మౌనంగా ఉంటామంటే కుదరదు, ఆ దశను దాటాలి. ప్రశ్నించడం, నిరసించడం, ఐక్యంగా నిలబడ టం- ఇవే దేశాన్ని ముందుకు నడిపే శక్తులు. మీడియా కూడా కార్మికుడి చెమటను, రైతు కన్నీటిని, యువత ఆశలను, మహిళల శ్రమను వార్తలుగా కాదు- విలువలుగా చూపిస్తూ ముందుకు పోవాలి. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికీ ఒకేలా రావచ్చు.కానీ, బాధ్యతలు మాత్రం ఒక్కోవర్గానికి ఒక్కోలా ఉంటాయి. కొత్త ఏడాదంటే పాత అన్యాయాలను మర్చిపోవడం కాదు, వాటిని మార్చే సంకల్పం. ఈ సందర్భంగా శ్రీశ్రీ మాటల్ని ఒక్కసారి మననం చేసుకోవాలి.

## పుతిన్ నివాసంపై ఉక్రెయిన్ దాడి!





నాటో కూటమి దేశాల మద్దతు చూసుకొని రెచ్చిపోతున్న ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఏకంగా రష్యా అధ్యక్షుడు పుతిన్ నివాసాలలో ఒకదాని మీద డ్రోన్లతో దాడికి ప్రయత్నించాడు. ఒక వైపు శాంతికి తాను సిద్ధమంటూనే పరిస్థితిని మరింత సంక్లిష్టం కావించేందుకు పూనుకున్నాడు. పశ్చిమ దేశాలు సృష్టించిన ఉక్రెయిన్ సంక్షోభం గురువారం నాడు 1,407వ రోజులో ప్రవేశించింది. ఆది-సోమవారాలలో 91 దీర్ఘశ్రేణి డ్రోన్లను కూల్చివేసినట్లు మాస్కో పేర్కొన్నది. దీనికి ప్రతీకారంగా దాడుల తీవ్రత పెంచుతామంటూ రష్యా స్పందించింది. దీన్ని ఉక్రెయిన్ ఉగ్రదాడిగా పేర్కొన్నది. యుద్ధంలో ఎవరు గెలుస్తారన్నది పక్కన పెడితే ఇరుపక్షాలకూ తీవ్ర-నష్టమని యుద్ధాల గత చరిత్ర చెబుతున్నది. శాంతిప్రతిపాదనల్లో తొంభైశాతం ఆమోదించటానికి సిద్ధంగా ఉన్నాయని, అయితే పది శాతం అంశాలు విఫలం కావటానికి కూడా దోహదం చేయవచ్చని జెలెన్‌స్కీ చెప్పాడు. ఆ పదిశాతంలోనే తమ దేశంతో పాటు ఐరోపా భవితవ్యం ఆధారపడి ఉందని కూడా అన్నాడు. 'సావిత్రీ..నీ పతి ప్రాణం తప్ప వరాలు కోరుకోమని" యమ ధర్మరాజు చెప్పిన కథ తెలిసిందే. పదిశాతం ప్రతిపాదనలు కూడా అలాంటి కీలకమైనవే. తమ భద్రతకు ముప్పు కలగకుండా తమ షరతుల మీద శాంతి ఒప్పందం జరగాలని రష్యా పట్టుబడుతున్నది. ఒప్పందానికి అంగీకారమే గాని తమ దేశ భూభాగాన్ని ఫణంగా పెట్టటానికి సిద్ధం కాదని జెలెన్‌స్కీ చెబుతున్నాడు. అదే పదిశాతంలో కీలకాంశం. ఉక్రెయిన్ మిలిటరీని పరిమితం చేయాలని, దాని గడ్డపై ఏ విదేశీ బూట్ల చప్పుళ్లు వినిపించకూడదని పుతిన్ కరాఖండిగా చెప్పాడు. కనీసం 30 నుంచి 50ఏండ్ల పాటు అమెరికా సేనలు తమదేశంలో తిష్టవేసి రక్షణ కల్పించాలని ట్రంప్‌ను జెలెన్‌స్కీ కోరినట్లు వార్తలు.మరోవైపు ఉక్రెయిన్ ప్రాధాన్యతల జాబితా పేరుతో అమెరికా నుంచి ఆయుధాలు కొనుగోలు చేసేందుకు ఇప్పటికే 24దేశాలు 4.3బిలియన్ డాలర్ల మేర చందాలు ఇచ్చాయని, ఒక్క డిసెంబరు లోనే 150 కోట్ల మేర వచ్చా యని జెలెన్‌స్కీ చెప్పాడు. ఒప్పందం చేసుకోవటానికి సిద్ధ పడుతూ ఇదేం పని? మంటను మరింతగా ఎగదోసేందుకు ఐరోపా పూనుకుందన్నది స్పష్టం. నెపాన్ని పుతిన్ మీద నెట్టేందుకు పెద్ద ఎత్తున పశ్చిమ దేశాల మీడియా ఎంతగా ప్రచారం చేసినా ఇలాంటి చర్యలతో అది వృథాప్రయాసే అవుతుంది. పుతిన్ నివాసంపై తాము దాడి చేసినట్లు రష్యా చెప్పటం దాడులను మరింతగా పెంచేందుకు సాకు అని జెలెన్‌స్కీ గుండెలు బాదుకుంటున్నాడు.తాము దాడి చేయలేదని కావాలంటే అమెరికా, ఐరోపా దేశాలను అడగండని అమాయకత్వం నటిస్తున్నాడు. గత నాలుగేండ్లలో నాటో కూటమి దేశాల ఆయుధాలు, సమాచారంతో రష్యా భూభాగాలపై అనేక దాడులు చేసినట్లు ఈ పెద్దమనిషే ప్రకటనలే కాదు, దృశ్యాలను కూడా లోకానికి చూపించిన సంగతి తెలిసిందే. గతంలో ఉక్రెయిన్ చేసిన దాడులు, రష్యా తిన్నదెబ్బలు నిజమే అని ప్రచారం చేసిన వారు ఇప్పుడు జెలెన్‌స్కీ సేనలు ఏమీ చేయ లేదంటే ఎవరైనా నమ్ముతారా? తన నివాసంపై దాడి యత్నం తర్వాత పుతిన్ దెబ్బకు దెబ్బతీయాలని తన సేనలను ఆదేశించాడు. దానికి ప్రతిగా రష్యాపై మరిన్ని దాడులకు పాల్పడితే అడ్డుకొనేందుకు, కీలక మౌలిక సదుపాయాల రక్షణకు రిజర్వు బలగాలను రప్పించేందుకు మిలిటరీకి అధికారమిచ్చాడు. చలికాలం ముగిసిన తర్వాత భారీ ఎత్తున దాడులకు పాల్పడే అవకాశం ఉంది. బలహీనమైన శాంతి ఒప్పందం మీద తాను సంతకం చేసేది లేదని, అది పోరును మరింతగా ఎగదోసేందుకే దారి తీస్తుందని నూతన సంవత్సర సందేశంలో జెలెన్‌స్కీ చెప్పాడు. జరుగుతున్న పోరులో విజయం తమదేనని, యుద్ధవీరులకు మద్దతివ్వాలని పుతిన్ కొత్త ఏడాది సందేశంలో పిలుపునిచ్చాడు. జెలెనెస్కీ, బ్రిటన్, జర్మనీ, ఫ్రెంచి అధికారులతో ఫలవంతమైన చర్చలు జరిపినట్లు అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్‌కాఫ్ బుధవారం నాడు చెప్పాడు. ఒకవైపు సంప్రదింపులు జరుగుతుండగానే దాడులు, ప్రతిదాడులు జరిగాయి, ఎవరూ తగ్గలేదు. పొమ్మనకుండా పొగపెట్టి నట్లుగా విద్యుత్ వంటి వ్యవస్థలను ధ్వంసం చేయటం, మెల్లమెల్లగా ఉక్రెయిన్ ప్రాంతాలను స్వాధీనం చేసుకొనే ఎత్తుగడలతో రష్యా ముందుకు పోతున్నది.నాటో దేశాల కూటమి మరింతగా ఉక్రెయిన్‌కు ఆయుధాలు ఇచ్చి పోరును కొనసాగించాలని చూస్తున్నది.రెండవ ప్రపంచపోరు తర్వాత ఐరోపా గడ్డమీద ఇంతటి దీర్ఘయుద్ధం జరగలేదు, ఎలా ముగుస్తుందో, ఈ ఏడాదిలో ఏ పరిణామాలకు దోహదం చేస్తుందో అనూహ్యమనే చెప్పాలి!

# శీతకాలం కోత పెట్టగ...




చల్లదనం గురించీ, వేడి గురించీ ఒక్కోసారి మన ఊహల్ని తలకిందులు చేస్తూ, మాటలకు మనమిచ్చే అర్థాలను సవరించుకోవలసిన పరిస్థితులు ఎదురవుతాయి. ఈ శీత ఋతువులో అదే జరుగుతోంది. శీతవాయువు కోతకత్తిగా మారి శరీరాన్ని నిలువునా కోసి చలికారం అద్దుతోంది. మండువేసవిని మించి, రోజంతా చలి దహిస్తోంది. బతుకైనా, బాగైనా మితిలోనే ఉందనీ, అతి అన్నిటా అనర్థానికే దారి తీస్తుందనీ మళ్ళీ మళ్ళీ గుర్తు చేస్తోంది. ఈ ఏడాది దేశంలో అనేకచోట్ల సాధారణ ఉష్ణోగ్రత గణనీయంగా పడిపోయి చలిగాలుల ఊపేస్తాయని వాతావరణ శాఖ ముందే హెచ్చరించింది. భూమి చరిత్రలోనే కానీ, మానవ చరిత్రలోనే కానీ ఋతుగమనం హఠాత్తుగా తూకం తప్పి బతుకులను తలకిందులు చేసిన ఘట్టాలు అసంఖ్యాకం. చరిత్రకెక్కినవి కొన్నే. సాధారణ శకం 536లో అగ్నిపర్వతాలు బద్దలై యూరప్, మధ్యప్రాచ్యం, ఆసియా లలో ఆకాశాన్ని అంధకారంతో కప్పేసి అతి శీతల వత్సరాలను సృష్టించాయి. అది అసాధారణ స్థాయిలో హిమపాతానికీ, కరవు కాటకాలకూ, మానవ, జంతు మరణాలకూ దారితీసింది. యూరప్‌తో సహా పలుచోట్ల 1300--1850 మధ్యకాలాన్ని చిన్నపాటి మంచుయుగంగా లెక్కించారు. 1709లో యూరప్‌లో విస్తారమైన ప్రాంతాలు మంచు భూములుగా మారిపోయి, అనేక ప్రాణాలకు సమాధులయ్యాయి. 1783--84లో ఉత్తర అమెరికాలో విపరీత శైత్యం తీవ్ర దుర్భిక్షానికీ, చివరికి ఫ్రెంచి విప్లవానికీ దారితీసింది. 1816లో వేసవే లేకుండా పోయింది. 1963లో బ్రిటన్‌లో, 1972లో ఇరాన్‌లో, 2008లో అఫ్గానిస్తాన్‌లో హిమపాతాలూ, చలిగాలులూ పెద్ద సంఖ్యలో ప్రాణాలు హరించాయి. శిశిరం శివతాండవం చేస్తూ కరవు కాటకాలతో జీవజాలాన్ని ఆకుల్లా రాల్చి వేయడం గమనిస్తే శ్రీశ్రీ 'దేశచరిత్రలు' కవిత గుర్తొస్తుంది. అంతా తన ప్రయోజకత్వమే అనుకుంటూ మనిషి స్థాపించిన సామ్రాజ్యాలు... 'ఇతరేతర శక్తులు' లేస్తే పేకమేడల్లా పడిపోయా యంటాడాయన. అలాగే, మౌర్య సామ్రాజ్యంలో తలెత్తినట్టు చెబుతున్న పన్నెండేళ్ళ దుర్భిక్షానికి అతిశీతల వాతావరణమో, లేదా అలాంటి మరేదైనా 'ఇతరేతర' శక్తో కారణం కావచ్చు. అప్పుడు భద్రబాహుడనే జైనముని జైన సంఘాన్ని వెంట బెట్టుకుని దక్షిణ భారతానికి తరలివచ్చాడనీ, చక్రవర్తి చంద్రగుప్తుడు కూడా సింహా సనాన్ని త్యజించి దక్షిణాపథనికి వచ్చాడనీ చరిత్ర చెబుతోంది. సమతూకపు ఋతుగమనానికీ, భూమ్మీద జీవజాలం మనుగడకూ ఉన్న పీటముడి ఎలాంటిదో -- ఆ తూకం హఠాత్తుగా తారుమారైనప్పుడే తెలిసి వస్తుంది. శీతర్తువు కరుణించి తగినంత వెచ్చదనాన్ని జోడించినప్పుడు, పోతన భాగవతంలో వర్ణించినట్టు మన్మథుడు విరహులకు హేమంతం అడుగుపెట్టినట్టు గబ్బున తోపించి అదేపనిగా వేధిస్తూ అర్థాంగి నులివెచ్చని ఆలింగన సౌఖ్యం వైపు నడిపిస్తాడు. హాలుడు 'గాథసప్తశతి'లో అభివర్ణించినట్టు, ఆ భరోసాతోనే భర్త పశువులను కొనుక్కోడానికి పైబట్టను అమ్ముకుంటాడు. 'చలి వడి కించే శైశిర కాలం వస్తూపోతూ దాగుడుమూతల క్రీడలాడుతవి మీ నిమిత్తమే'నంటూ మహాకవి శ్రీశ్రీ శైశవగీతిని ఆలపిస్తాడు. అదే శీతర్తువు ఒకింత గతి తప్పిందా... అస్తిత్వమే అల్లకల్లోలమైపోతుంది. చలిగాలుల విజృంభణకు శాస్త్రవేత్తలిప్పుడు వివిధ కారణాలు ఎత్తి చూపుతున్నారు. పసిఫిక్ మహాసముద్రంలో సంభవించే వాతావరణ పరిస్థితులూ, మధ్యధరా సముద్ర ప్రాంతంలో సంభవించే అలజడులూ చల్లని ఉత్తరపు గాలుల్ని సృష్టించి హిమాలయాల మీదుగా వ్యాపింపజేస్తాయంటున్నారు. శిలాజ ఇంధనాల విచ్చలవిడి వినియోగం కూడా ఉష్ణోగ్రతను కట్టడి చేసి శీతల వాయువులను సృష్టిస్తోందట. శాస్త్రజ్ఞులు చెప్పిన కారణాలు కొన్ని భాగవత కవికి అనుభవపూర్వకంగా తెలుసు. ఉత్తరపు గాలి విసురుతోందనీ, తామరలు తరిగి అంతటా మంచు నెలకొందనీ అంటాడు. సూర్యుడు శక్తిహీనుడు కావడం వల్ల హిమాలయాల నిండా మంచు పేరుకుని ఆ పేరును సార్థకం చేస్తోందని రామాయణ కవి అంటాడు. వందల కోట్ల సంవత్సరాల అస్తిత్వంలో పుడమితల్లి ఇలాంటి పురిటినొప్పులు ఎన్ని పడిందో! ఎన్ని మంచు యుగాలను చూసిందో! మన మేరకు మనం చేజేతులా వాతావరణ విధ్వంసానికి పాల్పడకుండా జాగ్రత్త పడటమే చేయవలసినదీ, చేయగలిగినదీ!

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620